C

DvK01G1127

చైనా-భారత

మైత్రి

సంక్షిప్త చరిత్ర

రచయిత

చిన్ కే-మూ

భారత-చైనా మిత్రమండలి
(ఆంధ్ర ప్రదేశ్)

ci

DVK01G127

చైనా-భారత మైత్రి
సంక్షిప్త చరిత్ర

(A Short History of Sino - Indian Friendship)

చిన్ కే-మూ

(CHIN KEH-MU)

భారత-చైనా మిత్రమండలి
(ఆంధ్ర ప్రదేశ్)

పెకింగ్ మొదటి ముద్రణ : 1958
తెలుగు తొలి ముద్రణ : 1982

తెలుగు అనువాదం

'సహవాసి'

ప్రతులకు :

1. హైదరాబాదు బుక్ ట్రస్టు
3-8-694 హిమయత్‌నగర్
హైదరాబాదు-500029

2. నవోదయ పబ్లిషర్స్
ఏలూరురోడ్డు - విజయవాడ-2
అరండల్‌పేట - గుంటూరు-2

3. కొల్లిపర వెంకటేశ్వరరావు
భారత - చైనా మిత్రమండలి
5/1 బ్రాడీపేట, గుంటూరు-522002

మూల్యం : రు. 3-00

మా మాట

భారత చైనా దేశాల మధ్య సంబంధాలు అనాదిగా వున్నాయి. అవి విలక్షణ మైనవి. పూర్వం భారతదేశానికి పశ్చిమదేశాలతో సంబంధము యుద్ధాల ద్వారా ఏర్ప డగా చైనాతో భారతదేశానికి సంబంధము పరస్పర సహకార ప్రాతిపదికగా ఏర్పడింది. ఇది యిరువురికి లాభదాయకమైనది.

"భారత - చైనా ప్రజల మధ్య స్నేహ సహృదయతను, పరస్పర అవగాహ నను పెంపొందించుటకు" భారత - చైనా మిత్రమండలి స్థాపించబడింది. దానిలో భాగమైన ఆంధ్ర ప్రదేశ్ శాఖ పై లక్ష్యమును ముందుకు తీసుకొని పోవుటకు యీ పుస్తకమును ప్రచురించింది.

ఈ పుస్తకము, వేల సంవత్సరాలుగా భారత - చైనా దేశాల మైత్రి ఏవిధంగా పెంపొందుతూ వచ్చిందో తెలిపే గాథ. దీనిని మొట్టమొదటగా 1958 లోనే ముద్రిం చారు. అయినా యీ పుస్తకం భారత - చైనా ప్రజలమధ్య వేల సంవత్సరాలుగావున్న మైత్రీ సంబంధాలను జ్ఞప్తి చేయుటకు వారిమధ్య సదవగాహనను పెంచుటకు నేటికీ ఉప యోగ పడగలదని భావించుట చేతను భారత చైనామైత్రిపై చైనీయులు వ్రాసిన గ్రంథాలు అరుదుగా లభించుటచేత ఆ లోటును కొంత వరకు తీర్చుటకు దీనిని ప్రచు రించ తలపెట్టినది. ఇది మీ ఆదరణను సంపూర్తిగా పొందగలదని ఆశిస్తున్నాము.

మేము అడిగినంతనే తమ పనులన్నిటిని ఆపుజేసుకొని పుస్తకాన్ని అను వాదం చేసిపెట్టిన 'సహవాసి' గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాము.

ఇట్లు

భారత - చైనా మిత్రమండలి

(ఆంధ్రప్రదేశ్)

విషయ సూచిక

ముందుమాట

I.	ప్రాచీన స్నేహ సంబంధాలు	1
II.	భారతీయ విజ్ఞాన శాస్త్రానికి రుణపడిన చైనా	7
III.	చైనాలో భారతీయ భాషా, సాహిత్య, కళల ప్రభావం	16
IV.	పురాతన రాజకీయ సంబంధాలు	28
V.	పురాతన కాలంలో భారతదేశం సందర్శించిన చైనా యాత్రికులు	33
VI.	ఫాహియాన్, హుయాన్‌సాంగ్, ఈజింగ్	41
VII.	చైనాలో బౌద్ధ మత వ్యాప్తి	58
VIII.	కుమారజీవ	64
IX.	చైనాలో ప్రాచీన భారతీయ అనువాద కర్తలు	69
X.	శాశ్వత మైత్రి	77

Published by Dr. K. Raja Mohan Rao on behalf of India - China Friendship Association (Andhra Pradesh) chilakaluripet, Printed at Vijayagopal Printers GUNTUR-2 (A. P.)

ముందు మాట

టెంగ్ హి-లిన్*

ఆసియాలో చైనా, భారతదేశాలు అతి సువిశాలమైనవే కాకుండా, అతి ప్రాచీనమైనవి కూడా. సారవంతమైన భూమి, సమశీతోష్ణస్థితి, ప్రజలశ్రమ, శేముషి — వీటన్నింటి పుణ్యమా అని చైనా, భారత ప్రజలు అనేకవేల సంవత్సరాల కిందటే ఉజ్వలమైన నాగరికతను నిర్మించారు; మానవ జాతి వికాసానికి మహత్తర సేవ చేశారు.

చైనా, భారతదేశాల నాగరికతలకు మాత్రమే కాకుండా, ఆ రెండు దేశాల ప్రజల మధ్య విలసిల్లిన మైత్రీ సంబంధాలకు కూడా మానవజాతి రుణపడింది; రెండు వేల యేళ్ళ కన్నా ఇంకా ముందే వాళ్ళ మధ్య సంబంధాలుండేవని చారిత్రకాధారాలు సూచిస్తున్నాయ్; అంతటి అతి ప్రాచీన కాలంలో ప్రారంభమై, యుగయుగాల తిరబడి ప్రవర్తిల్లిన ఇటువంటి స్నేహసంబంధాలు ప్రపంచంలో మరెక్కడా కానరావు. ఇది అసాదృశం. ఆ పురాతన కాలంలో భూమార్గానగాని సముద్ర మార్గానగాని ప్రయాణం కష్టతరంగా ఉండేది ఈ రెంటిలో ఏదేశం చేరాలన్నా ఏళ్ళ తరబడి ప్రయాణం చెయ్యాల్సి వచ్చేది. అడుగడుగునా కష్టాలు, కడగళ్ళు. 6వ శతాబ్ది చివర్లో భారత దేశం నుంచి కాలినడకన చైనా చేరిన ప్రసిద్ధ బౌద్ధ భిక్షువు, ధర్మగుప్తుడు తన అనుభవాల్ని గురించి చెప్తు, ఇలా అన్నాడు.

"మేం ప్రయాణం చేసినదారి అంతా దరీ లేని ఓ ఇసుక ఎడారి గుండా సాగింది. పచ్చగడ్డి మొలవలేదు. పచ్చి మంచి నీళ్ళు పుట్టలేదు; నా సహచరులు మొహ మొహాలు చూసుకున్నారు ఎప్పుడు రాలిపోతారో వాళ్ళకే ఎరుకలేదు. ఎక్కడున్నామో తెలీక, బిక్కు బిక్కు మంటూ దిక్కులు చూశాం. ముందుకు వెళ్ళాలో, వెనక్కి మళ్ళాలో అంతుపట్టలేదు —— అట్లా అనేక సంవత్సరాలు నడిచాం".

హుయాన్‌సాంగ్ కన్నా రెండు వందల యేళ్ళకి ముందు బౌద్ధగ్రంథాల కోసం చైనానుంచి భారతదేశానికి నడిచి వెళ్ళిన చైనా యాత్రికుడు, ఫాహియాన్ తన ఎడారి ప్రయాణాన్ని ఇలా వర్ణించాడు: "పక్షులెగరలేదు, మృగాలు తిరగలేదు కంటి

---

* చైనా - భారత మిత్రమండలి అధ్యక్షుడు.

చూపు ఆనినంతదాకా అనంతమైన ఎడారి పరుచుకుని వుంది. దారి గుర్తు తెలుపుతూ మృతజీవుల ఎముకలు మాత్రం పడున్నాయి". ఇక, సముద్రమార్గాన తిరుగు ప్రయాణ పైనం ఇలా వర్ణించాడు: "చుట్టూ ఎటు చూసినా అనంతంగా వ్యాపించిన మహాసముద్రం మబ్బుపట్టిననాడు, వానకురిసినరోజు ఓడ గాలి వాలులో కొట్టుకుపోతూవుంది. చీకటి రాత్రుల్లో మంటల్లా మెరుస్తూ ఒకదానితో ఒకటి ఢీకొనే తరంగ పఙ్క్తులు; ఆ తరంగాలతో పాటు పైకి తేలే రాకాసి తాబేళ్ళు, భయానక సముద్ర జంతువులు, ఇంకా తదితర విభ్రాంతికర దృశ్యాలు —— నివ్వెరపోయిన నావికులకు దిక్కు తెలీదు; లంగరు వేద్దామంటే లోతు అందని అగాధ మహాజలధి! మబ్బులు చెదిరిపోయి ఆకాశం మళ్ళీ నిర్మలమైతేనే వాళ్ళకి దిక్కులు తెలిసేవి; ఓడని సరైన మార్గంలో మళ్ళించే వాళ్ళు. తెరచాప దించితే, వాళ్ళు దారి తప్పి పోయే వాళ్ళే!"

ఈ ప్రయాసలు, ప్రమాదాలు మన చైనా, భారత పూర్వీకుల్ని ఒకరి దేశానికి మరొకరు ప్రయాణం చెయ్యనీకుండా ఆపలేక పోయాయి. ధర్మగుప్తుడు, ఫాహియాన్, హుయాన్‌సాంగుల తరవాత మరెందరో ఈ రెండు దేశాల మధ్య ప్రయాణం చేశారు. ఈ యాత్రికులు తమ పొరుగు ప్రజల వివేక విన్యాసాన్ని గ్రహించాలనే ఒకే ఒక లక్ష్యానికి తమ ప్రాణాల్ని సైతం లెక్క చెయ్యలేదు. తమ వద్ద గల అత్యుత్తమైన దాన్ని తిరిగి ఆ పొరుగు ప్రజకి పంచి యిచ్చారు. వాళ్ళ లక్ష్యం లాభార్జన కాదు; జ్ఞాన సముపార్జన. వాళ్ళు సరికొత్త భావాల్ని, కళా కౌశల్యాల్ని తమలో ఇముడ్చుకున్నారు; తమ దగ్గరున్న దేదో ఇతరుల కిచ్చివేశారు. ఈ రెండు దేశాల నాగరికతల్ని సుసంపన్నం చేసిన, పరస్పరమైత్రిని పెంపొందించిన ఆ ఆదర్శాలు అంతటి ఉన్నతమైనవి. ఆ నిస్వార్థ నిరతి అటువంటిది చైనా, భారత దేశాల మధ్య సరిహద్దు వేల మైళ్ళు విస్తరించింది. వాళ్ళ సంబంధాలు వేల యేళ్ళ గతంలో అల్లుకున్నాయి.

గడచిన కొద్ది శతాబ్దాల కాలంలో సామ్రాజ్యవాదులు ఈ రెండు దేశాల మధ్య స్నేహ సంబంధాలకు తాత్కాలికంగా గండి కొట్టినా, ఉభయ దేశాల ప్రజలు పరస్పరం తమ హృదయ పూర్వక ప్రేమానురాగాల్ని కాపాడుకున్నారు.

మన స్నేహానికి నిజమైన విలువ కట్టాలంటే, సామ్రాజ్య వాదులకు, వాళ్ళ వలసల్లో జీవించే ప్రజలకు మధ్య ఉన్న సంబంధ బాంధవ్యాల్ని చూస్తే తెలిసిపోతుంది. సామ్రాజ్యవాదులకు సంస్కృతి మీద లేదు ఆసక్తి, వలసదేశాల ఆర్థిక

వనరులమీద, కీలక ముడి పదార్థాలమీద, స్థానిక ఉత్పత్తులమీద, ఖనిజాలమీద మాత్రమేవుంది వాళ్ళచూపు ఉష్ణమండల దేశాల్లో మున్ముందు సంభావ్యతా శక్తిగా రూపొందే సూర్యరశ్మిమీద పెట్టుబడి పెట్టటం గురించి బుర్రలు చించుకుంటున్నారు. వాళ్ళకి నమ్రతలేదు. ఉన్నదల్లా తలపొగరే; పరస్పరం ఇచ్చి పుచ్చుకోవటం ఒప్పదు వాళ్ళకి; కొల్లగొట్టుకు తినాలనేదే వాళ్ళకోరిక సామ్రాజ్యవాదుల నీచమార్గాలు తెలిసివచ్చిన చైనా, భారత ప్రజలు తమ ఆదర్శ ప్రాయమైన, నిస్వార్థ మైత్రి గురించి గర్వపడ్డం సమంజసమే.

ఈనాడు, చైనా-భారత దేశాలు రెండూ సామ్రాజ్యవాద శృంఖలాల్ని తెంచేసుకున్నాయి. శాంతియుత సహజీవన పంచ సూత్రాల ప్రాతిపదిక మీద ఇంకా పటిష్టవంతం అయిన మన సాంప్రదాయిక మైత్రి చిరస్థాయిగా నిలుస్తుంది; ప్రపంచ శాంతి పరిరక్షణకు మానవజాతి అభ్యుదయానికి మరింత మేలైన సేవ చేస్తుంది.

ఈ రెండు దేశాలు పరస్పర అధ్యయనం ద్వారా తమతమ సంస్కృతుల్ని ఎలా సుసంపన్నం చేసుకున్నాయో చూపటానికి ప్రొఫెసర్ చిన్ కే-మూ భారత-చైనా ప్రజల మధ్య గత రెండు వేల యేళ్ళుగా వర్ధిల్లిన స్నేహసంబంధాల సంక్షిప్త చరిత్రని రచించాడు ఈ పుస్తకాన్ని చైనా యువతరం కోసం రాశాడాయన. ఇప్పుడు విదేశభాషా ప్రచురణ సంస్థ దీన్ని భారతయువతకు పరిచయం చెయ్యటం కోసం హిందీ, ఇంగ్లీషు భాషల్లో వెలువరించటానికి నిర్ణయించింది.

భారతీయ నాగరికతపట్ల గౌరవ ప్రపత్తుల్తో, భారత సోదర సోదరీమణులపట్ల ప్రేమతో మన సమైక్యత, మైత్రి, సమిష్టి కృషి ద్వారా ప్రపంచమంతటా శాంతియుత సహజీవనాన్ని పెంపొందించటానికి ఇంకెంతో చేస్తామనే విశ్వాసంతో ఈ ప్రయోజన కరమైన పుస్తకాన్ని మన భారతీయ మిత్రులందరికీ సిఫారసు చేస్తున్నాను.

IV

1951 జనవరి 26, భారత రిపబ్లిక్ స్థాపితమైన ప్రథమ వార్షిక దినం. ఆ సందర్భంగా పెకింగులో ఏర్పాటు చేయబడిన వుత్సవంలో చైర్మన్ మావోసేటుంగు క్రింది ప్రకటన చేశారు.

"భారతజాతి గొప్పజాతి; భారత ప్రజలు చాల మంచివారు. అనేక వేల సంవత్సరాలు చైనా భారత జాతుల మధ్య, ప్రజలమధ్య మైత్రి సంబంధాలున్నాయి. శాంతి కొరకు చైనా, భారత జాతులు రెండూకలసి పనిచేయటాన్ని కొనసాగిస్తాయని మేము ఆశిస్తున్నాము. ప్రపంచంలోని ప్రజలందరూ శాంతినికోరుతున్నారు; పిడికెడు మంది మాత్రమే యుద్ధాన్ని కోరుతున్నారు. భారతదేశం, చైనా, సోవియట్ రష్యా, శాంతిని కోరేజాతులూ, ప్రజలందరూ దూర ప్రాశ్చ్యంలోనూ, ప్రపంచ మంతటా శాంతిని సాధించుటకు ఐక్యం కావాలి".

రెండువేల సంవత్సరాలకు పైగా మన మహా పొరుగు దేశాలు రెండూ ఒక్క యుద్ధమూ లేకుండా వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు కలిగివున్నాయి; భారత చైనా ప్రజలు మంచి స్నేహితుల్లా శాంతియుతంగా సహజీవనం నెరపినారు. ప్రపంచ చరిత్రలో యిది కనీ విననిది. ఇటువంటి స్నేహము అసాధారణ మైనది, విలువైనది.

శాంతియుత సహజీవనాన్ని యీ రెండు మిత్రదేశాలు ఎలా సాధించాయి, అదే ఈ కథ.

1

ప్రాచీన స్నేహసంబంధాలు

పేము చేతికర్రలు, వస్త్రాలు

ఆధునిక శకారంభానికి ఇంకా వందయేళ్ళకన్నాముందే చైనా చక్రవర్తి 'ఊ' రాయబారిగా సుప్రసిద్ధ హన్ వంశ యాత్రికుడు చాంగ్ చియన్ మధ్యాశియాను సందర్శించాడు. పదేళ్లపాటు ప్రయాణంచేసి చిట్టచివరికి ఆయన తాషిన్ అనే తావు చేరుకున్నాడు. బహుశా అది బాక్ట్రియా కావచ్చు. చైనా తిరిగివెళ్లి, తా-షిన్‌లో తాను చూసిన అద్భుతవిషయాల్ని ఆయన చక్రవర్తికి నివేదించాడు. జెక్‌వాన్ రాష్ట్రంలో తయారైన పేము చేతిబెత్తాలు, వస్త్రాలు తా-షిన్‌లో కంటపడేసరికి ఆయన ఆశ్చర్యానికి అంతులేదు. అవి ఎక్కడనుంచి వచ్చాయని విచారించగా దక్షిణాన భారతదేశం అనే ఒక మహాదేశం నుంచి వచ్చాయని స్థానికులు ఆయనకి చెప్పారు. ఆ వస్తువులు, పశ్చిమ చైనానుంచి దక్షిణదిశలో వున్న ఓ దేశానికి చేరాయంటే, ఆ దేశం చైనాకు నైరృతి దిక్కుగా ఉండి ఉండాలనీ, దానికి - పశ్చిమ చైనాకి మధ్య వాణిజ్యమార్గం ఉండి ఉండాలనీ ఆయన నిర్ధారణ చేసుకున్నాడు. అంటే - ఆ పేము చేతికర్రలు, వస్త్రాలు జెక్‌వాన్‌నుంచి భారతదేశం చేరి, అక్కడనుండి తిరిగి తా-షిన్ చేరాయి. దీన్నిబట్టి, వర్తకులు ఆ మార్గంలో ప్రయాణం చేసి వుండాలి కాబట్టి, మధ్యాశియాకు తాను ప్రయాణం చేసివచ్చిన వాయువ్య మార్గం ఒక్కటే కాకుండా, వేరే నైరృతి మార్గం ఒకటి ఉందని ఆయనకి బోధపడింది. ఆ నైరృతి మార్గాన్ని, భారతదేశం నుంచి తా-షిన్ చేరే బాటని కనుక్కోడానికి మనుషుల్ని పంపాలని ఆయన సూచించాడు. చక్రవర్తి ఊ ఆ నివేదిక ఆధారంగా, నైరృతి దిక్కుకి తన రాయబారుల్ని పంపాడు. చారిత్రకాధారాల్ని బట్టి, జెక్‌వాన్ నుండి నాలుగు మార్గాల్లో బైల్దేరిన చక్రవర్తి రాయబార్లు తా-షిన్ చేరటానికి బదులు యునాన్‌లో తేలారు. వాళ్ల గమ్యం చేరుకోలేకపోయినా, చేతికర్రలు, వస్త్రాలు రవాణా చేసిన వర్తకులు మాత్రం నైరృతి మార్గంలో ప్రయాణించారనటంలో సందేహంలేదు.

చాంగ్ చియన్ మధ్యాశియా సందర్శన, చక్రవర్తి రాయబారుల భారతదేశాన్వేషణ - ఈ రెండే చైనా - భారతదేశాల సంబంధాల తాలూకు అతిప్రాచీనమైన విశ్వసనీయమైన చారిత్రకాధారాలు. అదే కాలంలో జీవించిన యస్సుమాచియన్ "చారిత్రక పత్రాల"ద్వారా ఇది విదిత మవుతుంది.

మహాభారతంలో 'షినా' అశ్వాల్నిగురించి, సైనికులను గురించి ప్రస్తావన కన్పిస్తుంది. రామాయణంలోను, మనుస్మృతిలోను, షినా ప్రస్తావన ఉంది. ప్రాచీన బౌద్ధసూత్రాలు పేర్కొన్న 64 భాషల్లో చైనా లిఖిత భాష ఒకటి. ఆ ప్రాచీన పురాణేతిహాసాల కాలం నిర్ధారణ కాలేదు. ఆధునిక శకారంభానికి చాల కాలం ముందే అవి రాయబడ్డా ఆ తరువాతి కాలంలో వాట్లలో అనేక మార్పులు, చేర్పులు జరిగినందున ఈ ప్రస్తావన కచ్చితంగా ఏ కాలంలో చేసింది తెలీదు. కాబట్టి, యస్సుమాచియన్ చారిత్రక పత్రాలే నమ్మకమైన ప్రాచీన లిఖిత సాక్ష్యాలు.

చైనీయులకు తెలిసిన మొట్టమొదటి భారత ప్రాంతం ఉత్తర భారతదేశం అయితీరాలి. భారతీయ కావ్యేతిహాసాలలో ప్రస్తావించబడ్డ 'షినా' హిమాలయాలకు ఉత్తరాన వాయువ్య చైనాతో కూడిన ప్రాంతమే నన్నది నిస్సందేహం. పురాతన కాలంలో భారతీయ సంస్కృతి కేంద్రం సింధునదీలోయ. నిజానికి, హిందూదేశమనే పేరు సింధునదిని బట్టే వచ్చింది

చాల మంది పండితుల కథనం ప్రకారం, చైనా దేశానికా పేరు చిన్ రాజ వంశాన్ని బట్టి వచ్చింది. ఆవిధంగా, చైనా-భారతదేశాల మధ్య సాంస్కృతిక, వాణిజ్య సంబంధాలు రెండువేలయేళ్ళ కన్నా ఇంకా పూర్వమే చిన్, హన్ రాజుల పరిపాలనా కాలంనాటివిగా చెప్పుకోవచ్చు.

వాణిజ్యం, సంస్కృతి - పరస్పర సంబంధాలు

వెనకటి కాలంలో వివిధ దేశాల మధ్యగాని, విభిన్న సమాజాల మధ్యగాని సంబంధాలనేవి యుద్ధంతోనే, సరుకుల మారకంతోనే ప్రారంభమయ్యేవి. చైనీయులు, భారతీయులు వర్తక వ్యాపారాల ద్వారానే పరస్పరం మిత్రులయ్యారు. ఒకరికి వ్యతిరేకంగా మరొకరు యుద్ధాల జోలికి పోయి ఎరుగరు. సరుకుల మారకానికి సంబంధించి జెక్వాన్ నుండి భారతదేశానికి రవాణా అయిన వస్త్రాలు, చేతి కర్రలే మనకు తెలిసిన తొట్టతొలి దాఖలా. మధ్యాసియా నుండి ప్రాచీన చైనాకు రవాణా అయిన అనేక వస్తువుల్లో ఎక్కువ భాగం భారతదేశం నుంచేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. కానీ, దానికి సంబంధించిన దాఖలాలు మాత్రం మరుగున పడి పోయాయి.

ప్రాచీన భారతదేశంలో వాడుకలో వున్న కొన్ని వస్తువులు చైనా నుండి రవాణా అయినవే. పట్టు (సిల్కు) చైనా కనిపెట్టినటు వంటిదే. భారతదేశంలో

కూడా పురాతన కాలంలో పట్టు తయారయ్యేది. పట్టు వస్త్రాన్ని భారత దేశంలో 'చీనాంబరాలు" అనేవారు. జండాల్ని కూడా 'షినా" అనే వాళ్ళు అవి సిల్కుతో తయారుకావటాన ఆ విధంగా వ్యవహరించి వుండవచ్చు. పట్టు తయారీ ప్రక్రియను చైనా నుంచి భారతదేశానికి కొని పోయినట్లు పండితులు నిరూపించారు చారిత్రక పత్రాలు దొరకని కారణంగా ఎప్పుడు, ఏ మార్గంగుండా ఆ ప్రక్రియ భారతదేశాన్ని చేరిందో తెలీదు.

ప్రాచీన భారతదేశంలో ఉక్కుని "చైనా లోహంగా పేర్కొనే వాళ్ళు. లోహాన్ని కరిగించి చక్కజేసే ఉక్కునిర్మాణ పద్ధతి బహుశా చైనా ద్వారా భారత దేశంలో ప్రవేశ పెట్టబడి ఉండవచ్చు. అనాడు, కర్పూరాన్ని 'చైనా కర్పూరం" అని వ్యవహరించడాన్ని బట్టి తప్పకుండా చైనాతో సంబంధం ఉండి ఉండాలి.

ప్రాచీన భారతదేశంలో సీసాన్ని 'షిన' అని 'చైనా పలక' అని లేదా "చైనా సీసం" అని అనేవాళ్ళు.

ఒకానొక నూలుదారాన్ని లేదా వస్త్రాన్ని కూడా "షినా" అని "వ్యవహరించే వాళ్ళు. చైనా జొన్నలకు 'షిన' అనేపేరు వాడుకలో ఉండేది పీచ్, పియర్ పళ్ళ మొక్కల్ని చైనా మొదటి శతాబ్దంలో భారతదేశానికి రవాణా చేసినట్లు వినికిడి.

పింగాణీ చైనా కనిపెట్టిన మరో ముఖ్యమైన వస్తువు ఉత్తర భారతదేశంలో దాన్ని 'చైనామట్టి' అనేవాళ్లు.

చైనా కనిపెట్టిన అత్యంత ముఖ్యమైన వస్తువు కాగితం. కాగితం తయారీ చైనానుండి ఇండియాకు పాకినట్లు కొందరు చరిత్రకారుల నమ్మకం. కాని, ప్రాచీన భారతదేశంలో కాగితానికి బదులు తాటాకు, భూర్జర పత్రాలు వాడటాన్ని బట్టి కాగితం తయారీ నైపుణ్యాన్ని చైనానుండి భారతదేశం నేర్చుకున్నట్లు నిర్ధారించలేం.

టాంగ్ రాజవంశ చరిత్ర ప్రకారం, చక్కెర తయారీని చైనీయులు భారత దేశంనుండి నేర్చుకున్నారు. తెల్లగా పలుకులు పలుకులుగా ఉండే చక్కెరని ఇండియాలో ఈనాడు 'చీనాపంచదార' అంటారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం ఇచ్చిపుచ్చుకున్న ఆనవాయితీ ఆనాడు ఉండిఉండా అని అనుమానం కలుగుతుంది.

ఉత్తరహిందూదేశంలో వేరుశనగ గింజల్ని 'చీనాబాదం' అని ఎక్కువమంది వ్యవహరించడాన్ని బట్టి వేరుశనగకి మూలం చైనా అని వెల్లడవుంది.

పైనపేర్కొన్న వస్తువుల పేర్లను బట్టి అవి చైనానుంచి భారతదేశానికి దిగుమతి అయినట్లుగా తోస్తుంది. ఇక్కడ ఆయా వస్తువులకు ముందు 'చీనా' అని చేర్చినట్లే, చైనాలో విదేశవస్తువులకు 'హ్యూ' అనే పదం చేరుస్తారు. హ్యూఅంటే విదేశీ అని అర్థం.

కొన్ని వస్తువుల పేర్లకు ముందు 'చీనా' అని ఉండటం ఒక్కటే రూఢీ అయిన సాక్ష్యం కాదు. కనీసం, ఈరెండు దేశాల మధ్య సరుకుల మారకం, సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం పంచుకోవడం అనాడు వ్యాప్తిలో ఉన్నట్లుగా విదితమవుతోంది. మొత్తానికి, అనాడు ఇంకా అనేకమైన వస్తువులు, ఇండియా నుండి చైనాకు, చైనా నుండి ఇండియాకు రవాణా అయ్యాయి. అవి చైనావా ఇండియావా అంటే అట్టే దాఖలా కనిపించదు. ఈ సరుకుల మారకం, సాంకేతిక విజ్ఞాన ప్రసారం సామాన్య వర్తకుల ద్వారా సాగటం చేత చరిత్ర కారులు మామూలుగానే వీళ్ళను గురించి పట్టించుకోలేదు. మనకు పొడగట్టినవి అనాడు సాగిన అపార వ్యాపార వ్యవహారాలలో కేవలం ఒక నీటిబొట్టు మాత్రమే.

తొలి హన్ రాజవంశ చరిత్ర ప్రకారం, చక్రవర్తి ఊ తదనంతరం, చైనాకు కాశ్మీర్‌తో దౌత్య సంబంధాలు ఏర్పడ్డాయి. కొన్ని కొన్ని వస్తువుల ప్రస్తావన కూడా అందులో కనబడుతుంది. మొక్కలు, ధాన్యాలు, వెదురు, లక్క, ద్రాక్ష, బుటా బంగారం, వెండి, రాగి, రేకు వస్తువులు, గేదెలు, ఏనుగులు, జాగిలాలు, కోతులు, నెమళ్ళు, పగడాలు, ముత్యాలు, తృణమణి, ఇంద్రనీలమణి మొదలైన అనేక వస్తువుల, జంతువుల, విలువైన రాళ్ళ ప్రస్తావన అందులో కనిపిస్తుంది దక్షిణ భారత దేశానికి చెందిన ఖడ్గమృగాల ప్రస్తావన సైతం అందులో వుంది. కడపటి హన్ రాజవంశ చరిత్రలో రాగి, ఇనుము, తగరం, సొగసైన నారబట్టలు, తివాచీలు, సువాసన ద్రవ్యాలు, తేనె, మిరియం, అల్లం, నల్లఉప్పు మొదలైన వస్తువుల ప్రస్తావన ఉంది.

ఈ సరుకుల మారకంద్వారా ప్రాచీన భారత - చైనాదేశాల మధ్య సంబంధాలు వర్ధిల్లాయి.

భారత - చైనాల మధ్య పురాతన వర్తక మార్గాలు.

భారత చైనాలమధ్య పెట్టని గోడలా హిమాలయ మహాపర్వతాలు వ్యాపించి ఉన్నాయి. ప్రయాణానికి బొత్తిగా అనుకూలపడని ఒకమహాప్రచండమైన నది

టిబెట్‌లో పుట్టి ఈశాన్యదిక్కుగా ఇండియాలోకి ప్రవహించింది. ఈ నది చైనాలో యాలుట్ సంగ్పో: భారతదేశంలో బ్రహ్మపుత్ర.

చైనా భారతదేశాలమధ్య యాత్రికులు ఆనాడు అనేక అవరోధాలు ఎదుర్కోవలసివచ్చింది. దాటశక్యంకాని మహాపర్వతాలు, దారితెన్నూ తెలీని మహాసముద్రం, మహారణ్యాలు, నిప్పచ్చరమైన ఎడార్లు ......

అయితేనేం – దుర్భేద్యమైన ఈ ప్రకృతి అవరోధాల్ని అధిగమించి. రెండు వేల యేళ్ళు వర్ధిల్లిన మైత్రికి పునాదులు నిర్మించిన నైపుణ్యం, ధైర్యం, దీక్ష మన పూర్వీకులకున్నాయి. హన్‌వంశ చక్రవర్తి 'ఊ' భారతదేశానికి మార్గాన్ని అన్వేషించే ప్రయత్నం తలపెట్టకముందే వర్తకులు ఈరెండు దేశాలమధ్య ప్రయాణాలు సాగించి వుండవచ్చు. ఆశియాపటాన్ని బట్టి మూడు ప్రయాణసాధ్యమైన మార్గాలు కనిపించాయి. పశ్చిమ మార్గం : ఇది సింకియాంగ్ గుండా రష్యా సరిహద్దుల్ని, అఫ్ఘనిస్థాన్‌ని తాకి అక్కడనుండి పశ్చిమ పాకిస్తాన్, కాశ్మీరుల గుండా ఉత్తర భారతదేశంలో ప్రవేశిస్తుంది. ఈ మార్గానికి ప్రత్యామ్నాయంగా ఉత్తర, దక్షిణ రహదార్లు ఉండేవి. ఈ మార్గం వెంట బైల్దేరిన యాత్రికుడు పశ్చిమ కాన్సూ నుండి జేడ్ కనుమ గుండా తరలి, సింకియాంగ్‌లోని తక్లమకాన్ ఎడారి దక్షిణ లేదా ఉత్తర పార్శ్వం వెంట పశ్చిమంగా ప్రయాణించి, పామీర్ పర్వతాల్ని దాటి దక్షిణానికి తిరిగి భారతదేశం దిక్కుగా ప్రయాణించేవాడు. ఈ బహుసుదీర్ఘ భూమార్గం మధ్యాశియాలోని అనేక దేశాలగుండా సాగింది. అంచేత యాత్రికులు అనేక రాజకీయ, ప్రాకృతిక అవరోధాల్ని ఎదుర్కొనవలసి వచ్చింది దక్షిణ మార్గం సముద్ర మార్గం. దక్షిణ చైనా సముద్రం నుంచి పశ్చిమాభిముఖంగా హిందూమహా సముద్రం గుండా బంగాళాఖాతంలోకి ప్రవేశించి ఆ తరువాత ఇండియా ఆగ్నేయ తీరాన్ని చేరటం. ఈ సుదీర్ఘ సముద్రయానంలో సైతం అనేక దేశాలు తారసిల్లేవి.

నైరృతి చైనా నుండి ఇంకొక భూమార్గం ఉంది. చక్రవర్తి ఊ ప్రయత్నించి వైఫల్యం చెందిన మార్గం ఇది. ఇది యూన్నాన్ నుండి చైనా – బర్మా సరిహద్దు సీమల గుండా ప్రయాణించి భారత ఈశాన్య కొనని చేరేది. మధ్యలో మహారణ్యాల్ని దాటాల్సి వచ్చేది అంచేత ఈనాటికీ ఇది సుఖమైన మార్గం కాదు ప్రాచీన యాత్రికులు ఖచ్చితంగా ఏ దోవ పట్టుకొని ప్రయాణం చేసిందీ తెలీదు. హిమాలయాల్ని, నేపాలు దాటి టిబెట్ గుండా ఇండియాకు వచ్చే మార్గం కూడా ఉండేది. కొన్ని

కథనాల ప్రకారం 4-5 శతాబ్దాల్లో షుమారు 20 మంది చైనా యాత్రికులు ఈ మార్గం వెంట పయనించినట్లు, ఓ హిందూరాజు వాళ్ళకోసం ఓ బౌద్ధమఠాన్ని నిర్మించినట్లు తెలుస్తుంది.

టిబెట్ — తదితర చైనా భూభాగాల మధ్య రాకపోకల సౌకర్యాలు 7 — 8 శతబ్దాల మధ్య టాంగ్ వంశరాజుల కాలంలో మాత్రమే అభివృద్ధి అయ్యాయి. హుయాన్ చావో అనే ఆనాటి సన్యాసి ఒకరు టిబెట్ నేపాలుల గుండా భారతదేశం చేరాడు. టాంగ్, సూంగ్ రాజుల కాలంలో టిబెట్ సంబంధాలు మిగతా చైనాతో సన్నిహితంగా పెరిగిన తర్వాత కూడా రాకపోకలు మహా కష్టతరంగానే ఉండిపోయాయి. కాబట్టి ఆ ప్రాంతంలో ఉండే భారతీయులు, చైనీయులు మాత్రం నైరృతి మార్గాన్ని ఉపయోగించుకున్నారే తప్ప, చైనా ముఖ్య రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక కేంద్రాలకు ఈ నైరుతి మార్గం ఎన్నడూ ప్రధాన రహదారి కాలేదు.

సియాస్, లోయాంగ్, నాన్‌కింగ్ లేదా కాంటన్ నగరాల నుండి బైల్దేరే ఆ పూర్వకాలపు చైనీయులు పశ్చిమ భూ మార్గాన్నో, లేదా దక్షిణాదిన సముద్ర మార్గాన్నో ఆశ్రయించేవాళ్ళు ఒకే ఒక్క ప్రయాణం పూర్తి కావడానికి ఎన్నో ఏళ్ళు పట్టేది.

హన్‌వంశ చారిత్రక పత్రాన్ని బట్టి. సుమారు క్రీ. శ. 5వ శతాబ్దంలో కాశ్మీరు తోనుదక్షిణ భారతదేశంలో ప్రస్తుతం కంజీవరం అని పిలువబడే 'హువాంగ్—చీ' తోనుచైనాకు రాకపోకలుండేవి. పశ్చిమ భూమార్గాన్ని పట్టుకొని కాశ్మీరం చేరేవాళ్ళు. దక్షిణ సముద్రమార్గం ద్వారా కంజీవరం చేరేవాళ్ళు. చైనాకు వెళ్ళే భారతయాత్రికులు కూడా అదే మార్గంలో పయనించారు.

ఆనాడు, ప్రయాణసాధనాలు అతి ప్రాథమికంగా వుండేవి. నేలమీద ప్రయాణం చేసేవాళ్ళకు గుర్రమో, ఒంటో లేదా రెండు కాళ్ళో శరణ్యం. ఇక సముద్రం మీద ప్రయాణం తెరచాప ఓడలు, తెడ్లతో నడిపే పడవలు మాత్రమే దిక్కు. దీనికి ఎంతోధైర్యం, కష్టాలను తట్టుకొనే ఓర్పు కావాలి. కొత్త విషయాలను నేర్చుకోవాలనే తీవ్ర తహతహ, పరస్పరం సహాయం చేసుకోవాలనే కాంక్ష లేకపోయి నట్లయితే ఆ పూర్వకాలపు యాత్రికులు అంతటి ప్రమాదభరిత ప్రయాణాలకు సిద్ధపడి వుండేవారు కాదు.

చైనా-భారతదేశాల మధ్య సంబంధాలను పెంపొందించటంలో మధ్య ఆగ్నేయ

ఆశియాలోని ఆ తొలి దొంలటి రాజ్యాలు ముఖ్యపాత్ర నిర్వహించాయి. ఎలాగంటే- చైనాలోకి సరుకులు, సరికొత్త భావాలు ప్రవేశించటానికి అవి వారధిలాగా పనిచేశాయి. భారతదేశంతో అవి పురాతన కాలం నుంచి సంబంధాలు కలిగి, భారతీయ సంస్కృతిసారాన్ని గ్రహించిన టిబెట్ ప్రజల మాదిరిగానే సింకియాంగులోని వివిధ జాతుల ప్రజలుకూడా గొప్పసేవచేశారు. అట్లాగే, నైరృతి చైనాలో యున్నాన్, క్వేచౌ, క్వాంగ్సి రాష్ట్రాల్లోని వివిధజాతుల ప్రజలు సైతం చైనా-భారతదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాల్ని సానుకూలం చెయ్యటానికి ఎంతో దోహదపడి వుండాలి. కాబట్టి, భారతదేశంతో ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలు నెలకొల్పుకున్నది ఒక్క హన్‌జాతి మాత్రమేకాదు — చైనాలోని తదితర జాతుల ప్రజలుకూడా.

మధ్యాశియాదేశాలు, నేపాలు, బర్మా, ఇండో-చైనా, ఇండోనేషియా, మలయా వగైరా దేశాల సహాయసహకారాలే లేకుంటే చైనా, భారత యాత్రికులు అటువంటి సన్నిహిత సంబంధాల్ని పెట్టుకోవటం సాధ్యమై వుండేదే కాదు.

వాళ్ల ప్రయాణం చేసిన త్రోవల్ని బట్టి ఆకాలపు చైనీయుల, భారతీయుల పరిశ్రమ, తెలివి, ధైర్య స్థైర్యాలు, ఇంకా వాళ్ళ మిత్రత మనకు బోధపడతాయి. చైనాలో ఉన్న అన్ని జాతులూ ఒక విశాల కుటుంబం అనీ, చైనా-తదితర ఆసియాదేశాలమధ్య స్నేహసంబంధాలు శతాబ్దాలుగా వర్ధిల్లాయని మనకు బోధపడుతుంది

) - (

II. భారతీయ విజ్ఞాన శాస్త్రానికి రుణపడిన చైనా

ప్రకృతి శాస్త్ర రంగంలో ప్రాచీన భారత, చైనాదేశాలు రెండూ గర్వించదగ్గ సేవచేశాయి. అయితే, ఏ జాతీయ సంస్కృతిగానీ-అదెంత గొప్పదైనా ఏకాకిగా వికాసం పొందలేదు; ఇతరదేశాల అనుభవాన్ని తనలో జీర్ణించుకోవాలి. మన పూర్వులు తమంతటతాము అనేక నూతన విషయాలు కనిపెట్టినా, ఇతరేత్రా అభివృద్ధి అయిన శాస్త్ర విజ్ఞానాన్ని ఆతృతతో జుర్రుకొని అందలి ఉత్కృష్ట లక్షణాల్ని స్వీకరించాయి. ఆవిధంగా, ఆనాటి చైనా శాస్త్రజ్ఞులు భారతీయ విజ్ఞాన శాస్త్రాన్ని, ముఖ్యంగా ఖగోళ, గణిత, వైద్య శాస్త్రాల్ని అధ్యయనంచేశారు.

ఖగోళశాస్త్రం:

ఖగోళశాస్త్రం వ్యవసాయానికి, సముద్రయానానికి అవసరం కాబట్టి, మొట్ట మొదట ఇది ప్రాచీన భారత, చైనా ఉభయదేశాల్లో అభివృద్ధి చెందింది. ఖగోళ శాస్త్రాధ్యయనం లేకుండా ప్రకృతి నియమానుగుణమైన పంచాంగాలు (కేలండర్లు) రూపొందలేవు. ఋతువుల్ని, కార్తెల్ని నిర్దుష్టంగా నిర్ణయించందే, సేద్యపు పనులు సాగవు. దిక్కుల్ని, వాటి ఉనికిని నిర్ణయించటానికి ఆనాడు నక్షత్రాలమీద ఆధార పడేవాళ్ళు.

ఎంతో కాలం పరిశీలించిన మీదట, ప్రాచీన చైనా ఖగోళ శాస్త్రజ్ఞులు ఆకాశం లోని నక్షత్ర రాశిని అనేక మండలాలుగా విభజించారు. ధ్రువతార చుట్టుఉండే మండ లాన్ని గణన లోకి తీసుకోకుండా, భూమధ్యరేఖ ఆధారంగా వాళ్ళు 28 మండలాల్ని రూపొందించారు. మొట్టమొదట వీటిని చంద్రుని పరిభ్రమణాన్ని బట్టి నిర్ణయించారు. చంద్రుడు భూమిచుట్టూ తిరగటానికి 27 రోజులకు కొంచెం పైన పడుతుంది. కాబట్టి 28 విభాగాలు చేశారు. క్రీ.పూ. 6వ శతాబ్దంలో సంకలితం చేసిన గీతాగుచ్ఛంలో (The Book of Songs) ఈ నక్షత్రాలు పేరుపేరునా వర్ణించబడ్డ తీరునుబట్టి, అవి పురాతన కాలంలోనే చైనీయులకి తారాగణం గురించి గొప్ప పరిజ్ఞానం ఉండేదని తెలుస్తుంది.

కాకతాళీయంగా, ప్రాచీన భారతీయ ఖగోళ శాస్త్రజ్ఞులు ఇదే పద్ధతిని అనుసరిం చారు. తారల్ని గుర్తుపెట్టు కోవటానికి, సూర్య చంద్రుల గమనాన్ని కొలవటానికి వాళ్ళకి 28 నక్షత్రాలు లేదా విభాగాలు ఉన్నాయి. ఈ రెండు ప్రాచీన దేశాల్లో చంద్ర స్థానాలు దాదాపు ఒకటిగా ఉండటంతో, వీటిని మొట్టమొదట ఎవరు కనిపె ట్టారు, లేదా వాటిని ఎవరికివారు స్వతంత్రముగా కనిపెట్టారా, లేక వాటికి మూలం బాబిలోనా అని చాలాకాలం చర్చ సాగి ది. ఒక శతాబ్దానికి పైగా ఈ వివాదం సాగింది. కాని ఇదమిద్ధంగా ఏ నిర్ణయానికీ రాలేక పోయారు.

ఆ కాలపు చైనీయులు, భారతీయులు ఉభయులూ సూర్యగమనాన్ని రాశి చక్రంలో 12 సమభాగాలుగా విభజించారు. ఈ సందర్భంలో చైనీయులు భారతీయుల నుండి కొన్ని విషయాలు గ్రహించినట్లు కొంతమంది పండితులు భావిస్తారు. ఎంచేత నంటే, తొట్టతొలి చైనా ఖగోళ శాస్త్రజ్ఞులు భూమధ్యరేఖ భాగాలనుబట్టి ఈ 12 సమభాగాలను రూపొందించారు. టాంగ్ వంశ రాజుల కాలం నాటికి ఖగోళశాస్త్రానికి

సంబంధించిన భారతీయ గ్రంథాలు చైనా చేరాయి. భారతీయ రాశిచక్రం ప్రకారం చైనీయులు మార్పులు చేర్పులు చేసుకున్నారు.

క్రీ పూ. ఎనిమిదవ శతాబ్దం వరకు సాగిన పశ్చిమ 'చౌ' వంశ పరిపాలన తరువాత చైనా ఖగోళ శాస్త్రజ్ఞులు చాల విస్తృతంగా పర్యటించారనీ, ముఖ్యంగా విదేశ సీమలకు సైతం వెళ్ళారనీ హన్‌వంశ చరిత్రకారులు చెబుతారు. "విదేశ సీమ" లనబడిన అవి వర్తమాన చైనాలో భాగమే నన్నది నిస్సందేహం. అయితే, ఆ ఖగోళశాస్త్రజ్ఞులు సుదూర సీమల నుండి వచ్చిన వ్యక్తుల్ని కలుసుకోడం తటస్థ పడివుండవచ్చు. కాబట్టి, అతిపురాతన కాలంలోనే చైనా, భారతదేశాలు తమ ఖగోళ శాస్త్ర పరిజ్ఞానాన్ని పరస్పరం ఇచ్చి, పుచ్చుకొని వుండటం అసాధ్యమేమీ కాదు

3వ శతాబ్దం నుండి 10వ శతాబ్దంవరకు చైనా, భారత దేశాలమధ్య సరుకుల, సరికొత్త భావాల రవాణా ముమ్మరంగా సాగింది. ఆదేకాలంలో ఖగోళశాస్త్ర గ్రంథా లనేకం భారతదేశం నుంచి చైనా చేరాయి. చైనా భాషలోకి తర్జుమా అయ్యాయి. ఆనాడు భారతదేశాన్ని చైనీయులు పిలిచిన పేర్లలో ఒకటి బ్రహ్మన్. సుయి వంశచరిత్రలో ఇచ్చిన గ్రంథ పరంపరలో బ్రహ్మన్ ఖగోళ శాస్త్రం ఒకటి. అది 21 సంపుటాల బృహత్ గ్రంథం. అలాగే, ఖగోళ శాస్త్రం మీద మరో 30 సంపుటాల గ్రంథం ఇంకొకటి. ఈ రెండూకాక బ్రహ్మన్ ఖగోళశాస్త్ర నిర్దేశక గ్రంథం, మాతంగి సూత్ర ఖగోళ శాస్త్రం ఆ జాబితాలో ఉన్నాయి క్రీ. శ. 566–571 మధ్య ధర్మరుషి అనే ఓ హిందూముని బ్రహ్మన్ ఖగోళ శాస్త్రానికి సంబం ధించిన ఇరవై గ్రంథాలను అనువదించాడని "టాంగ్ వంశ కాలంలో మహామునుల జీవితాలు అనే గ్రంథం వెల్లడించింది. దురదృష్టవశాత్తు, అవన్నీ కాలప్రవాహంలో కలసిపోయాయి.

ఖగోళ శాస్త్రంమీద ఈ ప్రత్యేక సిద్ధాంత గ్రంథాలే కాకుండా, చైనా భాషలోకి అనువదింపబడ్డ భారతీయ బౌద్ధసూత్రాల్లో తదితర విజ్ఞాన శాస్త్రాల ప్రస్తావన ఉంది ఈ బౌద్ధసూత్రాలు 3-6 శతాబ్దాల మధ్య అనువదింపబడ్డాయి ఉదాహరణకు-మాతంగి సూత్రాలు త్రైరాజ్యకాలంలో (3వ శతాబ్దం) తర్జుమా అయ్యాయి. మహాసమ్నిపాత సూత్రాలు మహాప్రజ్ఞాపారమిత సూత్రాలు, లోకస్థితి అభిధర్మశాస్త్రం జాత్రగాహ దాక్షిణాత్య రాజ వంశాల కాలంలో చైనా భాషలోకి తర్జుమా అయ్యాయి. విశ్వాంత రాళం గురించి చెప్పిన కథలు, పురాణాలు కాక, భారతీయ ఖగోళశాస్త్రం గురించి

కేలండరు సైన్సు గురించి, ఈ గ్రంథాల్లో ప్రస్తావన కనిపిస్తుంది. భారతీయ ఖగోళ శాస్త్రజ్ఞుడు ఖరోష్టుని సిద్ధాంతాలు మహాసన్నిపాతసూత్రాల్లో ప్రస్తావించబడ్డాయి. మహాప్రజ్ఞా పారమిత సూత్రాల్లో మాసాల పొడవుని లెక్కగట్టే వివిధ పద్ధతులు చెప్పబడ్డాయి. భూమిచుట్టూ చంద్రుని ప్రదక్షిణాల్నిబట్టి లెక్కగడితే మాసానికి 27 21/60 రోజులని (27. 321 661); లేదా సూర్యునితో చంద్రుని కున్న సంబంధాన్ని బట్టి లెక్కగడితే మాసానికి 29 30/62) రోజులని (29. 530 588) మహాప్రజ్ఞా పారమితసూత్రాల్లో వివరించబడింది. అంతే కాకుండా సౌరసంవత్సరంలో ప్రతి మాసానికి 30.5 రోజులనికూడ ఈ గ్రంథం వివరించినది.

ఈ పుస్తకాలు చైనా భాషలోకి తర్జుమా కావడాన్ని బట్టి, ఆనాడు హైందవ ఖగోళ శాస్త్ర పరిజ్ఞానం చాలా విస్తృతి చెందినట్లు వెల్లడవుతుంది. ఇవేకాక, ఇంకా అనేక గ్రంధాలు చైనాభాషలోకి తర్జుమా అయ్యాయి. కానీ వాటిపేర్లు తెలియరాకుండా పోయాయి. శాస్త్ర విజ్ఞానం చాలామట్టుకి మౌఖికంగా కూడా ప్రచారమై వుండవచ్చు. ఎంచేతనంటే, ఆనాటి భారతదేశ బౌద్ధమత ప్రచారకులు ఖగోళశాస్త్ర కోవిదులు కూడా.

ఈ గ్రంధాలు చైనాలో ప్రవేశించే నాటికే, చైనా ఖగోళశాస్త్రం కూడా చాలా అభివృద్ధి చెందివుంది అంచేత, ప్రభావం తాలూకు ప్రాధాన్యతని మనం కొండంతలు చేసి చెప్పుకోగూడదు.

ఇక-కేలండరు సైన్సు గురించి చెప్పుకుందాం. ఇది ఖగోళశాస్త్రంతో సన్నిహితంగా ముడిపడివుంది. ఖగోళశాస్త్రనియమాలను సందర్భానికి తగ్గట్టుగా ఉపయోగించుకోవటమే కేలండరు సైన్సు.

చైనా కేలండరు సైన్సుకు చాలా పురాతన చరిత్ర ఉంది. చరిత్ర కందని కాలంలోనే చైనాలో ఖగోళ శాస్త్రం విస్తరించింది. షాంగ్ వంశస్థుల దివ్యాస్థి శాసనాలను బట్టి, మూడువేల యేళ్ళకంటే ఇంకా ముందే చైనాలో ఈ పంచాంగ శాస్త్రం బాగా అభివృద్ధి చెందివున్నట్లుగా మనకు తెలుస్తుంది. భారతదేశం నుంచి ఈ శాస్త్రం చైనాలో ప్రవేశించాక, అప్పటిదాకా చైనాలో అభివృద్ధి అయిన కేలండరు సైన్సు భారతీయ శాస్త్రసారాన్ని గ్రహించింది. టాంగ్‌రాజుల కాలంలో భారతీయ కేలండరు సైన్సుకు సంబంధించిన మూడుసంప్రదాయాలు వ్యాప్తిచెందాయి. అవి కాశ్యప, కుమార, గౌతమ సంప్రదాయాలు. ఈ మూటిలో గౌతమ సంప్రదాయం విశేషంగా ఆదరింప

బడింది. టాంగ్ రాజుల ప్రభుత్వంలో ఖగోళ శాస్త్రం, పంచాంగాల లెక్కలు గుణిం చేందుకు ఒక ప్రత్యేక శాఖ ఉండేది. అనేకమంది భారతీయ పండితులు ఆ కృషిలో పాలుపంచుకున్నారు. 7–8 శతాబ్దాల్లో ఆ కార్యాలయంలో పనిచేసిన అనేక మంది భారతీయ పండితుల పేర్లను చైనా చరిత్ర గ్రంథాలు పేర్కొన్నాయి. వాళ్ళు చైనాకు చాలా కేలండర్లు తయారుజేసి యిచ్చారు. వాళ్ళలో ఒకరు 718 లో ఒక కేలండరును భారతీయ భాషలోకి అనువదించారు. అందులో మాసాల్ని రెండు భాగాలుగా విభ జించాడాయన. మొదటి భాగం "శుక్లపక్షం" రెండవభాగం "కృష్ణపక్షం" ఈవిభజన భారతదేశంలో ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ కేలండర్ని నవగ్రహ పంచాగం అన్నారు. సూర్యుడు, చంద్రుడు, బుధుడు, శుక్రుడు, కుజుడు, గురుడు, శని – అనే ఈ ఏడు గ్రహాలు, రాహువు, కేతువు అనే రెండు ఛాయాగ్రహాలు కలిపి మొత్తం తొమ్మిది గ్రహాలు. ఈ రాహు, కేతువులు సూర్యచంద్రుల కక్ష్య ఖండన బిందువులు. ఈ కేలండరుకు అదనంగా సప్తగ్రహ పంచాగానికి సంబంధించిన రెండు ఖగోళ శాస్త్ర గ్రంథాల ప్రస్తావన టాంగు రాజవంశ చరిత్రలో కనిపిస్తుంది. సూంగు వంశ చరిత్రలో సైతం భారతీయ ఖగోళ శాస్త్రం మీద ఆధారపడ్డ సప్త గ్రహ పంచాంగం ప్రసక్తి ఉంది.

టాంగ్ వంశపు రాజుల కాలంలో చాలా బౌద్ధగ్రంథాలకు అనువాదాలు వెలిసాయి వాట్లలో భారతీయ ఖగోళ, పంచాంగ శాస్త్రాల ప్రస్తావన ఉంది. కొన్ని బౌద్ధసూత్రాలలో వారంలోని ఏడు రోజులకు గ్రహాల పేర్లు వాడటం కన్పిస్తుంది. హిందూ పేర్లే కాకుండా పర్షియన్ పేర్లుకూడా వినిపిస్తాయి ఈ గ్రంథాన్ని తర్జుమా చేసిన సన్యాసులకు ఖగోళశాస్త్ర పరిజ్ఞానం చాలా అవసరం. బౌద్ధసన్యాసుల్లో కొందరు గొప్పఖగోళశాస్త్రవేత్తలు. ఉదాహరణకు–ఈహింగ్ ఆనాడు గొప్ప ఖగోళశాస్త్రజ్ఞుడు. ఆయన ఈ విజ్ఞానశాస్త్రాన్ని చాలా ముందుకు తీసుకొని పోయాడు. టా ఎన్ అనే నూతన పంచాంగాన్ని రూపొందించాడు. లెక్కలు కట్టటంలో ఇంకా నిర్దిష్ట పద్ధతుల్ని కనిపెట్టాడు; వివిధ నక్షత్ర స్థానాలకు సంబంధించి ఆనాడు ప్రచారంలో వున్న దానికి, ప్రాచీనపత్రాల్లో ఉన్నదానికి మధ్యగల పరస్పర వైరుధ్యాన్ని ఎత్తిచూపాడు. స్వల్పమైన కోణంలో వంగివున్న రవి మార్గాన్ని (ఆకాశంలో సూర్యుడు కదులుతున్నట్లు కన్పించే దారి) కొలవటానికి ఒక ముఖ్యమైన ఖగోళ పరికరాన్ని కనిపెట్టాడు. అదేకాలంలో యాంగు చింగు – ఫెంగు అనే మరో ఖగోళ శాస్త్రజ్ఞుడు నక్షత్రరాశికి సంబంధించిన సూత్రాలకు భాష్యం రాశాడు.

భారతీయ ఖగోళ శాస్త్రం చైనా ఖగోళ శాస్త్రప్రగతికి తోడ్పడిందనటం నిస్సందేహం. కానీ చైనా ఖగోళ శాస్త్రజ్ఞులు అప్పటికీ దేశీయ సాంప్రదాయాల్నే అనుసరించారు. తాము స్వయంగా చేసిన శాస్త్రీయ పరిశీలనలు, పరిశోధనల మీదనే హెచ్చుగా ఆధారపడ్డారు. విదేశ శాస్త్రజ్ఞుల్ని వాళ్ళు గౌరవించారు; వాళ్ళనుండి ఎంతో నేర్చుకున్నారు. అంతేగానీ కేవలం గుడ్డిగా నకళ్ళు తియ్యలేదు.

ఖగోళశాస్త్రం, పంచాంగం గణితం మీద ఆధారపడి ఉన్నాయి. గణితశాస్త్రంలో చైనాకు సుదీర్ఘ సంప్రదాయం ఉంది అయినా, భారతీయ గణితశాస్త్ర ప్రవేశం చైనీయుల శాస్త్రజ్ఞానాన్ని ఇంకా పరిపుష్టంచేసింది. చైనా గణితశాస్త్రజ్ఞులకు భారతీయుల సప్తగ్రహ సిద్ధాంతం, చైనాలో మొదటి శతాబ్దంలో వెలువడ్డ "గణితశాస్త్రంలో తొమ్మిది ప్రకరణాలు" అనే గ్రంథం తెలుసు.

"బ్రహ్మణగణితం" పేరిట చైనా భాషలోకి తర్జుమా అయిన అనేక భారతీయ గణిత శాస్త్ర గ్రంథాల ప్రస్తావన సుయి వంశ చరిత్రలో కనిపిస్తుంది. టాంగ్ వంశచరిత్రలోకూడా ఇంకా తదితర అనేక గ్రంథాల ప్రసక్తి ఉంది. అవి 'రాశి సూత్రాలు' అని పేర్కొనబడ్డాయి. 'రాశి' అనేది గణితానికి ప్రాచీన భారతీయ పదం. లయాన్వితమైన రాశిపట్టికలగురించి సూంగ్‌వంశ చరిత్ర ప్రస్తావించింది. దురదృష్టవశాత్తు, అవేవీ ఈ నాడు లేవు.

ప్రస్తుతం మనం ఉపయోగించే తొమ్మిది అరబ్బు అంకెల్ని, సున్నాని భారతీయులే కనిపెట్టారని అందరూ నమ్ముతారు. అరబ్బులు ఈ అంకెల్ని భారతీయుల నుండి నేర్చుకుని హిందూసంఖ్యలని పేరుపెట్టారు. వాటిని అరబ్బులు ఐరోపాకు తీసుకొని పోయాక, యూరోపియన్లు వాటిని అరబ్బు అంకెలని వ్యవహరించారు. ప్రాచీన చైనీయులు చిన్నచిన్న వెదురుముక్కల్తో లెక్కలు వేసేవాళ్ళు భారతీయ సంఖ్యాపద్ధతి వాళ్ళకి సులువుగా కనపడ్డప్పటికీ, వెంటనే ఈ కొత్త పద్ధతిని పట్టుకోలేదు. టాంగ్ వంశ కాలంనాటి భారతీయ ఖగోళ శాస్త్రజ్ఞుడు నవగ్రహ పంచాంగం రూపొందించి నప్పుడు ఈ అంకెల్ని ఉపయోగించుకున్నాడు. గుండ్రంగా గీత గీసే సున్నాకు బదులు బిందువుని పెట్టాడు. అదే ఇప్పటికీ అరబ్, పర్షియన్ సంప్రదాయం.

వెయ్యిని, లక్షను, కోటిని వెయ్యటానికి భారతీయులు వాడిన ప్రమాణాల్ని చైనీయులు స్వీకరించారు టాంగువంశ కాలంలో త్రికోణమితిలో (Trigonometry-

త్రికోణపు భుజాల కోణాల సంబంధాన్ని వివరించే గణితశాస్త్రశాఖ) సైన్ ఫంక్షన్ టేబిల్‌ని (లంబకోణ త్రిభుజములో ఎదుటిభుజమునకు, కర్ణమునకు మధ్యగల నిష్పత్తి) భారతీయులు చైనాలో ప్రవేశపెట్టారు.

ఇదే కాకుండా, చైనాకు వెళ్ళిన భారతీయ శాస్త్రజ్ఞులు చైనాలో ఇంకొక ఉజ్వల శాస్త్రవిజ్ఞాన సంప్రదాయాన్ని ప్రవేశపెట్టారు. అదే వైద్య విజ్ఞానం. చైనా భారతదేశాలలో వైద్యశాస్త్రానికి వేల సంవత్సరాల చరిత్ర ఉంది. చైనాకు వచ్చిన భారతీయ బౌద్ధ సన్యాసుల్లో చాలామంది గొప్పపండితులు. ప్రాచీన భారతదేశంలో పండితుడంటే పంచవిద్యాపారంగతుడై ఉండాలి పంచవిద్యలంటే : భాషాధ్వనిశాస్త్రం, వ్యాకరణం; వైద్యం; సాంకేతిక విజ్ఞానం; తత్వశాస్త్రం; తర్కశాస్త్రం. మింగ్ చక్రవర్తి కాలంలో (227-239) సిమూన్‌లో పని చేసిన ఇద్దరు హిందూ సన్యాసులు పంచ విద్యలకు సంబంధించిన ఒకసిద్ధాంత గ్రంథాన్ని అనువదించారు. అందులో వైద్యానికి సంబంధించిన ఒక విభాగం ఉండి ఉండాలి. కాని దురదృష్ట వశాత్తు ఈ గ్రంథం అదృశ్యమైపోయింది.

సుయి వంశ చరిత్ర ప్రకారం, షుమారు నూరు భారతీయ వైద్యశాస్త్ర గ్రంథాలు ఆనాడు చైనా భాషలోకి తర్జుమా అయ్యాయి. నాగార్జునుడు నిర్దేశించిన "ఔషధాలు, వాటిని వాడే పద్ధతులు", "ఆర్యావర్తంలో వివిధ ఋషులు నిర్దేశించిన ఔషధాలు", "బ్రాహ్మణ ఔషధాలు" వగైరా పుస్తకాలు వాటిలోకొన్ని. చైనా సన్యాసులు రాసిన కొన్ని వైద్యశాస్త్రగ్రంథాల్లో భారతీయ వైద్యశాస్త్రాంశాలు ఉండి ఉండవచ్చు. ఎంచేతనంటే, చైనాబౌద్ధులకు భారతదేశ బౌద్ధులతో సన్నిహిత సంబంధాలు ఉండేవి. 'నాగార్జున' 'జీవక' లేదా 'బ్రహ్మన్' లాంటి పేర్లుగల భారతీయ వైద్యగ్రంథాలు చైనా భాషలోకి తర్జుమా అయ్యాయని సూంగ్ వంశచరిత్ర తెలియజేస్తోంది. అంటే సూంగ్ వంశరాజుల కాలంలో కూడా ఇంకా భారతీయ వైద్యం ప్రసిద్ధంగానే ఉంది.

సాధారణ బౌద్ధగ్రంథాల్లో వైద్యవిషయాలు విశేషంగా చర్చించబడ్డాయి. ఉదాహరణకు - మహారత్నకుత సూత్రాల్లో శిశుజననంమీద ఒక ప్రకరణం ఉంది. ఇతర విషయాల్లో లేదా శాస్త్రాల్లో మానవశరీరనిర్మాణంగురించి, ఔషధసేవగురించి వర్ణించబడింది. స్త్రీల వ్యాధులమీద కాశ్యప సూత్రాలు, శిశువ్యాధులమీద రావణసూత్రాలు మొలలవ్యాధి నివారణ మీద వేరే సూత్రాలు - ఇలా అనేకం ఉన్నాయి. జీవకుణ్ణి

గురించి పశ్చిమ జిన్ వంశ కాలంలో అనువదించబడ్డ సూత్రాల్లో జీవుకుడు చేసిన అమృత చికిత్సలు వర్ణించబడ్డాయి. అది చదువుతోంటే ప్రాచీన చైనా భిషగ్వరుడు హువాటో గురించి రాసిన గాథలు గుర్తుకొస్తాయి.

మెటేరియా మెడికా అనే చైనా వైద్య శాస్త్రగ్రంథం అసంఖ్యాక భారతీయ మూలికల జాబితా ఇచ్చింది. టాంగ్ వంశకాలంనాటి సన్ ఎస్సు మావో ఏరికూర్చిన ఔషధ ప్రకాశిక భారతీయ వైద్య విజ్ఞానానికి రుణపడివుంది.

భారతదేశంనుండి వైద్యవిజ్ఞానం వ్యాధినివారణలే కాకుండా భారతీయవైద్యులు కూడా చైనా వచ్చారు. కొందరు భారతీయ వైద్యులు చైనాలో ప్రాక్టీసుకూడా పెట్టారు. టాంగ్ వంశకాలపు కవి లియూయూ - హ్సీ ఒక భారతీయ నేత్రవైద్యునికి పద్యం రాసి పంపాడు. చైనాలోని చాలమంది భారతీయ సన్యాసులు వైద్యంలో కూడా నిష్ణాతులే.

పూర్వకాలంలో చక్రవర్తులు, ఉన్నతవంశీకులు దీర్ఘాయుష్కులుగా ఉండేందుకు సంజీవ నౌషధాలకోసం గాలించేవాళ్ళు టాంగ్‌వంశ చక్రవర్తులు కొందరు చిరాయువులుగా జీవించేందుకు అపురూపమైన ఔషధాలు సేవించారు భారతీయ వైద్యం చైనాలో ప్రవేశించినప్పుడు, వాళ్ళంతా తమ కోరిక నెరవేరటానికిది తోడ్పడుతుందని ఆశించారు. చక్రవర్తి తైజుంగ్ భారతీయ వైద్యులు నిర్దేశించిన ఔషధాలు సేవించాడు. చక్రవర్తి కావోజుంగ్ కూడా భారతీయ వైద్యుల్ని తన కోసం ఔషధాలు తయారు చెయ్యమని ఆదేశించాడు భారతీయ వైద్యులకి పదవులు కట్టబెట్టాడు. ఇంకా అయన భారతదేశంలో మేటి భిషగ్వరుల్ని వెతికి పట్టుకురావటానికి వైద్య సంబంధమైన మొక్కల్ని సేకరించుకు రావటానికి ఒక సన్యాసిని భారతదేశం పంపించాడు. టాంగ్ వంశకాలపు చారిత్రక పత్రాల ప్రకారం తూర్పు, ఉత్తర భారతదేశం నుండి వచ్చిన అనేకమంది వైద్యులు భారతీయ ఓషధుల్ని దర్బారుకు సమర్పించారట. చైనా జన సామాన్యంకూడా భారతీయ ఓషధుల్ని ఉపయోగించుకొని ఉండాలి.

ఇంతదాక నేను ఖగోళ, పంచాంగ, గణిత, వైద్యశాస్త్రాల్ని గురించి మాత్రమే చెప్పాను. ఇంకా తదితర సాంకేతిక, శాస్త్ర విజ్ఞాన రంగాలలో కూడా భారతీయ ప్రభావం ప్రసరించింది. ఉదాహరణకు - చక్రవర్తి తైజుంగ్ భారతదేశంలో చక్కెర తయారుచేసే నైపుణ్యం నేర్చుకు రమ్మని తన మనుషుల్ని పం

గాడు. తద్వారా, మేలైన పంచదార తయారు చేసుకోవడం జరిగింది కొందరు రత దౌత్య ప్రతినిధులు పుస్తకాలు, విచిత్రపాకాలు, ఓషధులు తెచ్చారు. మిరియాలు, ఏలకులు, వంటపసుపు, అల్లం, దాల్చినచెక్క, కలబంద, రామచిలుకలు, ముంగిసలు, రత్నాలు వగైరాలెన్నో భారతదేశం నుండి చైనాకు ఎగుమతయ్యాయి. యే వంశం లగాయతు మింగ్ వంశకాలం దాకా ఉభయ దేశాలమధ్య వర్తకవ్యాపారాలు ముమ్మరంగా సాగాయి. చరిత్ర లిఖితపూర్వమైన దాఖలాలు దొరక్క పోయినా వ శతాబ్దం నుంచి 17వ శతాబ్దందాకా నడిచిన ఈ సుదీర్ఘకాలంలో చైనా భారత దేశాలు పరస్పరం ఎన్నో శాస్త్రవిజ్ఞాన ప్రక్రియల్ని ఇచ్చిపుచ్చుకొని ఉండాలి

సింకియాంగ్, టిబెట్‌లలోని అల్పసంఖ్యాక జాతులకు భారతదేశంతో గల సామీప్యత కారణంగా వాళ్ళు భారతీయ శాస్త్రవిజ్ఞానాన్ని నేర్చుకునే ఇతోధిక అవకాశాలు కలిగాయన్నది మనం ఇక్కడ మర్చిపోకూడదు అనేక సరుకులు, సరికొత్తభావాలు వాయువ్య ప్రాంతంనుంచే చైనా చేరాయి. సింకియాంగులో మాకు భారతీయ వైద్యశాస్త్ర మూల గ్రంధాలు కనిపించాయి. భారతీయ వైద్యం ఈ ప్రాంతాల్లో బాగా తెలుసుననటానికి నిదర్శనంగా భారతీయ వైద్య గ్రంధాలనుండి పురాతన ఖోటాన్ భాషలోకి తర్జుమా అయిన కొన్ని భాగాల్ని మేం అక్కడ చూశాం. భారతీయ సంస్కృతి 7 వ శతాబ్దంలో టిబెట్ చేరాక, అనేక భారతీయ గ్రంధాలు తర్జుమా అయ్యాయి– విజ్ఞాన శాస్త్రగ్రంధాలు, బౌద్ధసిద్ధాంత గ్రంధాలు. ఉదాహరణకు ఆచార్య నాగార్జునునికి ఆపాదింపబడ్డ మూడు గ్రంధాలు, వైద్యం. రసవాదం, ధూప ద్రవ్యాల తయారీ, జ్యోతిష్యం వగైరా వగైరా అనేక విషయాల మీద అనువాదాలు కన్పిస్తాయి. చైనా-భారతదేశాలమధ్య సాగిన సాంస్కృతిక సంబంధాలలో టిబెట్, సింకియాంగ్ అల్పసంఖ్యాక జాతుల ప్రజలకు భారతీయులకు మధ్య భావ ప్రచారం ఒకఅతి ముఖ్యమైన భాగం.

భారతదేశం మీద చైనా ప్రభావం గురించి ఈ అధ్యాయంలో ఏమీ చెప్పలేదంటే దానికి కారణం చారిత్రక పత్రాలు చైనాలో కంటే ఇండియాలో ఇంకా అతి తక్కువగా ఉండటమే. అంచేత, దానికి సంబంధించిన వాస్తవాల్ని వెలికి తీయడం అసాధ్యం. మరొక కారణమేమంటే- వర్తకులు కాకుండా చైనా సందర్శించిన మిగిలిన యాత్రికులంతా బౌద్ధధర్మ ప్రచారానికి, తదితర విజ్ఞానశాస్త్ర శాఖల వ్యాప్తికి భారతదేశం నుండి తరలి వెళ్ళిన పండితులు; ఇక చైనా యాత్రికులంటారా, వాళ్ళు అధ్యయనం చెయ్యటానికి భారత దేశం వెళ్ళినవాళ్ళు. అవిధంగా, చైనాపై భారతీయ

ప్రభావం ఎక్కువపడింది. భారతదేశంమీద చైనా ప్రభావం పడలేదు. ఈ హ్రస్వం చైనా గ్రంథాల్లో విశదమైందే తప్ప భారతీయ గ్రంథాల్లోలేదు. ఉభయదేశాల ప్రజలు అనేక సాంకేతిక విజ్ఞాన ప్రక్రియల్ని పరస్పరం ఇచ్చిపుచ్చుకొని వుండవచ్చు. అయినప్పటికీ ఇవి భారతీయ మేధావుల దృష్టిని ఆకర్షించ లేదు. అంచేత అవి భారతదేశంలో గ్రంథస్థం కాలేదు. ఇది ఒక్క విజ్ఞాన శాస్త్రం విషయం లోనేకాదు— సాహిత్యం, కళలు, తత్వశాస్త్రం, మతం మొదలైన విషయాల్లోనూ జరిగింది. ఒక అర్థంలో భారతీయ సంస్కృతినుండి కొంత నేర్చుకోడానికి నాటి చారిత్రక పరిస్థితులు చైనాకు వీలు కల్పించాయి. కాని, నిజానికి భారతదేశంపైన కూడా గణనీయమైన చైనా ప్రభావం ఉంది. పైన చెప్పిన అంశాలు మాత్రమే కాకుండా అదనంగా ఇంకా కొన్ని ఉన్నాయి. భారతీయ కుడ్య చిత్రాల్లో మనకు చైనా నౌకలు కన్పిస్తాయి; దక్షిణ భారత దేశంలో చైనా నాణాలు దొరికాయి. కాబట్టి, పురాతనకాలంలో ఉభయ దేశాల ప్రజలమధ్య చాలా సంబంధాలు వర్ధిల్లినట్లు ఈ పరిస్థితులు నిరూపిస్తాయి. ప్రాచీన భారత-చైనాల మధ్యగల ఆ సంబంధాలు ఒక వైపునుంచి మాత్రమే సాగలేదని కూడా ఇవి సూచిస్తాయి.

చైనా, భారత ప్రజల మధ్యగల మిత్రత్వం ఈ పరస్పర సాంస్కృతిక సంబంధంతో గట్టిపడింది.

) - (

III. చైనాలో భారతీయ భాషా, సాహిత్య, కళల ప్రభావం

ప్రకృతిశాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగాలలో ప్రాచీన చైనా - భారతదేశాల మధ్య పరస్పరం ఇచ్చిపుచ్చుకోవటం గణనీయంగానే జరిగింది. అయితే దానికి సంబంధించిన వివరాలు మాత్రం మనకు అందుబాటులో లేవు. సాహిత్య, కళా రంగాలలో అంతకన్నా కొంత ఎక్కువ సమాచారం దొరుకుతుంది. సాంకేతిక, విజ్ఞాన శాస్త్రరంగాల్లో మాదిరిగానే ఇక్కడా భారతదేశంపై చైనా ప్రభావం గురించి కంటే చైనాపై భారతదేశ ప్రభావం గురించే లిఖితాధారాలు ఎక్కువగా ఉన్నాయి.

త్రికోణపు భుజాల కోణాల సంబంధాన్ని వివరించే గణితశాస్త్రశాఖ) సైన్ ఫంక్షన్ టేబిల్ని (లంబకోణ త్రిభుజములో ఎదుటిభుజమునకు, కర్ణమునకు మధ్యగల నిష్పత్తి) భారతీయులు చైనాలో ప్రవేశపెట్టారు.

ఇదే కాకుండా, చైనాకు వెళ్ళిన భారతీయ శాస్త్రజ్ఞులు చైనాలో ఇంకొక ఉజ్వల శాస్త్రవిజ్ఞాన సంప్రదాయాన్ని ప్రవేశపెట్టారు. అదే వైద్య విజ్ఞానం. చైనా భారతదేశాలలో వైద్యశాస్త్రానికి వేల సంవత్సరాల చరిత్ర ఉంది. చైనాకు వచ్చిన భారతీయ బౌద్ధ సన్యాసుల్లో చాలామంది గొప్పపండితులు. ప్రాచీన భారతదేశంలో పండితుడంటే పంచవిద్యాపారంగతుడై ఉండాలి పంచవిద్యలంటే : భాషాధ్వనిశాస్త్రం, వ్యాకరణం; వైద్యం; సాంకేతిక విజ్ఞానం; తత్వశాస్త్రం; తర్కశాస్త్రం మింగ్ చక్రవర్తి కాలంలో (227-239) సియాన్‌లో పని చేసిన ఇద్దరు హిందూ సన్యాసులు పంచ విద్యలకు సంబంధించిన ఒకసిద్ధాంత గ్రంథాన్ని అనువదించారు. అందులో వైద్యానికి సంబంధించిన ఒక విభాగం ఉండి ఉండాలి. కాని దురదృష్ట వశాత్తు ఈ గ్రంథం అదృశ్యమైపోయింది.

సుయి వంశ చరిత్ర ప్రకారం, సుమారు నూరు భారతీయ వైద్యశాస్త్ర గ్రంథాలు ఆనాడు చైనా భాషలోకి తర్జుమా అయ్యాయి. నాగార్జునుడు నిర్దేశించిన "ఔషధాలు, వాటిని వాడే పద్ధతులు", "ఆర్యావర్తంలో వివిధ ఋషులు నిర్దేశించిన ఔషధాలు", "బ్రాహ్మణ ఔషధాలు" వగైరా పుస్తకాలు వాటిలో కొన్ని. చైనా సన్యాసులు రాసిన కొన్ని వైద్యశాస్త్రగ్రంథాల్లో భారతీయ వైద్యశాస్త్రాంశాలు ఉండి ఉండవచ్చు. ఎంచేతనంటే, చైనాబౌద్ధులకు భారతదేశ బౌద్ధులతో సన్నిహిత సంబంధాలు ఉండేవి. 'నాగార్జున' 'జీవక' లేదా 'బ్రహ్మన్' లాంటి పేర్లుగల భారతీయ వైద్యగ్రంథాలు చైనా భాషలోకి తర్జుమా అయ్యాయని సూంగ్ వంశచరిత్ర తెలియజేస్తోంది. అంటే సూంగ్ వంశరాజుల కాలంలో కూడా ఇంకా భారతీయ వైద్యం ప్రసిద్ధంగానే ఉంది.

సాధారణ బౌద్ధగ్రంథాల్లో వైద్యవిషయాలు విశేషంగా చర్చించబడ్డాయి. ఉదాహరణకు - మహారత్నకుత సూత్రాల్లో శిశుజననంమీద ఒక ప్రకరణం ఉంది. ఇతర విషయాల్లో లేదా శాస్త్రాల్లో మానవశరీరనిర్మాణంగురించి, ఔషధసేవగురించి వర్ణించబడింది. స్త్రీల వ్యాధులమీద కాశ్యప సూత్రాలు, శిశువ్యాధులమీద రావణసూత్రాలు మొలలవ్యాధి నివారణ మీద వేరే సూత్రాలు - ఇలా అనేకం ఉన్నాయి. జీవకుణ్ణి

గురించి పశ్చిమ జిన్‌వంశ కాలంలో అనువదింపబడ్డ సూత్రాల్లో జీవకుడు చేసిన అద్భుత చికిత్సలు వర్ణించబడ్డాయి. అది చదువుతోంటే ప్రాచీన చైనా భిషగ్వరుడు హువాటో గురించి రాసిన గాథలు గుర్తుకొస్తాయి.

మెటేరియా మెడికా అనే చైనా వైద్య శాస్త్రగ్రంధం అసంఖ్యాక భారతీయ మూలికల జాబితా ఇచ్చింది. టాంగ్ వంశకాలంనాటి సన్ ఎస్సు మావో ఏరికూర్చిన ఔషధ ప్రకాశిక భారతీయ వైద్య విజ్ఞానానికి రుణపడివుంది.

భారతదేశంనుండి వైద్యవిజ్ఞానం వ్యాధివివారణలే కాకుండా భారతీయవైద్యులు కూడా చైనా వచ్చారు. కొందరు భారతీయ వైద్యులు చైనాలో ప్రాక్టీసుకూడా పెట్టారు. టాంగ్ వంశకాలపు కవి లియూయూ-హ్సీ ఒక భారతీయ నేత్రవైద్యునికి పద్యం రాసి పంపాడు. చైనాలోని చాలమంది భారతీయ సన్యాసులు వైద్యంలో కూడా నిష్ణాతులే.

పూర్వకాలంలో చక్రవర్తులు, ఉన్నతవంశీకులు దీర్ఘాయుష్కులుగా ఉండేందుకు సంజీవ నౌషధాలకోసం గాలించేవాళ్ళు టాంగ్‌వంశ చక్రవర్తులు కొందరు చిరాయువులుగా జీవించేందుకు అపురూపమైన ఔషధాలు సేవించారు భారతీయ వైద్యం చైనాలో ప్రవేశించినప్పుడు, వాళ్ళంతా తమ కోరిక నెరవేరటానికిది తోడ్పడుతుందని ఆశించారు. చక్రవర్తి తైజుంగ్ భారతీయ వైద్యులు నిర్దేశించిన ఔషధాలు సేవించాడు. చక్రవర్తి కావోజుంగ్ కూడా భారతీయ వైద్యుల్ని తన కోసం ఔషధాలు తయారు చెయ్యమని ఆదేశించాడు భారతీయ వైద్యులకి పదవులు కట్టబెట్టాడు. ఇంకా ఆయన భారతదేశంలో మేటి భిషగ్వరుల్ని వెతికి పట్టుకురావటానికి వైద్య సంబంధమైన మొక్కల్ని సేకరించుకు రావటానికి ఒక సన్యాసిని భారతదేశం పంపించాడు. టాంగ్ వంశకాలపు చారిత్రక పత్రాల ప్రకారం తూర్పు, ఉత్తర భారతదేశం నుండి వచ్చిన అనేకమంది వైద్యులు భారతీయ ఓషధుల్ని దర్బారుకు సమర్పించారట. చైనా జన సామాన్యంకూడా భారతీయ ఓషధుల్ని ఉపయోగించుకొని ఉండాలి.

ఇంతదాక నేను ఖగోళ, పంచాంగ, గణిత, వైద్యశాస్త్రాల్ని గురించి మాత్రమే చెప్పాను. ఇంకా తదితర సాంకేతిక, శాస్త్ర విజ్ఞాన రంగాలలో కూడా భారతీయ ప్రభావం ప్రసరించింది. ఉదాహరణకు - చక్రవర్తి తైజుంగ్ భారతదేశంలో చక్కెర తయారుచేసే నైపుణ్యం నేర్చుకు రమ్మని తన మనుషుల్ని పం

కాపు. తద్వారా, మేలైన పంచదార తయారు చేసుకోవడం జరిగింది కొందరు భారత వైద్య ప్రతినిధులు పుస్తకాలు, విచిత్రపాకాలు, ఓషధులు తెచ్చారు. మిరియాలు, ఏలకులు, వంటపసుపు, అల్లం, దాల్చినచెక్క, కలబంద, రామచిలుకలు, ముంగిసలు, రత్నాలు వగైరాలెన్నో భారతదేశం నుండి చైనాకు ఎగుమతయ్యాయి. హేయ్ వంశం లగాయతు మింగ్ వంశకాలం దాకా ఉభయ దేశాలమధ్య వర్తకవ్యాపారాలు ముమ్మరంగా సాగాయి. చరిత్ర లిఖితపూర్వమైన దాఖలాలు దొరక్క పోయినా ...వ శతాబ్దం నుంచి 17వ శతాబ్దందాకా నడిచిన ఈ సుదీర్ఘకాలంలో చైనా భారత దేశాలు పరస్పరం ఎన్నో శాస్త్రవిజ్ఞాన ప్రక్రియల్ని ఇచ్చిపుచ్చుకొని ఉండాలి

సింకియాంగ్, టిబెట్‌లలోని అల్పసంఖ్యాక జాతులకు భారతదేశంతో గల సామీప్యత కారణంగా వాళ్ళు భారతీయ శాస్త్రవిజ్ఞానాన్ని నేర్చుకునే ఇతోధిక అవకాశాలు కలిగాయన్నది మనం ఇక్కడ మర్చిపోకూడదు అనేక సరుకులు, సరికొత్తభావాలు వాయువ్య ప్రాంతంనుంచే చైనా చేరాయి. సింకియాంగులో మాకు భారతీయ వైద్యశాస్త్ర మూల గ్రంధాలు కనిపించాయి. భారతీయ వైద్యం ఈ ప్రాంతాల్లో బాగా తెలుసుననటానికి నిదర్శనంగా భారతీయ వైద్య గ్రంథాలనుండి పురాతన ఖోటాన్ భాషలోకి తర్జుమా అయిన కొన్ని భాగాల్ని మేం అక్కడ చూశాం. భారతీయ సంస్కృతి 7 వ శతాబ్దంలో టిబెట్ చేరాక, అనేక భారతీయ గ్రంధాలు తర్జుమా అయ్యాయి— విజ్ఞాన శాస్త్ర గ్రంధాలు, బౌద్ధసిద్ధాంత గ్రంధాలు. ఉదాహరణకు ఆచార్య నాగార్జునునికి ఆపాదింపబడ్డ మూడు గ్రంధాలు, వైద్యం. రసవాదం, ధూపద్రవ్యాల తయారీ, జ్యోతిష్యం వగైరా వగైరా అనేక విషయాల మీద అనువాదాలు కన్పిస్తాయి. చైనా-భారతదేశాలమధ్య సాగిన సాంస్కృతిక సంబంధాలలో టిబెట్, సింకియాంగ్ అల్పసంఖ్యాక జాతుల ప్రజలకు భారతీయులకు మధ్య భావ ప్రచారం ఒకఅతి ముఖ్యమైన భాగం.

భారతదేశం మీద చైనా ప్రభావం గురించి ఈ అధ్యాయంలో ఏమీ చెప్పలేదంటే దానికి కారణం చారిత్రక పత్రాలు చైనాలో కంటే ఇండియాలో ఇంకా అతి తక్కువగా ఉండటమే. అంచేత, దానికి సంబంధించిన వాస్తవాల్ని వెలికి తీయడం అసాధ్యం. మరొక కారణమేమంటే- వర్తకులు కాకుండా చైనా సందర్శించిన మిగిలిన యాత్రికులంతా బౌద్ధధర్మ ప్రచారానికి, తదితర విజ్ఞానశాస్త్ర శాఖల వ్యాప్తికీ భారత దేశం నుండి తరలి వెళ్ళిన పండితులు; ఇక చైనా యాత్రికులంటారా, వాళ్ళు అధ్యయనం చెయ్యటానికి భారత దేశం వెళ్ళినవాళ్ళు. ఆవిధంగా, చైనాపై భారతీయ

ప్రభావం ఎక్కువపడింది. భారతదేశంమీద చైనా ప్రభావం పడలేదు. ఈ వాస్తవ, చైనా గ్రంథాల్లో విశదమైందే తప్ప భారతీయ గ్రంథాల్లోలేదు. ఉభయదేశాల ప్రజల అనేక సాంకేతిక విజ్ఞాన ప్రక్రియల్ని పరస్పరం ఇచ్చిపుచ్చుకొని వుండవచ్చు. అయినప్పటికీ ఇవి భారతీయ మేధావుల దృష్టిని ఆకర్షించ లేదు. అంచేత అవి భారతదేశంలో గ్రంథస్థం కాలేదు. ఇది ఒక్క విజ్ఞాన శాస్త్రం విషయం లోనేకాదు- సాహిత్యం, కళలు, తత్వశాస్త్రం, మతం మొదలైన విషయాల్లోనూ జరిగింది. ఒక అర్థంలో భారతీయ సంస్కృతినుండి కొంత నేర్చుకోడానికి నాటి చారిత్రక పరిస్థితులు చైనాకు వీలు కల్పించాయి. కాని, నిజానికి భారతదేశంపైన కూడా గణనీయమైన చైనా ప్రభావం ఉంది. పైన చెప్పిన అంశాలు మాత్రమే కాకుండా అదనంగా ఇంకా కొన్ని ఉన్నాయి. భారతీయ కుడ్య చిత్రాల్లో మనకు చైనా నౌకలు కన్పిస్తాయి; దక్షిణ భారత దేశంలో చైనా నాణాలు దొరికాయి. కాబట్టి, పురాతనకాలంలో ఉభయ దేశాల ప్రజలమధ్య చాలా సంబంధాలు వర్ధిల్లినట్లు ఈ పరిస్థితులు నిరూపిస్తాయి. ప్రాచీన భారత-చైనాల మధ్యగల ఆ సంబంధాలు ఒక వైపునుంచి మాత్రమే సాగలేదని కూడా ఇవి సూచిస్తాయి.

చైనా, భారత ప్రజల మధ్యగల మిత్రత్వం ఈ పరస్పర సాంస్కృతిక సంబంధాలతో గట్టిపడింది.

) - (

III. చైనాలో భారతీయ భాషా, సాహిత్య, కళల ప్రభావం

ప్రకృతిశాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగాలలో ప్రాచీన చైనా - భారతదేశాల మధ్య పరస్పరం ఇచ్చిపుచ్చుకోవటం గణనీయంగానే జరిగింది. అయితే దానికి సంబంధించిన వివరాలు మాత్రం మనకు అందుబాటులో లేవు. సాహిత్య, కళా రంగాలలో అంతకన్నా కొంత ఎక్కువ సమాచారం దొరుకుతుంది. సాంకేతిక, విజ్ఞాన శాస్త్రరంగాల్లో మాదిరిగానే ఇక్కడా భారతదేశంపై చైనా ప్రభావం గురించి కంటే చైనాపై భారతదేశ ప్రభావం గురించే లిఖితాధారాలు ఎక్కువగా ఉన్నాయి.

సాహిత్య ప్రసక్తి తెచ్చేముందు, చైనాలో సంస్కృత భాషా ప్రవేశంతో భాషాశాస్త్రం ఎలా అభివృద్ధి పొంది సంపన్న వంతమైందీ తెలుసుకోవాలి. ప్రాచీన కాలంనాటి చైనీయులు ఇతర దేశాల భావజాలన్ని స్వీకరించిన పద్ధతికి దొక మచ్చు తునక.

చైనా, టిబెట్ భాషలు సంస్కృతానికి పూర్తిగా భిన్నంగా ఉంటాయి సంస్కృతానికి సంకీర్ణమైన క్రియా విభక్తి ప్రణాళిక విభక్తి, రూపాలు ఉన్నాయి. చైనా, టిబెట్ భాషల్లో లింగ, విభక్తి వచనాల్లో పదానికి రూపభేదం కలగటం లాంటిది లేదు. సంస్కృతం భాషాధ్వని ప్రధాన మైంది. చైనాభాష చిత్రరూపక సంకేతాల్తో కూడింది.

ఇంతటి పెద్ద తేడా లున్నప్పటికీ, మా పూర్వులు సంస్కృతం నుంచి చాలా నేర్చుకున్నారు. అది చైనాలో భాషాశాస్త్ర వికాసానికి బాటలువేసింది, టిబెట్‌లో ఒక నూతన లిపికి ఊపిరి పోసింది. ఇంకా, సంస్కృత పదాల ద్వారా చైనా, టిబెట్ భాషలు రెంటిలో పదజాలం సంపన్న వంతమైంది.

సంస్కృత సమూహాలో, అదే సరణిలో సృష్టి అయిన టిబెట్ వర్ణమాల టిబెట్ సంస్కృతి వికాసానికి మహత్తర సేవ చేసింది.

ప్రాచీన చైనా భాషా శాస్త్రవేత్తలు అక్షరాల రూపాంతరాలు, అర్థాలు గురించి శ్రద్ధగా అధ్యయనం చేశారు. కాని, సంస్కృతంతో పరిచయం కాక ముందు ధ్వనికి వాళ్ళు చాలా తక్కువ ప్రాముఖ్యం ఇచ్చారు. హన్ వంశానంతరం, చాలా మంది చైనా పండితులు సంస్కృతం నేర్చుకున్నప్పుడు ఒక కొత్త విషయం బోధపడింది. భారతీయ భాషాశాస్త్రవేత్తలు శబ్దం యొక్క రూపానికంటే ధ్వనికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారని బోధపడ్డంతో, చైనా పండితులు హన్‌భాషాధ్వని సరణి గురించి అధ్యయనం చేశారు ఆ విధంగా చైనాలో భాషాధ్వని శాస్త్రం ప్రారంభమైంది. ఉత్తరాది, దక్షిణాది రాజవంశాల కాలంలో, పండితులు చైనా భాషలోగల స్వర భేదాలు గురించి విశ్లేషణ చేసి, ఆ స్వర భేదాల్ని నాలుగుగా వర్గీకరించారు. అప్పుడు అక్షరాల్ని ధ్వన్యానుసారంగా ఏరికూర్చి నూతన నిఘంటువుల్ని తయారు చేశారు. వివిధ భాషా ప్రభేదాల్ని విశ్లేషించ టానికి, ప్రామాణిక ధ్వనుల్ని స్థిర పర్చటానికి, చైనా భాషాశాస్త్రం మీద పుస్తకాలు రూపొందించటానికి ఉద్దండ పండితులు అనేక చర్చలు జరిపారు. తత్ఫలితంగా, ప్రతి అక్షరం యొక్క ధ్వనిని విశ్లేషిస్తూ "చియే యున్" అనే నిఘంటువు ఆరవ శతాబ్దంలో వెలువడింది క్రమేణా

వృద్ధి చెందుతూ వచ్చిన ఆ విపుల గ్రంథం ఈ నాటికీ ఉంది. చైనా భాషాధ్వని శాస్త్ర పద్ధతిని ధృవీకరించిన ఈ శాస్త్రీయ గ్రంథం చైనా భాషా శాస్త్రంలో ఒక మైలురాయి. భాషా ప్రభేదాల్ని అధ్యయనం చెయ్యటానికి, ప్రామాణికమైన ఉచ్చారణని నెలకొల్పటానికి ఈ భాషాధ్వని విశ్లేషణ మహావిలువైంది. ఆనాడు మొదలు కొని, దరిమిలా వచ్చిన రాజుల కాలంలో భాషాధ్వని శాస్త్రం పట్ల శ్రద్ధాసక్తులు హెచ్చాయి. నూతన నిఘంటువులు తయారయ్యాయి. "చియే యున్" వెలువడక పూర్వం చైనాలో "షువో వెన్" అనే నిఘంటువు ఉండేది. అక్షరాలకు అర్థ వివరణ, పద స్వరూప వివరణ మాత్రమే అందులో ఉంది. కేవలం పదాలకు అర్థాలు మాత్రమే వివరించే వేరొక నిఘంటువు కూడా ఉండేది. "చియే యున్" వెలువడ్డా చైనా భాషా శాస్త్రవేత్తలు అక్షరాల రూప, అర్థ, ధ్వనులకు సంబంధించి గొప్ప ప్రగతి సాధించారు. పదాల రూప, ధ్వనుల్ని ఏకీకరించిన ఈ పద్ధతి నెలకొనడం ఏ దేశంలోనైనా భాషని ప్రమాణీకరించటానికి మహాముఖ్యం. అడుగడుక్కీ మారిపోయే మాండలిక భాషల్లో నిండిన సువిశాల దేశం చైనా. ఒక ప్రామాణికమైన భాషని ఉపయోగించాలంటే, ఏకరూపత కలిగిన ఉచ్చారణా, పద్ధతి ఉండి తీరాలి. భాషా ధ్వని ప్రధానమైన ఈ నిఘంటువుల రాకతో చైనా భాషను ప్రమాణీకరింప బడవలసిన అవసరం తలెత్తింది. ఆ కర్తవ్య పరిపూర్తికి ఈ నిఘంటువులు తోడ్పడ్డాయి.

షో వెన్ అనే టాంగ్ వంశకాలపు సన్యాసి సంస్కృత వర్ణమాల ప్రకారం చైనా భాషలోగల హల్లు లన్నిటి జాబితా ఒకటి తయారు చెయ్యటానికి ప్రయత్నం చేశాడు. 36 హల్లుల ధ్వనులతో ఆయన రూపొందించిన జాబితా భాషాధ్వని విశ్లేషణ ఎంతటి నిర్దుష్టమైందో చూపుతుంది. అంతే కాకుండా, అది చైనా భాషా ధ్వని శాస్త్రంలో మరో ముందడుగు.

ఈ పురోగతికి మూలం చైనాలో సంస్కృత భాషా ప్రభావం. కేవలం 14 అచ్చులు మాత్రమే ఉన్న సంస్కృత వర్ణమాల ఆ భాషలో అన్ని ధ్వనుల్ని ఎలా పలికించ గలుగుతుందో తెలుసుకోవటానికి చైనా పండితులు చాలా ఆసక్తి కనబర్చారు. చైనా అక్షరాల్ని విశ్లేషించటానికి వాళ్ళు ఆ సంస్కృత సంప్రదాయాన్ని ఉపయోగించినప్పుడు చైనా భాషాధ్వని శాస్త్రం ఇంకా గొప్ప ముందడుగు వేసింది.

సుయి వంశ చరిత్ర కొన్ని భారతీయ పుస్తకాలు చైనా భాషలోకి తర్జుమా అయినట్లు పేర్కొంది. బహుశా అవి సంస్కృతాన్ని బోధించే పుస్తకాలై ఉండ

వచ్చా. తరువాత సంస్కృత-చైనా భాషల నిఘంటువులు తయారయ్యాయి. సంస్కృత భాషకు సంబంధించిన పరోక్ష గ్రంథాన్నికూడా సుయి వంశ చరిత్ర ప్రస్తావించింది.

బౌద్ధ గ్రంథాల మూలపాఠాలకు చెప్పిన భాష్యాల్లో కొన్ని తడవలు సంస్కృత వ్యాకరణ సంబంధమైన పరోక్ష ఉదాహరణలు కన్పించాయి. పంచవిద్యలమీది సిద్ధాంతగ్రంథం మినహా సమగ్ర వ్యాకరణ సిద్ధాంతగ్రంథమేదీ చైనాభాషలోకి రాలేదు. ఆ ఒక్కటికూడా అదృశ్యం కావటంతో అందులోని విషయాలేమిటో తెలుసుకునే అవకాశం లేదు. అనేక సంస్కృత భాషావ్యాకరణాల అనువాదాలు టిబెటన్‌భాషలో వెలువడ్డాయి. సంస్కృత భాషలో అత్యంత ప్రామాణికమైన పాణిని వ్యాకరణం టిబెటన్ భాషలో వెలువడింది.

భారతదేశం నుంచి అరువు తెచ్చుకున్న అనేక శబ్దాలు ముఖ్యంగా బౌద్ధంతో ముడిపడిన వనేకం చైనాభాషలో ఉన్నాయి. వాట్లలో కొన్ని చైనా భాషలో ప్రతి, లిఖించబడి సామాన్య వ్యవహారంలోకి పాకాయి. ఉదాహరణకు - చైనీస్ ఫో (బుద్ధ), ఫ్యూ - సా (బోధిసత్వ), లో - హన్ (అర్హత్), సెంగ్ (సంఘ), నీ (భిక్షుకి) షా (క్షేత్ర), చాన్ (ధ్యాన), య షా (యక్ష), మో (మార), టా (స్థూప) వగైరాలు. ఇంకా కొన్ని ఇతర సంస్కృత పదాలుకూడా చైనా భాషలోకి వచ్చాయి. అవి సంస్కృత - చైనా భాషలకు మధ్య త్రిశంకు స్థానంలో ఊగులాడుతున్నాయి. అవి: టాన్ - హియాంగ్ (సంస్కృత భాషలోని చందనానికి రూపాంతరం టాన్) అంటే గంధపుచెక్క లేదా చందనదారువు అని అర్థం; యన్ - వాంగ్ (యన్ సంస్కృత యమ శబ్దానికి రూపాంతరం) అంటే నరకాధిపతి యముడు; మో - లీ (మల్లిక), పో - లీ (స్ఫటిక) - ఇవి కూడా సంస్కృతంనుంచి గ్రహించినవే. ఇంకా కొన్ని పదాలు భాషాధ్వనినిబట్టి కాకుండా అర్థాన్నిబట్టి చైనాభాషలోకి తర్జుమా అయ్యాయి. షీ - చు (దానపతి) అంటేదాత; పావో - యిన్ (ఫలం), చావో - యే (కర్మ) వగైరా శబ్దాలు. కొన్ని సందర్భాల్లో, ఈ శబ్దాలు కొత్త అర్థాలు సంతరించుకున్నాయి. చైనా భాషలోని అసంఖ్యాక వేదాంత పారిభాషిక పదాలు, అభివ్యక్తి రీతులు బౌద్ధగ్రంథాల నుండి గ్రహించినవే. ఎంచేతనంటే, బౌద్ధం వర్ధిల్లిన కాలంలో చైనా మేధావులకు భారతీయ బౌద్ధంనుంచి ఎరువు తెచ్చుకున్న పదాలను ప్రయోగించటం ఫ్యాషన్ - ఈ రోజుల్లో గనక ఇంగ్లీషు వగైరా పాశ్చాత్య భాషల పదాల్ని దొర్లించడం ఫ్యాషనయినట్లు ....

శాంతియుత సహజీవనానికి సంబంధించిన అయిదు సూత్రాలకు పెట్టిన 'పంచశీల' పేరు పూర్వం ఒక నిర్దిష్ట బౌద్ధ పదం.

టిబెటన్ భాషలో అనేక పదాలు సంస్కృతంనుండి స్వీకరించినవే

చైనా, టిబెట్ భాషల్లోకి తర్జుమా అయిన బౌద్ధమూల గ్రంథాలు భారతీయ సాహిత్యపు అమూల్య కోశాలు. భారతీయ సాహిత్యం ఈ విధంగా అక్కడ భద్రపర్చబడి ఉంది.

క్రీ. పూ. 6 వ శతాబ్దంలో భారతదేశంలో అనేక తాత్విక సిద్ధాంతాలు బయల్దేరాయి. సనాతన హిందూధర్మానికి ఎడంగా, స్వతంత్రంగా పదికాలాలపాటు బ్రతికినవి రెండే రెండు. ఒకటి - బౌద్ధం; రెండు - జైనం జైనమతం. ఈ నాటికీ జీవించే వున్నా, బౌద్ధం లాగా విస్తృతంగా ఇతర దేశాలకు వ్యాపించలేదు. కాని, బౌద్ధం భారతదేశంలో 11-12 శతాబ్దంలో క్షీణించిపోయాక బౌద్ధ సాహిత్యం చాలామట్టుకు అది పుట్టిన దేశంలోనే మాయమైంది. అయితే, అప్పటికే భారతీయబౌద్ధం ఆసియాలో ఇతర దేశాలకు బాగా పాకిపోయింది. ఈనాడు, బౌద్ధమూల గ్రంథాలు సమస్తం బర్మా, థాయ్‌లాండ్, శ్రీలంకల్లో పాలీ అనువాదాల్లోను, చైనా, జపాన్, కొరియాల్లో చైనా అనువాదాల్లోను; టిబెట్, చింఘై, ఇన్నర్ మంగోలియాలలో టిబెటన్ అనువాదాల్లోను చెక్కుచెదరకుండా ఉన్నాయి.

ఇవి మతగ్రంథాలే అయినప్పటికి, ఆసాంతం మతాన్ని గురించి మాత్రమే చర్చించలేదు. ఎంచేతనంటే, ప్రాచీన మతాలు కేవలం ఆయా ధర్మవిశ్వాసాలు మాత్రమే కాదు; ఒక సంపూర్ణ జీవన విధానంకూడా అటువంటి గ్రంథాలు తరము ప్రజల జీవితాన్ని, ఆలోచనల్ని ప్రతిబింబించే ప్రాచీన విజ్ఞాన సర్వస్వాలు.

చైనా భాషలోకి తర్జుమా అయినా ప్రాచీన భారతీయ గ్రంథాలు మొత్తం మతానికి, తత్వశాస్త్రానికీ సంబంధించిన బౌద్ధమూల గ్రంథాలే అయినప్పటికి, చైనా రచనల్ని ప్రభావితం చేసిన కొన్ని సాహిత్య గ్రంథాలుకూడా ఆ జాబితాలో ఉన్నాయి.

ప్రాచీన భారతదేశంలో ప్రజలకు లెక్కలేనన్ని కథలు, పుక్కిటి పురాణ కథలు తెలుసు. వీటిల్లో చాలా భాగం బౌద్ధ రాతప్రతుల కెక్కాయి కొన్ని జనంలో విశేషాదరణ పొందిన జానపదకథలు. మిగిలినవి బౌద్ధులు స్వతంగా కల్పించినవి

ఇవి ఒకసారి చైనాలో పరిచయం కాగానే మా సాహిత్య వారసత్వంలో భాగమైపోయాయి. బౌద్ధులకేమో ఆ కథలు నీతి మీద ఊనికజాస్తి. పామర జనానికి రచయితలకి ఆ కథల్లో కళ్ళకు కట్టినట్టుగా వున్న వర్ణనలమీద, పకడ్బ దీగా అల్లిన ఇతివృత్తాల మీద ఆసక్తిమెండు. కొన్ని కథలు అసహజంగావున్నా, కల్పితకథలు ఎక్కువగా మతపరమైన సందేశాన్ని అందించినా, చాలా కథలు ఆద్యంతం యథార్థవంతంగా నడిచాయి. ఈ కథా గుచ్ఛాల్లో విశేషాదరణ పొందినవి: సయుక్తవదన సూత్రాలు, సంయుక్త రత్న పిటక సూత్రాలు, సత్ పారమిత సన్నివాల సూత్రాలు, పూర్ణముఖ అవధావ శతకం, జాతకమాల, సూత్రాలంకార శాస్త్రాలు. మహారచయిత లూసన్ ఒకప్పుడు 'నూరుపిట్టకథలు' అనే కథామాలని అచ్చులో వెలువరించాడు. దానికాయన ముందుమాట కూడా రాశాడు. చాలా బౌద్ధగ్రంథాల నిండా కథలు, కల్పిత గాథలు కోకొల్లలు. బుద్ధుని జీవితాన్ని వర్ణించిన చిత్రణలు కూడా ఉత్తమ సాహిత్యం కిందికి వస్తాయి. అశ్వఘోషుని బుద్ధచరిత్ర అత్యుత్తమ కథాకథన కావ్యం.

బౌద్ధ గ్రంథాలే కాకుండా, ఇంకా తదితర గ్రంథాలు కూడా టిబెటన్ భాషలోకి తర్జుమా అయ్యాయి. ఉదాహరణకు — మహాకవి కాళిదాసు మధుర గేయ కావ్యం మేఘదూతం, దండి ప్రముఖ సిద్ధాంత గ్రంథం 'కావ్యాదర్శం' హర్షుని సుప్రసిద్ధ నాటకం 'నాగానందం' టిబెటన్ భాషలో వెలువడ్డాయి.

బౌద్ధ అనువాద గ్రంథాలు ప్రాచీన చైనా సాహిత్యాన్ని ప్రభావితం చెయ్యటమే కాకుండా, అవి మా సాంస్కృతిక వారసత్వంలో సమగ్ర భాగమయ్యాయి చైనా సాహిత్యాన్ని అధ్యయనం చేసేవాళ్ళు ఈ అనువాద సాహిత్యాన్ని ఉపేక్షించలేని స్థితి ఏర్పడింది.

భారత దేశం నుంచి ఇన్ని మహా ప్రముఖ రచనలు చైనా భాషలోకి రావటంతో, చైనా సాంప్రదాయిక సాహిత్యం సహజంగానే ఉత్తేజం పొంది కొత్త పూలెత్తింది.

ఈ భారతదేశ కథలు, గాథలు చైనా మేధావుల్లో ఒక నూతన రచనా శిల్ప సృష్టికి ఆవేశం ప్రసాదించటం ఒక్కటే కాకుండా, భారతీయ సాహిత్య, దేశ సాహిత్య నాటకరంగాల వికాసానికి గొప్పగా దోహదం చేసింది.

నోటితో చెప్పటంద్వారా ప్రధానంగా వ్యాప్తి చెందిన పౌరాణిక సాహిత్యం, లిఖిత పత్రాలు వాచ్యకదనం మీద ఆధారపడ్డాయి. ఇది సాహిత్య శైలిలో కొన్ని

విలక్షణతకి కారణమైంది. అతి ప్రధానమైన భాగాలు పద్యంలోను వివరణలు, వాఖ్యాలు ఎక్కువగా గద్యంలోను కూర్చబడ్డాయి. గద్యభాగంలో కథలు, పిట్టకథలు వుండి ముఖ్యంగా ఉపయోగపడేవి. ఒక్కోతూరి దానికదే స్వతంత్రంగా అస్తిత్వం సంతరించుకునేది. కాబట్టి, ఈ ప్రాచీన సాహిత్యం కొన్ని తూర్లు పద్యాత్మకంగా, మరికొన్ని తూర్లు గద్యాత్మకంగా ఇంకాకొన్ని తూర్లు పద్యగద్యాత్మకంగా (చంపువు) వుండేది. ఒక పురాణ ఇతిహాస కావ్యంలో పద్యాలు, మధ్య మధ్య వచనంతో నాటకంలో మాదిరి కథ నడిచింది. ఈ ధోరణి బౌద్ధరచనల్లో మరీ ప్రస్ఫుటంగా కనబడుతుంది. ఈ సాహిత్య రూపం చైనాలో ప్రవేశించినపుడు, బౌద్ధధర్మ ప్రచారంతో పాటు ఇది వ్యాప్తిచెందింది. ఈ రీతి లేదా శైలిని ప్రజలు అభిమానించారు. పాట, మాట కలిసిన ఒక కొత్తతరహా సాహిత్యం ఆవిర్భవించింది. ఈ తరహా కథాకథనం టాంగ్ వంశ కాలంలో ప్రజలలో వ్యాప్తిపొందింది. బౌద్ధ కథల్ని వినిపించటానికి, మత మర్మాన్ని వివరించటానికి సన్యాసులు ఈ శైలిని ప్రవేశపెట్టారు. వెంటనే జానపద కళాకారులు ఈ శైలిని పట్టుకుని పెద్ద పెద్ద నగరాల్లో వినోదశాలల్లో తమ ప్రదర్శనలకు ఉపయోగించుకున్నారు అంటే, బౌద్ధ ధర్మ ప్రబోధం ప్రారంభమైన కథలు చివరికిమతంతో ఎలాంటి ప్రమేయం లేకుండా ముగిశాయి సుంగ్ వంశకాలం దాకా ఈ సంప్రదాయం ప్రసిద్ధిపొంది కొనసాగింది. యువాన్, మింగ్ వంశాల కాలం నాటికి ఇంకా పటిష్ఠమైన, సంశ్లిష్టమైన సామాజిక జీవితం ప్రాతిపదికగా ఈ కథలే ఉన్నత ప్రమాణాలు కలిగిన నవలలుగా, నాటకాలుగా వికసించాయి. ఈ రచనలన్నీ వ్యావహారికభాషలో రాయబడ్డంవల్ల, రచనా వస్తువు ఆ నాటి సామాజిక జీవితంలో సన్నిహితంగాముడిపడి వుంది

గడచిన వెయ్యేళ్ళలో చైనాలో జనరంజకమైన సాహిత్యావిర్భావం భారతీయ సాహిత్య వ్యాప్తితో సన్నిహితంగా పెనవేసుకుని వుందని అనేక మంది పండితులు చేసిన పరిశోధనలు వెల్లడిచేశాయి. చింగ్‌వంశ రాజుల చివరి కాలంలో టున్‌హువాంగ్ గుహల్లో దొరికిన టాంగ్ వంశ రాతప్రతుల్లో దీనికి దాఖలా వుంది.

ప్రాచీన భారత-చైనా నాటక సాహిత్యాల మధ్య కనిపించిన అనేక పోలికల్నిబట్టి, చైనా నాటక కళ భారతీయ ప్రత్యక్ష ప్రభావం క్రింద వృద్ధిపొందినట్లుగా కొంతమంది పండితులు భావించారు. కాని, ఈ సిద్ధాంతాన్ని నిరూపించే ఆధారాలు దొరకలేదు. యువాన్ వంశ కాలపు నాటక కర్తలు చాలమంది భారతీయ కథల్ని ఇతి

వృత్తాలుగా ఉపయోగించుకున్నా రనేది సత్యం. ఉదాహరణకు, "సర్కిల్ ఆఫ్ చాక్' అనే నాటకం ఒక భారతీయ కథ ఆధారంగా రూపొందింది. అనేక చైనా కథలు, నాటకాలు భారతీయ ఇతివృత్తాన్ని స్వీకరించాయని మనందరికీ తెలిసిన విషయమే. అయితే మా దృష్టిలో ఈ రచనలు భారతీయ సాహిత్యంచేత ప్రభావితమైనప్పటికీ, శుద్ధ అనుకరణలు మాత్రం కావు.

భారతీయ సాహిత్యంలో సర్వజన విదితులైన తథాగతుడు అవలోకితేశ్వరుడు, అర్హతుడు, బోధి సత్వుడు, యక్షుడు, మారుడు ప్రభృతుల పేర్లు చైనాల కూడా ప్రజల నాల్కల మీద ఆడాయి. మౌద్గలాయనుడు తనతల్లిని నరకం నుండి తప్పించిన పురాణగాథ, కథలు, నాటకాల్లో తరచుగా కన్పించే భగవత్ప్రేరితమైన విమోచన, ప్రతీకారాలకు సంబంధించిన సిద్ధాంతాలు చైనాలో జనరంజక మయ్యాయి. భాషా శాస్త్రం, ప్రకృతి శాస్త్రాలలో మాదిరిగానే సాహిత్యంలోనూ మన పూర్వులు తమ గడ్డమీద నూతన కాంతులు ఉదయించటానికి ఇతర దేశాల నాగరికతాల్లోని మంచిని గ్రహించినట్లు వీటిద్వారా వెల్లడవుతుంది. సాహిత్యంలో ఇది ఇంకా స్పష్టంగా తెలుస్తుంది, ఎంచేతనంటే ప్రజలు తమ దేశిసాహిత్యంలో నిర్దిష్ట శైలితో నిండిన అనువాదాల నైతే సహించి వుండేవాళ్ళు కాదు. జీవం తొణికిసలాడిన అనువాదసాహిత్యం కాబట్టి వాళ్ళు ఆదరించారు.

కాబట్టి, మన సాహిత్య వికాసానికింతటి తోడ్పాటు ఆవేశం ఇచ్చిన సాహిత్యాన్ని ప్రసాదించిన మన భారతీయ మిత్రులకు మనం ధన్యవాదాలర్పించి తీరాలి.

చైనా కళలు సైతం భారత దేశానికి ఋణపడి ఉన్నాయి.

టున్‌హువాంగ్ గుహల్లో ఒక్క రాతప్రతులు మాత్రమే కాకుండా అజంతా కుడ్య చిత్రాల్ని పోలిన సుందర చిత్రాలు కూడా దొరికాయి. ఈ రెండు చోట్లా మత ప్రయోజనాల కోసమే గుహలు నిర్మింపబడ్డాయి. ఈ రెండు చోట్లా కుడ్యచిత్రాల్లో బౌద్ధ గాథలే వస్తువు. ఈ రెండింటా చిత్రరచనా శైలిలో అనేక పోలికలున్నాయి. దీన్ని బట్టి తొలిచైనా చిత్రకళ మీద భారతీయ కళా ప్రభావం సుస్పష్టం. టున్‌హువాంగ్ గుహలో దొరికిన చిత్రాలలో కొన్నిటిని సామ్రాజ్య వాదులు కాజేశారు.

భారతదేశంనుంచి చైనా వచ్చిన మత ప్రచారకుల్లో కొందరు చిత్రకారులపేర్లు గ్రంథస్థమై ఉన్నాయి. వాళ్ళ కళానైపుణ్యం సమ కాలికుల ప్రశంసనందుకుంది. వాయువ్య చైనా అల్ప సంఖ్యాక జాతుల ప్రజలు భారతీయ చిత్రకారులవద్ద శా

రీతుల నేర్చుకుని హన్ చిత్రకారులకు ఆ రీతులు అందజేసి వుండడం ఖాయం. ఆ కాలంలో జరిగిన చిత్రకళా కృషి యావత్తు దేవాలయాల గోడలకు అంకితమైంది. ఉత్తరాది, దక్షిణాది రాజవంశాల కాలంలోను, టాంగ్ వంశకాలంలోను కళాకారులు బౌద్ధదేవాలయాల్లో నీటి రంగుల్తో బొమ్మలు చిత్రించారు. ఆ చిత్రాల తాలూకు ఇతివృత్తం భారత దేశం నుంచి గ్రహించిందే.

ప్రాచీన భారతీయ కళా సిద్ధాంతం చైనాలో అడుగిడిందా లేదా అన్నది కచ్చితంగా తెలీదు. చైనాలో ఐదవ శతాబ్ది చివర్లో చిత్రకారులకు "షట్ప్రమాణాలు" విధించబడ్డాయి. సాంప్రదాయిక భారతీయ చిత్రకళా సిద్ధాంతం సైతం "ఆరుశాఖలు" గురించి ప్రస్తావించడాన్ని బట్టి ఈ రెండూ ఒకటేనని కొందరు పండితులు భావించారు. ఆ తొలి వివరణలు అస్పష్టం కావటాన, మనం చెప్పగలిగిందల్లా ఒక్కటే: భారతీయ చిత్రకళ చైనాలో ప్రవేశించినప్పుడు దాని స్వంత సౌందర్య సిద్ధాంతమేవో దానికుండి ఉంటుంది. చైనీయులు దాన్ని స్వీకరించినట్లు మేం కచ్చితంగా చెప్పలేం.

చారిత్రకాధారాల్ని బట్టి, చైనా వచ్చిన మొట్టమొదటి బౌద్ధులు తమతో పాటు ప్రతిమలు తెచ్చారు బౌద్ధం వర్ధిల్లిన తొలి దినాల్లో భారతీయులు బుద్ధుని ప్రతిమలు తయారు చెయ్యలేదని మాకు తెలుసు. తరువాత, బహుశా గ్రీకు ప్రభావం వల్ల కావచ్చు - వాయువ్య భారతదేశంలో బుద్ధుని శిలావిగ్రహాలు, ప్రతిమలు ప్రత్యక్షమయ్యాయి. మెట్టుమెట్టుగా భారతదేశంలో శిల్పం అభివృద్ధి అయింది బౌద్ధమతంతోపాటు మొదట సింకియాంగులో ప్రవేశించిన భారతీయ శిల్పం తరువాత చైనా మిగతా ప్రాంతాలకు పాకింది. భారతదేశం సందర్శించిన చైనా యాత్రికులకు దోవలో మధ్యాశియా అంతటా బౌద్ధ శిల్పాలు, చిత్రాలు కనిపించాయి. ఇవి కేవలం బుద్ధ ప్రతిమలే కాదు. బౌద్ధ మహాత్ముల దేవుళ్ళ, దయ్యాల ప్రతిమలు కూడా అవి కల్పిత మూర్తులే అయినప్పటికి వాటిని మానవరూపాల నమూనా మీద తీర్చిదిద్దారు. భక్తుల ప్రతిమల్ని మాత్రం నేరుగా జీవితం నుంచి తీసుకున్నారు. ఈ కళ చైనాలో ఇంకొక్క అడుగు ముందుకు వేసి శిలాశిల్పాలకు అదనంగా మృణ్మయ మూర్తులు నిర్మించారు. వీటిలో కొన్ని విశిష్ట కళాఖండాలు హన్ శిల్పాన్ని ఆ తరువాతి కాలాల శిల్పాలతో తులనాత్మకంగా పరిశీలించి చూస్తే ఇతర దేశాల భావనల్ని. పద్ధతుల్ని గ్రహించాక చైనా శిల్పాలు ఎంత ముందుకు పోయారో బోధపడుతుంది.

భారతదేశంలో బౌద్ధం జేగీయమానంగా వెలిగిపోతున్న రోజుల్లో, పర్వతాల్లో శిల్పాలతో కుడ్యచిత్రాలతో అలరారే రాతిగుహలు, కొండలమీద బుద్ధ కోవెలలు నిర్మించబడ్డాయి. ఇవి భారతదేశంలో అపురూప శిల్ప, చిత్రకళా విశేషాలు. ఈ సంప్రదాయం చైనాకు కూడా పాకింది. టున్‌హువాంగ్ గుహలే కాకుండా, లోయాంగ్ సమీపంలో సుప్రసిద్ధ లుంగ్‌మెన్ గుహలు, టాటుంగ్ సమీపంలో యున్‌కాంగ్ గుహలు, కాన్సూరాష్ట్రంలో మైచీ గుహలు ఇంకా ఎన్నెన్నో .. ఈ గుహల నిర్మాణ కార్యక్రమం ఉత్తరాది వెయ్‌వంశ కాలంలో ప్రారంభమైంది. యున్‌కాంగ్, లుంగ్‌మెన్ గుహల్లోని అనేక శిలాప్రతిమల్ని సామ్రాజ్యవాదులు అపహరించుకుపోయారు. కొమింటాంగు ప్రభుత్వం రాజ్యం చేసే రోజుల్లో యుద్ధ ప్రభువుల పరస్పర యుద్ధాలవల్ల లుంగ్‌మెన్ గుహలు ఇంకా ధ్వంస మయ్యాయి.

చైనా అంతటా అనేక బౌద్ధ స్మారక చిహ్నాలున్నాయి. కష్టజీవులు సృష్టించిన ఈ అద్భుత కళాఖండాల్ని సామ్యవాద చైనాలో ప్రభుత్వం, ప్రజలు అమూల్యంగా భావిస్తారు కొత్తగా బైటపడ్డవాటిని శ్రద్ధాసక్తుల్తో శ్రద్ధపర్చుకుంటారు. ఇటీవలి సంవత్సరాల్లో ఎన్నో కొత్తచోట్లు వెలుగులో కొచ్చాయి. ఈ బౌద్ధ కళావశేషాలు మా మాతృదేశంపట్ల, మా దేశపు సర్వోత్కృష్ట కళాకౌశల సంప్రదాయం పట్ల మా ప్రేమని ప్రగాఢం చేస్తాయి: ఈ కళాభివృద్ధికి తోడ్పడిన మా భారతీయ మిత్రుల్ని గుర్తుకు తెస్తాయి.

చైనా వాస్తుశిల్పం (భవన నిర్మాణ కళ) ప్రపంచంలో అద్వితీయమైంది. అయినప్పటికీ, అది ఇతర దేశాలకు చెందిన కొన్ని అంశాల్ని తనలో జీర్ణించుకుంది. ఆ విధంగా, పెగోడాకి (చైనా ఆలయం) మూలం భారతదేశం. బౌద్ధం చైనాలో ప్రవేశించాక అనేక పెగోడాలు నిర్మించ బడ్డాయి. వీటిల్లో ఈ రోజు మనం చూసే అనేక పెగోడాలు భారతీయ బౌద్ధ స్థూపాలకు భిన్నమైన చైనా స్వతంత్ర సృష్టి. అయితే, పెకింగ్ శీతాకాల ప్రాసాదంలోని శ్వేతడగోబాగాని, బౌద్ధసన్యాసుల అస్థికల్ని నిక్షేపించిన తదితర డగోబాలు గాని ఇప్పటికీ భారతీయ ఆకృతిలో దర్శనమిస్తాయి. పెకింగులోని నీలమేఘ బౌద్ధ సంఘారామం, అయిదు పగోడాల మఠం బుద్ధగయలోని భారతీయ స్థూపం నమూనాలో నిర్మించబడ్డాయి. యువాన్ రాజవంశపు కాలంతో ఆర్నికో అనే నేపాలీ వాస్తు శిల్పి టిబెట్‌లో పగోడా నిర్మాణం పూర్తి చేసుకుని పెకింగ్ వచ్చాడు. అనేక భవన సముదాయ నిర్మాణాల్ని ఆయన పర్యవేక్షిం

చాడు. టిబెట్ వెళ్ళినప్పుడు ఆయన వయస్సు 17 సంవత్సరాలు ఈ నేపాలీ వాస్తు శిల్పి 13 వ శతాబ్దంలో భారతీయ కళని చైనాలో ప్రవేశ పెట్టాడు

చైనా సంగీత, నృత్యకళలు సైతం భారతదేశానికి రుణపడి ఉన్నాయి.

అతి పురాతన కాలం నుంచి చైనాలో సాంప్రదాయిక నృత్య, సంగీతాలు ఉన్నాయి. అయితే, చైనీయులు ఇతర దేశాల నృత్య సంగీతాల్ని కూడా ఆస్వాదించారు. హన్ రాజవంశానంతరం, సంగీత విద్వాంసులు చక్రవర్తి సభలో విదేశ సంగీతం వాయించవలసి ఉండేదని చారిత్రక ప్రమాణాలు వెల్లడిస్తున్నాయి. లియాంగ్ వంశీయుడైన చక్రవర్తి ఊ భారతదేశం నుంచి వగిన బౌద్ధ సంగీతాన్ని ప్రోత్సహించాడు. సుయి, టాంగ్ రాజస్థానాల్లో సైతం భారతీయ సంగీతం వినిపించింది.

సుయి వంశ చరిత్ర ప్రకారం, భారతీయ సంగీతం ఆలపించే వాద్య బృందం చైనాలో 4వ శతాబ్దం నాటికే ప్రవేశించింది. ఉదాహరణకు తొలి లియాంగ్ రాజ్యంలో భారతీయ సంగీతాన్ని ప్రదర్శించటానికి తొమ్మిది సంగీత వాయిద్యాలు పెట్టుకున్న పన్నెండుగురు సంగీత విద్వాంసు లుండేవారు. సుయి వంశ ఆరంభ దశలో ఉన్న ఆస్థాన సంగీత విద్వాంసుల బృందాలు ఏడింటిలో ఒక బృందానికి భారతీయ ప్రయోక్త ఉండేవాడు భారతీయ సంగీతకారుల నర్తకుల, సాముగరిడీ ప్రదర్శకుల అద్భుత కౌశలాన్ని టాంగ్ వంశ చరిత్ర ప్రస్తావించింది. 8 వ శతాబ్దం మొదట్లో, చక్రవర్తి మింగ్ హువాంగ్ కాలంలో ఆస్థాన కళాకారుల బృందాల్లో భారతీయ నర్తకుల, సంగీత విద్వాంసుల కళాప్రదర్శనని "బ్రహ్మన్ సంగీతం" అనేవాళ్ళు.

టాంగ్ రాజుల కాలం నృత్య సంగీతాలకు గణుతి కెక్కిన యుగం. భారత దేశ ప్రభావం సోకిన మధ్యాశియా, కంబోడియా, బర్మాల సంగీత బాణీలు రాజాస్థానంలో అభిమానపాత్ర మయ్యాయి. 3, 4 శతాబ్దాల దరిమిలా మధ్యాశియా సంగీతం చైనా సంగీతాన్ని గణనీయంగా ప్రభావితం చేసింది. భారతీయ వాయిద్యాలు మద్దెల, తంత్రీ వాద్యాలు ఆనాడు మహా ప్రసిద్ధి పొందాయి.

భారతీయ సంగీత సిద్ధాంతం చైనాలో కూడా ప్రవేశ పెట్టబడింది. ఉత్తర చౌ వంశ చక్రవర్తి ఊ రాజ్యంలో (561-578) సంగీత విద్వత్ కుటుంబంలో పుట్టిన సూ–చీ–పో అనే సంగీతకారుడు భారతీయ సప్త స్వర సంగీత పద్ధతిని ప్రచారం చేశాడు. సాంప్రదాయిక చైనా సంగీతంలో పంచ స్వరాలున్నాయి చెగ్ యీ అనే

ఆస్థాన ఉద్యోగి ఒక కొత్త సంగీత స్వర పద్ధతి ప్రవేశపెట్టాడు. దాంతో పెద్ద రగడ చెలరేగింది. సప్తస్వర పద్ధతికి స్వస్తి చెప్పబడింది. చక్రవర్తికి గాని, ఆయన ప్రధాన మంత్రులకుగాని సంగీతంలో ప్రవేశం లేకపోవటంవల్ల సూ-చీ-పో, చెంగ్ లూల ప్రతిపాదనల్ని పక్కకి నెట్టేశారు. అయినప్పటికీ, సప్తస్వర సంగీత పద్ధతి అంతరించి పోలేదు మధ్యాసియా నుంచి చైనా చేరిన సప్తస్వర సంగీత పద్ధతికి మూలం భారతదేశం అని మాత్రం కచ్చితంగా చెప్పవచ్చు.

రాగయుక్తంగా ఉచ్చాటన చేసే ప్రాచీన భారతీయ పద్ధతి చైనాలో ప్రవేశించటం మరొక గమనార్హమైన విశేషం. చైనాలో మాదిరిగానే ప్రాచీన భారతీయ సాహిత్యం భావానుగుణమైన కంఠ స్వరంతో రాగయుక్తంగా చదువ బడేది. భారతీయ సన్యాసులు బౌద్ధ శ్లోకాలను నిర్దిష్ట రాగచ్ఛాయతో పక్కవాద్యాలతో ఉచ్చాటన చేసేవాళ్ళు ఇవి చైనా భాషలోకి తర్జుమా అయ్యాక, ఆ విధమైన ఉచ్చాటనా పద్ధతికి ఆస్కారం లేకుండా పోయింది. సంస్కృత పదాల్లో అనేక అక్షరాలుండవచ్చు. కాని, చైనా భాషలో ఏకాక్షర పదాలు. చాల సంస్కృత శ్లోకాల్లో పంక్తికి ఎనిమిదక్షరాలు, పద్యానికి నాలుగు పాదాలు ఉంటాయి. కాని, చైనా అనువాదాల్లో పంక్తికి అయిదేసి బొమ్మ అక్షరాలు మాత్రమే ఉండేవి. మొత్తం నాలుగు పాదాల్లో 32 అక్షరాలకు బదులు ఇరవయ్యే ఉండేవి. ఈ సమస్యని చైనా, భారతీయ చందస్సులు రెండూ తెలిసిన సావో చీ అనే కవి పరిష్కరించాడని చరిత్రకారులు చెబుతారు. ఆయన చైనా భాషలోకూడా ఆ పద్యానువాదాల్ని రాగయుక్తంగా ఉచ్చాటన చేసే పద్ధతిని కనిపెట్టినట్లు చెబుతారు.

హన్ ప్రజలకన్నా సింకియాంగు, టిబెట్లలోని అల్పసంఖ్యాక జాతుల ప్రజలే ఎక్కువగా భారతీయ కళలద్వారా ప్రభావితులైనట్లు కనిపిస్తుంది. ఈ అంశం మీద పరిశోధన జరగలేదు.

విజ్ఞానశాస్త్రరంగంలో మాదిరే సాహిత్యంలో, కళల్లో భారతీయ సంస్కృతి చైనాలోకి ప్రవహించిన భోగట్టాయే వుందిగాని చైనా సంస్కృతి భారత సీమని స్పృశించిన ఆధారాల్లేవు. కాని ఇది సంపూర్ణ సత్యంకాదు. ఆనాడు రెండు దేశాల మధ్య భావాల ప్రసారానికి బహుకొద్దిమంది పేరుమోసిన పండితులు మాత్రమే తోడ్పాటు ఇచ్చారు. అయితే, చేతివృత్తుల వాళ్ళకు, శిల్పకళాకారులకే శాస్త్రజ్ఞులకంటే కూడా తమ నైపుణ్యాల్ని వ్యాప్తికితెచ్చుకునే అవకాశాలు హెచ్చుగా ఉండేవి. ఆ

ప్రాచీన కాలంలో చైనా సాహిత్యమేదీ సంస్కృతంలోకి తర్జుమా అయిన జాడ లేకపోయినా చైనా కళలు తప్పకుండా భారతదేశంలో ప్రవేశించి ఉండాలి. హువాన్ సాంగ్ భారతదేశంలో ఉన్నప్పుడు 'చిన్ యువరాజు శత్రువుని చిత్తుచేశాడు' అనే సంగీత కృతిని విన్నాడని ఒక కథనం. ఈ నిజం రుజువుకావటం కుదరకపోయినా, చైనా సంగీతం భారత దేశానికి పరిచయమైందని అయినా కనీసం ఇది సూచిస్తుంది. అజంతా కుడ్య చిత్రాలమీద చైనా చిత్రకళా ప్రభావం ఉందని కొంతమంది భారతీయ పండితులు భావిస్తారు. భారతీయ కళల్లోని వాస్తవిక సంప్రదాయం ఎంతోకొంత చైనాకు ఋణపడివున్నట్లు మరికొంతమంది పండితులు భావిస్తారు. భారత - చైనా దేశాలమధ్య సాంస్కృతిక సంబంధమైన ఇచ్చిపుచ్చుకోవటాలు గురించి ఇంకా సమగ్రమైన చరిత్ర రాయటానికి ఇతోధిక అధ్యయనం మాకు శక్తి నొసగాలి. ఈ దశలో మేం చెయ్యగలిగిందల్లా కొద్ది సూచనప్రాయమైన వాస్తవాన్ని ఉదాహరింపటమే.

)o(

IV. పురాతన రాజకీయ సంబంధాలు

చైనా - భారతదేశాలమధ్య దౌత్య సంబంధాలు పురాతన కాలంనాడే ప్రారంభమయ్యాయి.

హన్ వంశ చరిత్ర ప్రకారం, క్రీ. పూ. 2వ శతాబ్దంలో చక్రవర్తి ఊ తదనంతరం చైనా ప్రభుత్వం కాశ్మీరానికి అనేక ప్రతినిధివర్గాల్ని పంపింది. కాశ్మీరను అనాడు కిపిన్ అని వ్యవహరించేవాళ్లు. కాశ్మీర్ రాజు కూడా చైనాకు రాయబారుల్ని పంపాడు. ఉభయదేశాలమధ్య వాణిజ్యం గణనీయంగా సాగింది. వాయువ్య భారత ప్రాంత ఉత్పత్తులు, అక్కడికి చేరుకోవాలంటే ఎదురయ్యే విపత్తుల గురించి అందులో ప్రస్తావించబడింది. ఆ విధంగా చైనా - భారత దేశాలమధ్య రాకపోకలు, దౌత్య సంబంధాలు పశ్చిమ మార్గం వెంట ప్రారంభమయ్యాయి

కాంటన్నుండి హైనాన్ దీవికి సాగిన సముద్రయానాల గురించి హన్వంశ చరిత్ర ప్రస్తావించింది. చైనా పడవలు అనేక దేశాల రేవులు తాకి సంవత్సరంపాటు ప్రయాణంచేసి చిట్టచివరికి హువాంగ్ - చీ రాజ్యాన్ని చేరుకున్నట్టు అందులో ఉంది. హువాంగ్ - చీ పెద్దపెద్ద ముత్యాలు, రత్నాలకు కాణాచి. చక్రవర్తి ఊ కాలం నాటికి

నాకు ఆ రాజ్యానికి మధ్య రాకపోకలుండేవి మొదటి శతాబ్దారంభంలో సింహా సనం ఆక్రమించిన వాంగు మింగు హువాంగు - చీ నుంచి ఖడ్గమృగం తెప్పించుకో లని ప్రయత్నించేశాడు. హువాంగు - చీకి దక్షిణంగా ఇంకా దిగువన ఉన్నదివరకున్న రేవుదాకా చైనా దూతలు ప్రయాణంచేశారు. ప్రస్తుతం తమిళనాడులోని కంచీ పురమే హువాంగు - చీ అని కొంతమంది పండితుల అభిప్రాయం, అదే గనుక నిజ మైతే, ఆ దూతలు శ్రీలంకదాకా ప్రయాణంచేసి ఉండాలి. సముద్రమార్గం ద్వారా చైనా - భారతదేశాల మధ్య ఏర్పడ్డ లిఖితాధార పూర్వకమైన తొట్టతొలి సంబంధం ఇదే.

త్రైరాజ్యకాలంలో చూయింగు, కాంగుటాయ్ అనే ఇద్దరు ప్రతినిధులు రాజాజ్ఞమేరకి దక్షిణచైనా సముద్రాల్ని చుట్టి వచ్చారు. ఆయా దీవులుగురించి, భారత దేశం గురించి వాళ్ళు నివేదికలు సమర్పించారు. దురదృష్టవశాత్తు అవి మాయమై పోయాయి. అంచేత, వాళ్ళు నిజంగా భారతదేశం సందర్శించారా లేదా అనేది కచ్చితంగా చెప్పలేం.

తూర్పు హన్ వంశము తరువాత, బౌద్ధం చైనాలో ప్రవేశించిన దశలో చైనా - భారతదేశాలమధ్య భారత, చైనా పరివ్రాజకులు ఇతోధిక సంఖ్యలో ఆ కష్ట తర ప్రయాణానికి సమకట్టారు. ఉత్తరాది, దక్షిణాది వంశాల చక్రవర్తులు చాలమంది బౌద్ధమతం స్వీకరించటంతో, చైనా - భారతదేశాల మధ్య రాజకీయ సంబంధాలు ఇంకా గట్టి పడ్డాయి. 428–602 సంవత్సరాలమధ్య సకల సంపదలతో తులతూగే గుప్త రాజులు చైనా దక్షిణాది వంశచక్రవర్తుల వద్దకు దౌత్యప్రతినిధుల్ని పంపినట్లు చైనా చరిత్రకారులు రాశారు. అదేసమయంలో, ఉత్తరాది వంశ చక్రవర్తులుకూడా కూడా భారతదౌత్య ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

టాంగు వంశ రాజులకాలంలో చైనా - భారత దేశాలమధ్య దౌత్య సంబంధాలు మరింత సన్నిహిత మయ్యాయి. ఉత్తర, దక్షిణ భారతదేశంలోని అనేక రాజ్యాలు చైనాకు తమ రాయబారుల్ని పంపాయి. అట్లాగే, టాంగు రాజులు కూడా భారతదేశానికి రాయబారుల్ని పంపారు. వెనక ప్రైవేటు వర్తకుల ద్వారా సాగిన వాణిజ్యాన్ని అధి కార యంత్రాంగము చేపట్టింది. వాయువ్య భారత ప్రాంతపు మేలుజాతి గుర్రాలు టాంగు రాజాస్థానానికి కొనిపోబడ్డాయి. ఓషధులకోసం, ఉత్తమ వైద్యులకోసం, చక్కెర తయారీని నేర్చుకోవటంకోసం టాంగు చక్రవర్తులు తమ మనుషుల్ని

భారతదేశానికి పంపారు. భారతీయ సంస్థానాధీశులు పంపిన అధికారలేఖలు చైనా చరిత్రలో భద్రపర్చబడ్డాయి.

7వ శతాబ్దంలో మహా ప్రసిద్ధుడైన హర్షచక్రవర్తి పాలనలో భారతదేశం తిరిగి సమైక్య సామ్రాజ్యమైంది. ఆయన సామ్రాజ్యం రాజకీయ సమైక్యతను, ఆర్థిక సౌభాగ్యాన్ని పొందింది. శాస్త్రవిజ్ఞానం, కళలు, సాహిత్యం వికసించాయి. హర్ష చక్రవర్తికి - టాయ్ సుంగ్ చక్రవర్తికి మధ్య అనేక అధికార ప్రతినిధివర్గాలు ఈ రెండు దేశాల నడుమ రాకపోకలు సాగించాయి. క్రీ. శ 641 లో ఒక భారతీయ రాయబార వర్గం చైనా వెళ్ళి అక్కడ లాంఛనప్రాయంగా దౌత్య సంబంధాలను నెలకొల్పింది. అట్లాగే చైనాకూడా భారతదేశానికి దౌత్యప్రతినిధి వర్గాల్ని పంపింది. సుప్రసిద్ధ చైనా రాయబారి వాంగు హువాన్ - సే హర్షచక్రవర్తి మరణానంతరం భారతదేశం చేరుకున్నాడు. క్రీ. శ. 648—664 సంవత్సరాల మధ్య ఆయన బహుశా మూడు మార్లు భారతదేశాన్ని సందర్శించాడు. తదితర భారత సంస్థానాలతోను, నేపాల్ తోను ఆయన సంబంధాలు నెలకొల్పాడు. దేశమంతటా ఆయన విస్తృతంగా పర్యటించాడు. అప్పటిదాకా ఏదో ఒక లక్ష్యంమీద వచ్చివెళ్ళిన రాయబారుల్లా కాకుండా ఆయన చైనా చక్రవర్తి ప్రతినిధిగా భారతదేశంలో ఉండి సంప్రదింపులు సాగించాడు.

వాంగ్ హువాన్ - సే చైనాకు తిరిగి వచ్చి మధ్య భారతంలో తన పర్యటన విశేషాల్ని వర్ణిస్తూ పది సంపుటాల విపుల గ్రంథం ఒకటి రాశాడు. దురదృష్టవశాత్తు, అది కానరాకుండా పోయింది. ఆ గ్రంథం నుంచి ఇతర పుస్తకాల్లో ఉటంకించబడ్డ కొద్ది భాగాలు మాత్రమే ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. "పేచూ-" ది ఇల్లస్ట్రేటెడ్ రికార్డు ఆఫ్ వెస్టర్న్ రీజియన్స్" చెంగ్ షి వాంగు "ఎ జాగ్రఫీ ఆఫ్ వెస్టర్న్ రీజియన్స్", అరవై సంపుటాల "ఇల్లస్ట్రేటెడ్ ఎకౌంట్స్ ఆఫ్ వెస్టర్న్ లాండ్స్" ప్రభృత గ్రంథాలు సైతం అదృశ్యమై పోయాయి. ప్రాచ్యదేశాల్లో ఒక దేశాన్ని ఇవి వర్ణించి వుండవచ్చునేమోగాని వాంగు హువాన్‌సే ఒక్క భారతదేశం గురించి మాత్రమే వర్ణించాడు. ఇతర రచయితలు ఆయన గ్రంథం నుంచి స్వీకరించిన భాగాలను బట్టి చూస్తే, ఆయన రాసింది చాలా యదార్థంగా, విశ్వసనీయంగా ఉంది.

టాంగు చక్రవర్తులు మహా బోధి నలందా విహారాల్లో శిలాశాసనాలు తయారు చెయ్యటానికి ఇద్దరు మనుషుల్ని పంపారు. కాని, ఈ అవశేషాలు కూడా కనుమరుగై

...యాయి 786 లో వాయువ్య భారత ప్రాంతంనుంచి ప్రజ్ఞ అనే పరివ్రాజకుడు ...నా వచ్చి టాంగు సైన్యంలో లో-హావో-హిన్ అనే సైనికాధికారిని కలుసు ...న్నాడు. తీరాచూస్తే ఆ సైనికాధికారి ప్రజ్ఞకు సన్నిహిత బంధువు. దీన్ని బట్టి, ...ంగు వంశపు రాజుల కాలంలో భారతీయులు చైనాలో ముఖ్యమైన అధికార ...పదవుల్లో ఉన్నట్లు స్పష్టమవుతుంది.

చైనా-భారతదేశాలమధ్య అధికారిక సంబంధాలు సుంగు వంశస్థుల కాలంలో ...కూడా కొనసాగాయి. క్రీ. శ. 966 లో బౌద్ధధర్మగ్రంధాల కోసం చైనా ప్రభుత్వం 157 గురు బౌద్ధ భిక్షువులకు పశ్చిమ మార్గం గుండా భారతదేశం వెళ్ళి రావటానికి అనుమతి ఇచ్చింది. 975 లో ఒక భారత రాకుమారుడు చైనాసందర్శించాడు 982 లో భారతదేశం నుంచి చైనాకు తిరిగి వచ్చిన బౌద్ధభిక్షువులు ఒక భారతీయ సంస్థానాధీశుని దగ్గరనుంచి అధికారలేఖ వెంటతెచ్చారు.

11 వ శతాబ్దంలో సుంగు ప్రభుత్వం దక్షిణాపథ చోళరాజ్యంతో దౌత్య సంబంధాలు స్థాపించింది సముద్ర మార్గం గుండా దౌత్య ప్రతినిధుల్ని పంపింది. ఆ కాలంలో చోళరాజ్యం సిరిసంపదలతో తులతూగుతోంది. చోళరాజు యాభై ఇద్దరు ప్రతినిధుల్తో కూడిన ఒక రాయబార వర్గాన్ని చైనాకు పంపాడు. వాళ్ళ అధికార ప్రకటన సుంగు వంశ చరిత్రలో లిఖితమై ఉంది. రాజరాజ అనాటి చోళరాజు దక్షిణాపథంలో చాలా భూభాగం ఆయన ఏలుబడిలో ఉండేది. ఆయన తరువాత ఆయన కుమారుడు చోళరాజ్యాన్ని పరిపాలించాడు. చోళుల దౌత్య బృందాలు 1020, 1033, 1077 లలో చైనా రాజస్థానంలో ఉన్నాయి.

ఇతర దేశాల్ని గురించి వర్ణించిన రెండు సుంగు వంశ చారిత్రక పత్రాలు ఇప్పటికీ ఉన్నాయి. ఒకటి "నోట్స్ ఫ్రమ్ లాండ్స్ బియాండ్" రెండవది "రికార్డ్సు ఆఫ్ ఫారిన్ పీపుల్సు" సముద్ర వాణిజ్యం, నావిక ప్రావీణ్యం అభివృద్ధి చెందిన ఫలితంగా చైనాకు — దక్షిణ, పశ్చిమ భారతతీర రాజ్యాలకు మధ్యఏర్పడ్డ్డిన సన్నిహిత సంబంధాల్ని ఈ రెండు గ్రంధాలు వర్ణించాయి

యువాన్ రాజుల కాలంలో, మంగోలుల ప్రాభవం పశ్చిమ ఆశియాకు, ఆఖరికి ఐరోపాకు కూడా విస్తరిల్లిన దశలో చైనా - భారతదేశాల మధ్య భూ, సముద్ర మార్గాల గుండా రాకపోకలు చాల తరచుగా సాగాయి. వాయువ్య భారత ప్రాంతంనుంచి కొందరు భారతీయులు ప్రభుత్వ పదవులు సంపాయించు కోడానికి

చైనా తరలివెళ్ళారు. దక్షిణ భారతదేశంలోని వివిధ రాజ్యాలు చైనాతో పొత్తు పెట్టుకున్నాయి. 1341–42 సంవత్సరాల మధ్య చైనా భారత దేశాలు పరస్పరం రాయబారుల్ని పంపుకున్నాయి.

మింగు వంశ రాజులు భారత దేశంలోని వివిధ రాజ్యాలతో పొత్తుపెట్టుకున్నారు. 1374 లో దక్షిణ భారతదేశంలో ఒక రాజ్యం నుంచి రౌత్యప్రతినిధులు చైనా వచ్చారు. 1408 దరిమిలా వంగదేశం చైనాకు దూతల్ని పంపింది. 1409 లో 230 మందితో కూడిన ఒక ప్రతినిధివర్గం వంగదేశంనుంచి చైనా వెళ్ళింది. 1414–1438 లలో చైనాకు పంపిన జిరాఫీల్ని వాళ్ళు చాలా శుభప్రదమైన కానుకలుగా భావించారు.

ఈ దశలోనే పాశ్చాత్య పెట్టుబడిదారీ విధానం తలెత్తింది. ప్రాచ్య దేశాల మీద పాశ్చాత్య వలసవాదుల దాడి ప్రారంభమైంది. చైనా - భారత దేశాలమధ్య సంబంధాలు సన్నగిల్లాయి. ఈ రెండు దేశాలమధ్య దౌత్యసంబంధాలకు కొన్నివందల యేళ్ళపాటు అంతరాయం కలిగింది.

యువాన్, మింగు వంశరాజులకాలంలో, భారతదేశ వర్ణనలు చైనా పుస్తకాల్లో విస్తారంగా వున్నాయి. యువాన్ వంశపు ఆఖరిదశలో వాంగు టా - యువాన్ దక్షిణ చైనా సముద్రరాజ్యాలకు, భారతదేశానికి వెళ్లాడు. పర్శ్యన్ సింధుశాఖ దాకా ప్రయాణం చేశాడు. 1349 లో ఆయన స్వదేశానికి తిరిగివచ్చి ద్వీపవాసుల సంక్షిప్త చరిత్రలు అనే పుస్తకం రాశాడు. ఆయన్తోపాటు ప్రయాణంచేసిన చెంగుహో, మా హువాన్‌లు 'సర్వే అఫ్ డిస్టంట్ హారైజన్స్' (దూర దిగంతాల సర్వేక్షణ) అనే గ్రంథం రాశారు. 'సర్వే అఫ్ రెమోట్ రీజియన్స్', 'రికార్డ్సు అఫ్ ఫారిన్ లాండ్స్ ఇన్ వెస్టర్న్ ఓషన్' అనే పుస్తకాలుకూడా ఇదే కాలంలో వెలువడ్డాయి. ఈ పుస్తకాల్లోని సమాచారం ఆధారంగా హువాంగుషెంగు - సెంగు 'రికార్డు అఫ్ ట్రిబ్యుటరీ స్టేట్స్ ఇన్ ద వెస్టర్న్ ఓషన్' అనే గ్రంథాన్ని సంకలితంచేశాడు. ఈ అన్ని గ్రంథాల్లో భారతదేశ ఆచార, సంప్రదాయాలు విపులంగా వర్ణించబడ్డాయి.

చింగు వంశ కాలంలో హియే చింగు–కావో అనే చైనా నావికుడు తన 18వ యేట ఒక పశ్చిమ నౌకలో చేరి 14 సంవత్సరాలపాటు దేశదేశాలు చుట్టి వచ్చాడు. అతని కంటి చూపుపోయి స్వదేశం తిరిగివచ్చాడు. 1782 నుండి 1795 దాకా అతను సముద్రాంతర సీమలు తిరుగుతూనే వున్నాడు. "ఓషన్ రికార్డ్సు"

అనే పుస్తకంలో అతను తన అనుభవాన్ని వివరిస్తూ భారత తీరంలో రేవు పట్ట ణాల్ని వర్ణించాడు. అనాడు భారతదేశం పాశ్చాత్య వలసవాదుల చెప్పుచేతలకు లోబడి వుండడం, చింగు-కావో పాశ్చాత్య నౌకలో నావికుడుగా పనిచేస్తు వుండడం ఈ రెండు కారణాలవల్ల అతను చైనా-భారత దేశాలమధ్య ప్రత్యక్ష సంబంధాల్ని గురించి ఏమీ రాయలేక పోయాడు.

టిబెట్ - భారతదేశాల మధ్య సన్నిహిత సంబంధాలుండేవి. టాంగు వంశ కాలంలో టిబెట్ రాజు స్రాన్-సన్ గంపో ఒక్క టాంగు రాకుమార్తెని మాత్రమే కాకుండా, నేపాలీ రాకుమార్తెని కూడా వివాహం చేసుకున్నాడు ఆయన పదిహేను గురు బౌద్ధ భిక్షువుల్ని సంస్కృతం, బౌద్ధ ధర్మ గ్రంధాలు అధ్యయనం చేసి రమ్మని భారత దేశం పంపినాడు ఆయన తరువాతి టిబెటన్ రాజు కూడా తమ మనుషుల్ని భారతదేశానికి పంపించారు. భారతీయ భిక్షువుల్ని టిబెట్ విశ్వేయ వలసి దీగా ఆహ్వానించారు.

) o (

V. పురాతనకాలంలో భారతదేశం సందర్శించిన చైనా యాత్రికులు

రెండువేల యేళ్ళకుపైగా లెక్కలేనంత మంది యాత్రికులు వివిధమార్గాల్లో చైనా - భారతదేశాలమధ్య రాకపోకలు సాగించారు. ప్రమాదాలకు చలించకుండా చైనా - భారత ప్రజలమధ్య స్నేహసేతువు నిర్మించటానికి వాళ్ళు మానవ కల్పిత మైన, ప్రకృతి సహజమైన అవరోధాన్ని అధిగమించారు. ఈ చైనా - భారత యాత్రికులు ఉభయదేశాలమధ్య సాంస్కృతిక సంబంధాలకు వంతెనలు. వాళ్ళలో అనేక మంది ఊరుపేరూ లేకుండా కాలగర్భంలో కలిసి పోయినా, వాళ్ళు సాధించిన విజయాలు ఇప్పటికీ నిలిచే వున్నాయి. ఆ యాత్రికుల్లో శాస్త్రజ్ఞు లున్నారు కళాకారు లున్నారు, నైష్ఠిక తీర్థయాత్రికులున్నారు, నావికులు, వర్తకులు ప్రభుత్వ దూతలు ఉన్నారు. యుగయుగాలుగా వాళ్ళు ధారవోసిన శ్రమతో నూతన భావాలు, కళా తంత్ర రహస్యాలు ప్రసారమయ్యాయి. ఇతోధిక సంబంధాల ద్వారా, సాంస్కృతిక పరివృత్తి ద్వారా ఉభయదేశాల ప్రజల మధ్య స్నేహం అంకురించి బలంగా వేళ్లు

తన్నింది. ఈ రెండు దేశాల మధ్య పౌత్య సంబంధాలు చైనా భారత ప్రజల స్నేహ సంకేతం మాత్రమే.

భారత దేశాన్ని సందర్శించిన పురాతన చైనా యాత్రికుల్లో కొందరి కథలు సంప్రదాయ సిద్ధంగా మాకు లభించాయి. వాళ్ళల్లో ప్రత్యేకంగా కొందరు తమ భారత యాత్రని వర్ణిస్తూ, తాము కన్నది విన్నది సమస్తం అక్షర రూపంలో పెట్టిన చారిత్రక పత్రాలు మాకు వదలి వెళ్ళిపోయారు. వాటిల్లో చాలా భాగం నిజానికి నిలువుటద్దాలై గొప్ప చారిత్రక విలువ సంతరించు కున్నాయి. అవి ఆ రచయితల గంభీర శాస్త్రీయ వైఖరికి సాక్ష్యంగా నిలుస్తాయి వాళ్ళలో కొందరు సమర్థులైన చరిత్రకారులు; ప్రపంచమంతటా గణుతికెక్కినవాళ్లు; భారతీయ చరిత్ర విద్యార్థులకు ప్రామాణికులు: వాళ్ళలో ముఖ్యులు — ఫాహియాన్, సుంగ్‌యున్, హ్యూయ్‌షెంగ్, హువాన్ సాంగ్, వాంగ్‌హువాన్-సే, ఈజింగ్, వూకుంగులు. వాళ్ల కాక, కొరియా దేశస్థుడైన హ్యూయ్‌చావో కూడా ఉన్నాడు. ఫాహియాన్, హువాన్ సాంగ్, ఈజింగ్‌లు రాసినవి సమగ్రంగా ఉన్నాయి. మిగతా వారివి తుంపులుగా మాత్రమే మిగిలి ఉన్నాయి మరికొన్ని పూర్తిగా కనుమరుగై పోయాయి. వాటి పేర్లు మాత్రమే మనకు మిగిలినాయి.

హ్యూయ్‌చావో తప్ప, చైనా యాత్రికులు యావన్మంది హన్ జాతీయులే. వాయువ్య నైరృతి చైనాలోకి అల్పసంఖ్యాక జాతీయుల్లో కొందరు భారత యాత్రా విశేషాలు పొందుపర్చారేగాని, ఇప్పటివరకు అవింకా వెలుగులోకి రాలేదు. రాజకీయ దూతలుగా వెళ్ళిన వాంగ్‌హువాన్-సే, చెంగుహో, ఇంకా మరికొందరు తప్ప మిగిలినవారంతా బౌద్ధ యాత్రికులు.

3వ శతాబ్దంలో వెయ్ వంశకాలంనాటికే, చైనీయులు బౌద్ధాన్ని అధ్యయనం చెయ్యటం కోసం పశ్చిమంగా కదిలి వెళ్ళారు. సుంగ్ వంశకాలందాకా, ఈ యాత్రిక వాహిని ఎటువంటి అంతరాయం లేకుండా సాగింది. 3వ శతాబ్దం మధ్యనుంచి 8 వ శతాబ్దం సగపడిందాకా నడిచిన 500 యేళ్ళ కాలంలో షుమారు 170 మంది చైనా బౌద్ధులు భారతదేశానికి బైల్దేరివెళ్ళినట్టు తెలుస్తుంది. వీరిలో మూడవ వంతు అనామకులు; పైగా, కొంతమంది గమ్యం కూడా చేరలేదు. 1033 వరకు చాలామంది భారత దేశానికి ప్రయాణంచేశారేగాని, వాళ్లు సాధించింది అంతగాలేదు.

ఈ యాత్రికులు బౌద్ధధర్మగ్రంథాల్ని చైనా భాషలోకి తర్జుమా చెయ్యటం

ంచి, చైనా - భారత దేశాలమధ్య స్నేహసంబంధాలను పెంపొందించట లో ళ్లు నిర్వహించిన పాత్ర చెప్పకోతగ్గది. తమ సుదూర గమ్యాన్ని చేరుకోవటానికి న్నోకష్టాలు సహించి, పరిచయంలేని పలుదేశాలగుండా కాళ్లు పడిపోయే కానరాని ాలు గడిచి కొసకు తమ లక్ష్యంసాధించిన ఆ యాత్రికుల్ని గురించి అబ్బురపడ ండా వుండలేం. బౌద్ధధర్మ గ్రంథాలను సంపాదించి, బౌద్ధాన్ని అధ్యయనం చెయ్యటం వాళ్ళ ఆశయం కాబట్టి, ఒక విధంగా వాళ్ళని విదేశ చదువుల కోసం వెళ్ళిన విద్యార్థులుగా భావించవచ్చు. అయితే, వాళ్ళలో అతి కొద్దిమంది మాత్రమే అనువాదాలుగాని, లిఖిత రచనలుగాని చేశారు.

3వ శతాబ్దానికి ముందే చైనానుండి భారతదేశానికి ఎవరైనా యాత్రికులు బయ లుదేరారా అన్న అంశంగురించి మనకు విశ్వసనీయమైన ఆధారాలు లేవు. కాని, సికియాంగ్ నుంచి మాత్రం తప్పకుండా వెళ్ళి ఉండాలి. అనేకమంది టిబెటన్ యాత్రికులు టాంగ్, సుంగ్ వంశాల రాజులు పాలించే కాలంలో భారతదేశానికి వెళ్ళారు. అంటే - 7 వ 11 వ శతాబ్దాలమధ్య వెళ్ళారు. 12 వ శతాబ్దం తరువాత, భారతదేశంలో బౌద్ధమతం అదృశ్యమైపోయాక చైనా యాత్రికుల భారతయాత్రలుకూడా పూర్తిగా తగ్గిపోయాయి.

బౌద్ధాన్ని అధ్యయనం చెయ్యటానికి క్రీ. శ 260 లో చైనానుండి బైల్దేరిన తొట్టతొలి యాత్రికుడు చూషీ - హింగ్ అని పండితులంతా అంగీకరిస్తారు. ఒకానొక సూత్రావళి మూలప్రతిని సేకరించటం ఆయన లక్ష్యం. అది ఖోటాన్‌లోనే ఆయనకి దొరికింది. దాన్ని వెంటనే అనువాదం కోసం స్వదేశానికి పంపి తానుమాత్రం ఖోటాన్‌లో ఉండిపోయాడు. అక్కడే చనిపోయాడు కూడా. ఖోటాన్ ఇప్పుడు సింకియాంగ్ - ఉఘిర్ స్వయం పాలిత ప్రాంతంలో ఉంది. కాబట్టి, చూషీ-హింగ్ చైనానుంచి పశ్చిమాభిముఖంగా ప్రయాణం చేసిన ప్రప్రథమ యాత్రికుడేగాని భారత దేశాన్ని చేరిన యాత్రికుడు కాడు

265-289 మధ్య ఫాహూ అనే శ్రమణకుడు బౌద్ధ సూత్రాలకోసం పశ్చిమంగా ప్రయాణమై వెళ్ళాడు. ఆయన చైనాలో నివసించిన ఇండో-శిథియన్. చివరకాయన భారతదేశం చేరాడో లేదో తెలీదు

భారత దేశం చేరుకుని, మహత్తర ఫలితాలు సాధించిన ప్రప్రథమ చైనా యాత్రికుడు ఫాహియాన్. ఆయన తూర్పు జిన్ వంశ కాలం (317-420) నాటివాడు.

భారత దేశాన్ని సందర్శించిన చైనా యాత్రికుల్లో అగ్రగణ్యుడు. ఆయన యాత్ర విశేషాలు, సాధించిన విజయాలు మరుసటి అధ్యాయంలో విపులంగా యిచ్చాం

తూర్పు జిన్ వంశకాలంలో ముప్పై ఎనమండుగురు బౌద్ధ సన్యాసులు పశ్చిమం-ప్రయాణమై వెళ్ళారు. వాళ్ళలో సగం మంది పేర్లు తెలియరాకుండా పోయాయి. బృందంలో కొందరు భారత దేశం చేరలేక పోయారు; కొందరు మార్గంలో మరణించారు. మరికొందరు తిరుగు ప్రయాణంలో చనిపోయారు. ఒకరిద్దరు మాత్రం తమ లక్ష్యాన్ని సాధించి, తాము సేకరించిన గ్రంథాన్ని స్వదేశానికి చేర్చడం కోసం తిరిగి వచ్చారు. టాన్ మెంగ్ అనే సన్యాసి క్రీ. శ. 396 లో, ఫాహియాన్ కంటే నాలుగేళ్ల ముందుగా భారత దేశం బయల్దేరారు. ఆయన భారత దేశం చేరాడు. స్వదేశం తిరిగి వచ్చాడు అన్న వివరాలు తప్ప మరింకేమి తెలీదు చీమెంగ్ అనే మరొక సన్యాసి 4 మందిని వెంటబెట్టుకుని భారత దేశానికి ప్రయాణమయ్యాడు. పామీర్ పీఠభూమి చేరాక తొమ్మిది మంది తిరుగు ముఖం పట్టారు. ఒకరు మార్గంలో మరణించారు చీమెంగ్, మిగిలిన నలుగురితో కలిసి తన లక్ష్యాన్ని సాధించాడు వాళ్ళు భారత దేశం పర్యటించి పవిత్ర మత గ్రంథాల్ని సేకరించి స్వదేశానికి బయల్దేరారు. తిరుగు ప్రయాణంలో మరో ముగ్గురు మరణించారు. చివరికి చీమింగ్, టాన్ చువాన్ లు ఇద్దరు మిగిలారు. దురదృష్టవశాత్తు, చీమింగ్ రాసిన గ్రంథం కనుమరుగైపోయింది. హుయ్ జుయ్ అనే మరొక సన్యాసి భారతీయ భాషాధ్యయనం నిమిత్తం దక్షిణ భారతదేశం సందర్శించాడు. స్వదేశం తిరిగివచ్చాక కొంత అనువాద కృషి సాగించాడు.

ఫాహియాన్ సహచరులిద్దర్ని గురించి మాత్రం ప్రత్యేకంగా పేర్కొనాలి– ఒకరు - పావోయున్: గొప్ప సంస్కృత పండితుడు; బౌద్ధమత గ్రంథాలకు ఆయన చేసిన చైనా అనువాదం అత్యున్నత ప్రశంస అందుకుంది. తన ప్రయాణానుభవాలు పొందుపరుస్తూ రాసిన ఆయన యాత్రాగ్రంథము మాత్రం కనిపించకుండాపోయింది. రెండవవారు - చీ ఎన్: భారతదేశంలో ఉండి పదేళ్లు పరిశ్రమించి నేర్చుకున్నవాళ్ళ కన్నా ఆయన మూడేళ్ళలో ఇంకా ఎక్కువే నేర్చుకున్నాడు. తన అసాధారణ ప్రతిభావిశేషంతో గురువుల మన్ననల్ని, భారతీయుల ప్రశంసని చూరగొన్నాడు. స్వదేశం తిరిగి వచ్చాక, ఆయన బుద్ధభద్రుడనే భారతీయ బౌద్ధ పండితుణ్ణి చైనాకు ఆహ్వానించాడు బుద్ధభద్రుడు చైనాలో అనువాద కృషికి, బోధనకు గొప్ప సేవ చేశాడు. చీ ఎన్ తన సహచరుడైన పావోయున్‌తో కలిసి ఒక బౌద్ధమత

గ్రంథాన్ని తర్జుమా చేశాడు. తరువాత తిరిగి భారతదేశం సందర్శించాడు రెండవ తూరి భారతదేశం నుండి స్వదేశానికి తిరిగి వస్తూ కాశ్మీరులో మరణించాడు.

5, 6 శతాబ్దాల్లో, ఉత్తరాది దక్షిణాది రాజ వంశాల కాలంలో డెభ్భై నుండికి పైగా బౌద్ధ శ్రమణకులు పశ్చిమాభిముఖంగా ప్రయాణం చేశారని వినికిడి. వాళ్ళలో ఎక్కువమంది 420 478 సంవత్సరాల మధ్య భారతదేశానికి ప్రయాణ మయ్యారు 479 నుండి 589 వరకు గల మధ్య కాలంలో యాంగ్సీకి దక్షిణంగా ఉన్న ప్రాంతాల నుంచి బౌద్ధ సన్యాసులెవరూ భారతదేశానికి ప్రయాణం కట్టినట్లు ఆధారాలు లేవు. ఉత్తర ప్రాంతం నుండి మాత్రం ఇరవై నలుగురు సన్యాసులు భారత సందర్శనానికి బైల్దేరి పోయారు.

వీరికి ముందు వెళ్ళిన వాళ్ళ మాదిరిగానే, ఈ యాత్రికుల్లో కూడా అందరూ గమ్యం చేరలేక పోయారు. కొందరు మార్గంలో చనిపోయారు. చివరికి భారతదేశం చేరిన కొద్దిమంది స్వదేశానికి తిరిగివచ్చి రాసిన సమాచారం సమగ్రంగా అందుబాటు కాలేదు. కొద్దిభాగాలు మాత్రమే లభ్యమయ్యాయి. తన ప్రయాణాను భవాల్ని వర్ణిస్తూ యాత్రా గ్రంథం రచించిన వాడు ఫాయూంగ్ ఆయన మెట్ట దారిన భారతదేశం చేరి, సముద్ర మార్గాన స్వదేశం తిరిగివచ్చాడు. ఆయన ఇరవై నలుగుర్ని వెంటబెట్టుకొని వెళ్తే, తిరిగి వచ్చేటప్పటికి మొత్తం ఐదుగురు మిగిలారు. భారతదేశం చేరిన మరొక చైనా పరివ్రాజకుడు టావోఫూ. ఆయన భారతదేశంలో విస్తృతంగా పర్యటన జరిపాడు. సంస్కృతంతోపాటు, ఇతర భారతీయ భాషలు అధ్యయనం చేశాడు. దురదృష్టవశాత్తు ఆయన తన రెండవ ప్రయాణంలో కన్నుమూశాడు. బహుశా టావోఫూ సమకాలికుడని భావింపబడే ఫాషెంగ్ ముగ్గురు బౌద్ధసన్యాసుల్ని వెంటబెట్టుకుని విజయవంతగా భారత యాత్రపూర్తి చేశాడు. కాని వాళ్ళు రాసిన సమాచారం చేతికందకుండా జారిపోయింది. ఫాయూంగు, టావోఫూ, ఫాషెంగు, టావోయుంగు ప్రభృతులు రాసినవి మనకు అందుబాటై వుంటే, ఫాహియాన్ యాత్రా గ్రంథంలాగానే అవి కూడా నిసందేహంగా, మహా అమూల్యమైనవి అయ్యేవి.

ఫాయూంగు తన యాత్రా విశేషాల్లో అత్యంత ప్రమాద భూయిష్టమైన ఆ ప్రయాణాన్ని గురించి వర్ణించినట్లు మనకు తెలుసు: నిట్టంగా నిలబడ్డ ఎత్తైన రెండు కొండలమధ్య నుంచి నారి సారించి విడిచిన అమ్ములాగా దూసుకుపోయే

ప్రచండ ప్రవాహం -- దాటాలంటే తాళ్ళ వంతెన ఒక్కటే శరణ్యం. ఒకే తూరి పదిమంది కలిసి దాటటానికి సాహసించేవాళ్ళు వాళ్ళు అవతలి ఒడ్డు చేరుకుంటే, మంట వెలిగించేవాళ్ళు: పొగకనిపిస్తే ఇవతలి ఒడ్డునవున్న వాళ్ళకు గుండెలు కుదుట పడేవి. దాటవచ్చుననే ధైర్యం కలిగేది. పొగ కనిపించలేదో, ముందు వెళ్ళినవాళ్ళు నీటిపాలై పోయినట్టు లెక్క.

ఒక్కొక్కమారి కాలుపైకి కదపటానికి అంవికాని వింగినంటే నిట్టనిలువు. కొండలు అడ్డ మొస్తాయ్. పూర్వం ఆ దారంట వెళ్ళినవాళ్ళు రాతిలో రంధ్రాలు చేసి పోయారు. ఆ రంధ్రాల్లో నాలుగేసి వంపు చెక్కలు గుచ్చి వాటి సాయంతో పైకి ఎగబాకే వాళ్ళు ముందు ఎక్కేవాడు తన కింది మనిషి మీద నిలబడి చెక్క పట్టు కుంటాడు. ఆ కింది మనిషి అతని కింది మనిషి భుజాల మీద కెక్కి నిలబడతాడు. పై నుంచి కింది దాకా మనుషుల దొంతర పైకి చేరినవాడు తన కింది మనిషిని పైకి లాగుతాడు. ఒకరి తరువాత ఒకరు ఆ విధంగా శిఖరం చేరేవాళ్ళు ఫాయూంగ్ బృందంలో పాతికమంది యాత్రికులున్నారు. పైకి చేరేటప్పటికి పదముగ్గురు మిగిలారు. పన్నెండుగురు కొండచరియల్లో ప్రాణాలు విడిచారు

ఈజింగ్ భారతదేశంలో ఉండగా, చైనా విహారం అనే పేరుగల ఒక మఠాన్ని చూశాడు. ఎన్నోవందల ఏళ్ళకిందట జెక్వాన్‌నుంచి మెట్టదారిన భారత దేశానికి బైల్దేరిన ఇరవై మంది చైనా బౌద్ధ శ్రమణకుల కోసం అది నిర్మించ బడిందని ఆయనకి తెలిసింది. తరువాత వాళ్ళు భారతదేశంలో కాలం చేశారు. చరిత్రలో నమోదైన సంఖ్యను మించి ఇంకా చాలా మంది భారత దేశానికి దారి తీశారనీ, దూరాభారం నుంచి వచ్చిన ఆ యాత్రికులకు భారత ప్రజలు గొప్పగా అతిథి సేవ చేశారనీ ఈ ఐతిహ్యాన్ని బట్టి తెలుస్తుంది.

టాంగ్ వంశ కాలంలో, 7 వ శతాబ్దం లగాయతు 9వ శతాబ్దం దాకా యాభై మందికి పైగా చైనా యాత్రికులు భారతదేశం వెళ్ళినట్టు వినికిడి. ఈజింగ్ వాళ్ళ పేర్లన్నీ నమోదు చేశాడు. ఆ రోజుల్లో యాత్రికులు వేర్వేరు మార్గాల్లో వెళ్ళే వాళ్ళు: మధ్యాసియాగుండా, టిబెట్ నేపాలుగుండా దక్షిణ చైనా సముద్రాల మీదుగా ఎవరికి నచ్చిన మార్గంలో వాళ్ళు ప్రయాణం చేశారు. అనేక మంది బౌద్ధ భిక్షువులు భారత దేశం చేరకముందే జావా, సుమత్రా దీవుల్లో ఆగి బౌద్ధ ధర్మ గ్రంథాలు అధ్యయనం చేశారు. కొంతమంది ముందుకు సాగకుండా అక్కడే ఆగిపోయారు. అదీ ఒక విధంగా మంచిదే అయింది వాళ్ళలో చాలమంది భారతదేశంలోనూ, ఇండో

నేషియాలోను మరణించారు. ఇంకా అనేక మంది ప్రయాణంలో కన్నుమూశారు బహు కొద్ది మంది మాత్రమే స్వదేశం తిరిగివచ్చి బౌద్ధ ధర్మ గ్రంధాల అనువాదానికి తమ పర్యటనానుభవాల రచనకు అంకిత మయ్యారు. ట్యాంగ్ వంశ కాలంలో అతి సుప్రసిద్ధులైన యాత్రికులిద్దర్లో ఒకరు, హుయాన్‌సాంగు; రెండవవారు ఈజింగు. ఈ ఇద్దరూ మహోన్నతమైన చారిత్రక పత్రాల్ని ముందు తరాల కందించి పోయారు.

బౌద్ధం జపాన్, కొరియా దేశాలకు కూడా వ్యాప్తి చెందటంతో అనేకమంది జపాన్, కొరియా బౌద్ధ భిక్షువులు మతగ్రంధాల అధ్యయనం కోసం చైనా వచ్చారు ఆ విధంగా వచ్చిన ఎనమండుగురు భిక్షువులపేర్లు ఈజింగు తన పుస్తకంలో ఉదహరించాడు

భారతదేశాన్ని సందర్శించిన యాత్రికుల కథలో ఈజింగు టిబెట్, సింకియాంగు వాస్తవ్యులపేర్లు కూడా ప్రస్తావించాడు.

ఇండొనీషియా వెళ్ళిన కొందరు యాత్రికులు అక్కడి స్థానిక భాష కున్‌టన్ నేర్చుకున్నారు.

ఇట్లా వెళ్ళివచ్చిన యాత్రికుల్లో చాలా మంది పుస్తకాలు రాశారు. వాంగు మిన్ రాసిన పుస్తకం పోగా, ఈకుంగు రాసింది కొంత మిగిలింది. కొరియా బౌద్ధ భిక్షువు హ్యూచావో 'ఎకౌంట్ ఆఫ్ మై ట్రావెల్స్ యిన్ ఫైవ్ ఇండియన్ స్టేట్స్' (భారత దేశంలోని అయిదు రాజ్యాలలో నా పర్యటానుభవాలు) అనే పుస్తకం రాశాడు. ఒకప్పుడు పోయిందనుకున్న ఈ పుస్తకం టున్‌హువాంగు గుహల్లో దొరికిన పురాతన రాత ప్రతుల్లో దొరికింది. ఇది సంపూర్ణం కాకపోయినా, ఇందులో బహు అమూల్యమైన చారిత్రక సమాచారం ఉంది. దురదృష్టవశాత్తు, దీన్నికూడా పాల్ పెలియట్ ఓ ఫ్రెంచి సినోలజిస్టు (చైనీయుల భాష, చరిత్ర, ఆచారాలు వగైరాలకి సంబంధించిన విజ్ఞానం క్షుణ్ణంగా తెలిసినవాడు) తస్కరించుకు పోయాడు అదిప్పుడు పారిస్‌లో ఉంది.

ఈ భిక్షువులు అధికార దూతల్లోనో, వర్తకుల బిడారుల్లోనో కలిసి జట్లుజట్లుగా లేదా ఒంటరిగా ప్రయాణం చేసేవాళ్ళు. గమ్యం చేరటానికి ఏళ్ళు గడిచేవి. కొంత మంది చైనా విడిచి పెట్టాక పదేళ్ళు పరాయి సీమల్లోనే గడిపారు. ఈకుంగు లాంటి వాళ్ళు రమారమి నలభై యేళ్ళు చైనా మొహం చూసి ఎరగరు. చాంగు మిన్ అనే ఒక బౌద్ధభిక్షువు (ఇంతకు ముందు ఇదే పేరుతో ప్రస్తావింపబడ్డ చాంగు మిన్ కాదు)

సముద్ర ప్రయాణం చేస్తుండగా పెద్దతుపాను సంభవించింది. భారీ సరుకుతో ప్రయాణిస్తున్న ఆ తెరచాప ఓడ మునిగి పోబోతోంది. దాన్లో ప్రయాణం చేసే వర్తకులు యావన్మంది తల్లడిల్లి పోతూ చిన్న చిన్న పడవల మీదికి దూకేశారు. వాంగ్-మిన్ అదే ఓడలో ప్రయాణం చేస్తున్నాడు. అందర్నీ ముందు వెళ్ళనిచ్చి తను, తన శిష్యులలో ఒకరు ఆగిపోయి సముద్రంలో మునిగి పోయారు. గురువు అడుగుజాడల్లో ఆ శిష్యుడుకూడ ఆత్మ బలిదాన శక్తి ప్రదర్శించాడు.

సుంగు వంశ ప్రారంభకాలంలో, పదవ శతాబ్ద ఉత్తరార్ధములో చైనా రాజాస్థానం అనేకమంది బౌద్ధభిక్షువుల్ని బౌద్ధాధ్యయనం కోసం భారతదేశానికి పంపింది. చారిత్రక ఆధారాన్ని బట్టి 964 లో 300 మంది, 966 లో 157 గురు భారతదేశానికి ప్రయాణమై వెళ్లారు అయితే, వాళ్లు సాధించిన ఘనకార్యాలంటూ యేమీలేవు. స్వదేశం తిరిగి వచ్చాక, వాళ్ళలో కొందరికి ఆస్థాన మర్యాదలు జరిగాయి. చీయే అనే భిక్షువు రాసిన రాతల్నిబట్టి ఆయన పడమటి పెట్ట దారిన భారతదేశంచేరుకుని, తిరుగు ప్రయాణంలో నేపాల్, టిబెట్టులగుండా స్వదేశం చేరినట్లు తెలుస్తుంది.

ఉత్తర భారతంలో బుద్ధగయలో అయిదు చైనా శిలాశాసనాలు దొరికాయి. సుంగ్‌వంశారంభ కాలంలో ఒక బౌద్ధ భిక్షువుల బృందం అయిదుసార్లు భారతదేశాన్ని సందర్శించినట్లు, అక్కడ ఒక స్థూపాన్ని నిర్మించినట్లు ఆ శాసనాల్లో చెక్కబడివుంది. ఆ బౌద్ధభిక్షువుల పేర్లు : చీయీ, యున్‌షూ, ఈచింగు, షావోపిన్, హువావెన్, ఇంకా ఇతర్లు. ఈ శిలాశాసనాలు ఇప్పటికీ భారతదేశంలో భద్రంగా ఉన్నాయి. ఈ శిలాశాసనాల్లో కట్టకడపటి దాన్ని హువా వెన్ 1033 లో చెక్కాడు. ఒక చైనా చారిత్రక కథనం ప్రకారము, హువావెన్ 1039 లో ఆఖరుసారిగా స్వదేశము తిరిగి వచ్చాడు భారతదేశంలోని చైనా బౌద్ధ భిక్షువుల అంతిమ చారిత్రకాధారం ఇదే.

టిబెటన్ బౌద్ధ భిక్షువులు ఆ తరువాత కూడా భారతదేశానికి యాత్రలు చేశారు. టాంగ్‌వంశము రాజ్యానికి వచ్చిన మొదట్లో అంటే 7వ శతాబ్దంలో టిబెట్‌రాజు ఏడుగురు బౌద్ధభిక్షువుల్ని సంస్కృతం, బౌద్ధం అధ్యయనం చేసిరమ్మని భారతదేశానికి పంపాడు. ఏడేళ్ళ తరువాత, వాళ్ళు సంస్కృత ప్రాతిపదిక మీద టిబెటన్ లిపిని సృష్టించి, బౌద్ధ ధర్మ గ్రంధాల్ని టిబెటన్ భాషలోకి అనువదించటం మొదలుపెట్టారు. ఆ తరువాత, భారత నేపాల్ బౌద్ధ పండితుల్ని టిబెట్‌కు ఆహ్వానించి తీసుకురావటానికి టిబెట్‌రాజు అనేకమంది భిక్షువుల్ని పంపాడు. 9వ శతాబ్దము నాటికిగాని భారత-

టిబెట్ పండితులు సంయుక్తంగా శ్రమించి, బౌద్ధ సూత్రాలను టిబెటన్ భాషలోకి క్రమబద్ధంగా తర్జుమాచేయటం పూర్తి కాలేదు. 11 వ శతాబ్దము మొదట్లో, ఇంకా అనేకమంది టిబెటన్లు భారతీయ పండితుల్ని మళ్ళీ ఆహ్వానించి రావటానికి తరలి వెళ్ళారు 12 వ శతాబ్దము తరువాత, భారతదేశంలో బౌద్ధం దాదాపు మరణించింది అయితే, పవిత్ర బౌద్ధవశేషాల్ని పూజించి రావటానికి ఆ తరువాత కూడా అనేకమంది టిబెటన్లు భారతదేశాన్ని సందర్శించి ఉండవచ్చు. అంతేకాని, బౌద్ధ ధర్మగ్రంథాల్ని అధ్యయనము చెయ్యటానికిగాని, బౌద్ధ గురువుల్ని తిరిగి ఆహ్వానించటానికిగాని వాళ్ల భారతదేశం వెళ్లలేదు. బౌద్ధం పుట్టిన దేశంలోనే అది క్షీణించిపోయాక అనేకమంది భారతీయ బౌద్ధులు టిబెట్ వెళ్ళి స్థిరపడిపోయారు. టిబెటన్ ప్రజలు వాళ్ళని విందు మనస్సుతో ఆదరించారు చైనా భారత ప్రజల స్నేహానికి ఇది మరొక నిదర్శనం.

3వ శతాబ్దం మొదలుకొని 12వ శతాబ్దం దాకా సాగిన యీ వెయ్యి సంవత్సరాల సుదీర్ఘ కాలంలో ఎడతెగకుండా పారే ఏరులాగా యాత్రికబృందాలు చైనానుంచి భారతదేశానికి కష్టసాధ్యమైన దీర్ఘ, నిష్ఠుర ప్రయాణానికి తెగించాయి. వాళ్ళలక్ష్యం లాభాలు లాగుదామని కాదు; కీర్తి గడిద్దామని కాదు; దురాక్రమణయుద్ధం అంతకన్నా కాదు. జ్ఞానతృష్ణ, బౌద్ధమత వ్యాప్తి వాళ్ళకి ప్రేరణలు. ఇటువంటి ఉదాహరణ యావత్ ప్రపంచ చరిత్రలో మరెక్కడా కనిపించదు. ఈ అసాధారణ చారిత్రక పరిస్థితులు చైనా - భారత ప్రజలమధ్య స్నేహబంధానికి, మనపూర్వుల ఉన్నత గుణగణాలకు విశిష్ట సాక్ష్యం.

)o(

VI. ఫాహియాన్, హుయాన్ సాంగ్, ఈజింగ్

భారతదేశాన్ని సందర్శించిన చైనా యాత్రికులందర్లో ఫాహియాన్, హుయాన్ సాంగ్, ఈజింగ్‌లు అత్యంత ప్రముఖులు.

మొదట ఫాహియాన్ గురించి ప్రస్తావిస్తాను.

షుమారు 413 లో ఓ తెరచాప ఓడ సింహళాన్ని వదిలి తూర్పు ముఖంగా హిందూ మహాసముద్ర జలాల్లో ముందుకు కదిలింది రెండురోజులు ప్రయాణంచేశాక

సముద్రంలో పెనుతుఫాను చెలరేగింది. ఓడకి చిల్లిపడింది. ఓడలో ప్రయాణీకులంతా తెడ్లతో నడిపే పడవలోకి దూకేస్తున్నారు. క్షణాల్లో పడవ నిండిపోడంతో, అందులో ఎక్కిన వాళ్లు దాన్ని ఓడకి జతచేసి కట్టినమోకుని తెగ్గొట్టేశారు. ఓడలో మిగిలిపోయిన వర్తకులు ఓడ బరువును తగ్గించటానికి తమ సరుకు మొత్తాన్ని సముద్రం పాల్జేయక తప్పలేదు. ఆ సమయంలో వాళ్ళతోపాటు ఓ చైనా బౌద్ధ భిక్షువు ప్రయాణం చేస్తున్నాడు. ఆయనా తన సామానులు సముద్రంలోకి విసిరేశాడు బట్ట చుట్టి బహు జాగ్రత్తగా చేతులో పొదివి పట్టుకున్న మూటని మాత్రం ససేమిరా సముద్రంలో పారెయ్యనన్నాడు. 13 రోజుల తరవాత తుఫాను ఉపశమించాక ఆ ఓడ ఓ దీవి చేరింది. ఆ భిక్షువు చేతుల్లోని మూట అట్లాగే ఉంది.

ఆ భిక్షువు ఫాహియాన్; ఆయన చేతుల్లోని మూట భారత, సింహళదేశాల్లో ఆయన సేకరించి, ప్రాణప్రదంగా కాపాడుకుంటూ వస్తున్న బౌద్ధ రచనలు.

ఆ దీవిలో ఓడ మరమ్మతులు పూర్తిచేసుకుని మళ్లీ తన గమ్యం దిశగా ముందుకు సాగింది. ఆ సముద్ర యానాన్ని ఫాహియాన్ ఇలా వర్ణించాడు.

సముద్ర జలాలమీద ఓడదొంగలపీడ ఉధృంతగా ఉంది. వాళ్ళ కంటపడిన వాళ్ళు బ్రతికిబైట పడ్డంకల్ల. ఎటుచూసినా అనంతంగా వ్యాపించిన మహాసముద్రం: తూర్పు, పడమరలు తెలియవు. సూర్యచంద్రులకేసి, చుక్కలకేసి చూసి నావికులు దిక్కులు గుర్తుపట్టవలసిందే. మబ్బుపట్టిన నాడు లేదా వానకురిసేరోజు ఓడ గాలివాలులో కొట్టుకుపోతూవుంటుంది. చీకటి రాత్రుల్లో మంటల్లా మెరుస్తూ ఒక దానితో ఒకటి ఢీకొనే ఉత్తుంగతరంగపంక్తులు, ఆ తరంగాలతోపాటు పైకి తేలే రాకాసి తాబేళ్ళు,భయానక సముద్ర జంతువులు, ఇంకా తదితర విభ్రాంతికర దృశ్యాలు తప్ప మరేమి కానరావు. నివ్వెరపోయిన నావికులకు తాము ఎటుపోతున్నామో తెలీదు. లంగరు దించటానికి లోతందని మహాసముద్రమాయె! మబ్బులు చెదిరిపోయి మళ్ళీ ఆకాశం నిర్మలమైతేనే, వాళ్ళకి దిక్కులుతెలిసేవి: ఓడని సరైన మార్గంలో మళ్ళించేవాళ్ళు . తెరచాప దించారో, వాళ్ళు దారితప్పి పోయేవాళ్ళే!

ఈ విధంగా తొంభై రోజులపాటు ప్రయాణం సాగింది. అప్పుడగపడింది భూమి. అదొక ద్వీపం. దాన్ని యవద్వీపం అన్నాడు ఫాహియాన్. అదిజావాయో, సుమత్రాయో కావచ్చు.

ఫాహియాన్ అక్కడ అయిదు మాసాలు గడిపి, కాంటన్ వెళ్ళే ఓ పెద్ద

వర్తక ఓడ ఎక్కాడు. అందులో దాదాపు రెండువందల మంది ప్రయాణీకులున్నారు. యాభై రోజులకు సరిపడా తినుబండారాలు సిద్ధంచేసుకుని, ఈశాన్యంగా కాంటన్ వేపు ఓడ కదిలింది. ఫాహియాన్‌కు స్వదేశం దగ్గర పడింది.

కాని ఆయన కష్టాలింకా కడతేరలేదు. ఆ ఓడకూడా తుఫానులో చిక్కుకు పోయింది. ఓడలో బౌద్ధుని ఉనికి భగవంతునికి ఆగ్రహం తెప్పించిందని వర్తకులకు దురభిప్రాయం కలిగి, ఫాహియాన్‌ని మధ్యలో వదిలేసి ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు. అదృష్టవశాత్తు, ఫాహియాన్ ప్రయాణస్వేచ్ఛా పత్రం చూసిన ఒక పెద్దమనిషి వర్తకుల నిర్ణయాన్ని తీవ్రంగా ప్రతిఘటించాడు " ఈ భిక్షువుని ఒడ్డున వొదిలెయ్యాలని మీరనుకుంటే, నన్ను కూడా దింపేసెయ్యండి లేదా మొదట నన్ను చంపేసెయ్యండి. ఏదో ఒక దీవిలో యీయన్ని వొదిలేసి పోతారా, మనం చైనా చేరాక నేను తప్పకుండా చక్రవర్తికి ఫిర్యాదు చేస్తాను" అని ఆ పెద్దమనిషి బెదిరించాడు. ఆ విధంగా ఫాహియాన్ ప్రమాదం తప్పించుకున్నాడు కాని, డెభ్భై రోజులకు పైగా ఆ పాడు వాతావరణం విడువకుండా పట్టుకుంది. తామెక్కడున్నామో వాళ్ళకి అంతుబట్టలేదు. తెచ్చుకున్న తినుబండారాలు, నీళ్ళు నిండుకోబోతున్నాయ్. సముద్రపు నీటితో వంటచేసుకోవాల్సి వచ్చింది "సాధారణంగా, ఈ ప్రయాణం యాభై రోజుల కంటే ఎక్కువ పట్టదు. ఆ గడువుమించి చాలా రోజులు బట్టి ప్రయాణం చేస్తున్నాం. మనం తప్పకుండా దారితప్పివుండాలి" అన్నారు నావికులు. ఓడని వాయువ్యానికి మళ్ళించారు పన్నెండు రోజులు గడిచాక, భూమి కంట బడింది. అది చైనా భూ భాగమని వాళ్ళకి తెలుసు. కాని అది ఏదయిందీ కచ్చితంగా వాళ్ళకి తెలీదు. ఒక చిన్న పడవ మీద ఒడ్డు చేరారు. దుబాసీగా ఫాహియాన్‌ని వెంటతీసుకెళ్ళారు. అదృష్టవశాత్తు ఇద్దరు వేటగాళ్ళు తారసిల్లారు. అది షాంటింగ్ ద్వీపకల్పమని వాళ్ళు చెప్పారు.

సియాన్ నుంచి ఫాహియాన్ బయల్దేరి అప్పటికి పదిహేను సంవత్సరాలు గడిచాయి.

భారత దేశం చేరటానికి ఆరేళ్ళు పట్టింది. మరో ఆరేళ్ళు ఆయన భారత దేశంలో గడిపాడు. తిరుగు ప్రయాణం మూడేళ్ళు పట్టింది.

ఆయన 399 లో చైనా విడిచిపెట్టాడు; 414 లో స్వదేశం లో తిరిగి అడుగు పెట్టాడు. జిన్‌వంశం ముగిసిన సంవత్సరం అది.

ఆయన మొత్తం ముప్పై రాజ్యాలు పర్యటించారు. సియాన్ నుంచి ఇండియాకు వెళ్ళే దారిన బైల్దేరాడు. సముద్ర మార్గాన షాంటింగ్ తిరిగి వచ్చాడు. అంటే ఆయన ఒక పూర్తి వృత్తం చుట్టి వచ్చాడు.

అంతటి విడివిగల ప్రయాణం ఆ రోజుల్లో ఒక మహాద్భుతం. ఆయన సాహస కృత్యాల్ని గురించి అనేకులు ప్రశ్నలు గుప్పించారు. ఆయనకి తన అనుభవాల్ని ఇతర్లతో పంచుకోవాలని ఉంది కాబట్టి 'ఎ రికార్డ్ ఆఫ్ బుద్ధిస్ట్ కంట్రీస్' (బౌద్ధ దేశాల గురించి ఒక నివేదిక) అనే పుస్తకం రాశాడు.

ఈ పుస్తకానికి గొప్ప చారిత్రక విలువ ఉంది. ఇది అనేక భాషల్లోకి అనువదింపబడింది. 6వ శతాబ్దారంభంలో ఆశియా ఖండ పరిస్థితుల్ని, ఆ నాటి రవాణా మార్గాల చరిత్రని తెలుసుకోగోరిన దేశ దేశాల పండితులు దాన్ని అధ్యయనం చేశారు.

ఫాహియాన్ నలుగురు సహచరుల్తో సియాన్ నుంచి బైల్దేరాడు. కాన్సూ రాష్ట్రంలో మరో నలుగురు కలిశారు. మొత్తం తొమ్మండుగురితో ప్రయాణం కొనసాగింది. ఈ తొమ్మండుగురిలో ఫాహియాన్, చీఎన్, పావోయున్‌లు మాత్రమే చైనా తిరిగి వచ్చారు. మిగతా అరుగురు మధ్యలోనే తిరిగి వెళ్ళి పుండాలి లేదా చైనాలో మరణించి వుండాలి.

ఫాహియాన్ తన సహచరుల్తో టున్‌హువాంగ్ దాటి పడమటి దిక్కుగా నడిచి ఒక ఎడారికి అడ్డం పడ్డాడు. పక్షులెగరని, మృగాలు సంచరించని విస్తృతమైన ఎడారి అది. కనుచూపు మేరదాకా ఎక్కడా రహదారి కనిపించలేదు. నడచిన దారంట తెల్లటి ఎముకలు పడున్నాయి.

ఆ కాలంలో, 'పశ్చిమ ప్రాంతాల్లో' నివసించిన ప్రజల్లో ఎక్కువ మంది బౌద్ధ మతాన్ని స్వీకరించారు (శాఖలు వేరైనా). ఆ వివిధ దేశాల్లో మాట్లాడే భాషలు వేరయినా, బౌద్ధ భిక్షువులందరికి సంస్కృతం చదవటం, రాయటం, మాట్లాట్టం తెలుసు. ఆ ప్రాంతాలన్నీ ఇప్పుడు సింకియాంగ్ లో ఉన్నాయి.

ఫాహియాన్, ఆయన అనుచరులు రాతిలో చెక్కిన ఏడువందల అడుగుల నిట్ట నిలువు మెట్లవరుస ఎక్కి, తాళ్ళవంతెన మీద సింధు నదిని దాటగానే ఆ నాటి భారత సరిహద్దులోకి ప్రవేశించారు.

భారత దేశంలో ఫాహియాన్ బుద్ధుని స్మారక చిహ్నాలు గల పవిత్ర స్థలాలన్నీ సందర్శించాడు. భారత దేశంలో ఆ నాటి రాజ్యాల పేర్లను, భౌగోళిక స్వరూపాన్ని నమోదు చేశాడు ఉత్తర హిందుస్థానంలోని ప్రధాన మైదాన ప్రాంతాన్ని ఆ నాడు మధ్య రాజ్యం అనే వాళ్ళట. ఫాహియాన్ కథనాన్ని బట్టి, వాతావరణం సమశీతోష్ణంగా ఉండేది. మంచుగాని, పిండి మంచుగాని పడేది కాదు ప్రజలు సిరిసంపదల్లో తులతూగారు. రాజుగారి భూముల్ని సాగుచేసు కున్నప్పుడు మాత్రమే భూమిశిస్తు చెల్లించాల్సి ఉండేది. బౌద్ధ భిక్షువులంటే గొప్ప గౌరవ భావం ఉండేది. చండాలురని వ్యవహరింపబడే జనాన్ని ఊరిబైట కడగా ఉంచేవాళ్ళు.

ఫాహియాన్ విపుల వర్ణనలు ప్రాచీన హిందూ సమాజాన్ని కళ్ళకు కడతాయి.

ఒక దేవాలయంలో భారతీయ పూజార్లు ఫాహియాన్‌ని ఆరాధనా భావంతో ముగ్ధులై పోయి చూశారట. చైనా బౌద్ధ భిక్షువుని చూడ్డం తమ కదే మొదట సారని చెప్పారట

ఫాహియాన్ భారత సందర్శనం మామూలు తీర్థయాత్ర కాదు ఆయన దృష్టిలో, లోగడ చైనాకు తెచ్చిన బౌద్ధ ధర్మ సూత్రాల్లో విహార క్రమ శిక్షణకు సంబంధించిన సమాచారం లేదు. అంచేత, ఆయన ప్రత్యేకంగా దానికి సంబంధించిన పుస్తకాలు సేకరించుకు పోయి, చైనా విహారాలకు పనికి వచ్చేటట్లు వాటిని చైనా భాషలోకి అనువదించటం ఆయన ఆశయం. ఉత్తర హిందూస్థానంలో ఎన్ని చోట్లు తిరిగినా, ఆయనకు కావలసింది దొరకలేదు. అసలు విషయమేమంటే, మతానికి సంబంధించిన ముఖ్య సూత్రాల్నిగాని, నియమాల్ని గాని గ్రంథస్థం చెయ్యటం భారతీయ సంప్రదాయంలో లేదు. ముఖతః గురువు నుంచి శిష్యులకు, ప్రశిష్యులకు అవి హృదయగత మవుతాయి. మధ్యభారతంలో అడుగు పెట్టాక గాని ఆయనకు కావలసిన సమాచారం దొరకలేదు. అక్కడాయన మూడు సంవత్సరాలుండి పోయి, బౌద్ధ గ్రంథాల్ని అధ్యయనంచేసి, అవసరమైన సమాచారం రాసుకున్నాడు. ఆయన అనుచరుల్లో ఒకరు భారతదేశంలోనే నిలిచిపోయాడు. చైనా తిరిగి వెళ్ళనేలేదు. ఫాహియాన్ ఇటువంటి సుదీర్ఘ, సంక్లిష్ట ప్రయాణానికి సిద్ధపడింది తనకోసంకాదు; తన దేశస్థుల ప్రయోజనంకోసం. కాబట్టి ఆయన ఒక్కడే సముద్రమార్గాన స్వదేశానికి ప్రయాణ మయ్యాడు.

భారతదేశంనుంచి ఓ వర్తక నౌకలో సింహళ ద్వీపం చేరాడు. అక్కడ మరో

రెండేళ్లు గడిపి, ఇంకా మరెన్నో బౌద్ధసూత్రాలను ఎత్తి రాసుకున్నాడు ఆయన అక్కడ ఉన్నప్పుడు, ఒక వర్తకుడు చైనాలో తయారైన తెల్లటి సిల్కు వీవనని బౌద్ధ చైత్యంలో కానుకగా సమర్పించటము చూశాడు. చైనా - సింహళాల మధ్య అనాడు సముద్రాంతర వాణిజ్యం జరిగే దనటానికి ఇది నిదర్శనం.

చైనా తిరిగి వచ్చాక, ఫాహియాన్ తన వెంట తెచ్చుకున్న పుస్తకాల్ని అనువదించటానికి పూనుకున్నాడు. ఒక భారతీయ బౌద్ధ భిక్షువు సహాయంతో ఆయన 'మహా సాంఘిక వినయ' అనే గ్రంధాన్ని అనువదించాడు. అందులో విహార క్రమ శిక్షణకు సంబంధించిన నియమావళి మాత్రమే కాకుండా, సాహిత్య విలువలు కలిగిన కథలు, గాథలు ఎన్నో ఉన్నాయి.

ఫాహియాన్ రాసిన పుస్తకం చివర్లో మరో బౌద్ధభిక్షువు ఆయన లక్ష్యశుద్ధిని, దృఢ దీక్షని, కష్ట సహిష్ణుతని, నిశ్చల మనస్కతని ప్రశంసిస్తూ ఒక భాగం చేర్చాడు.

టాంగ్ వంశకాలంలో ఫాహియాన్ తరువాత వచ్చినవాడు హుయాన్ సాంగ్. ఫాహియాన్ కంటేకూడా ఈయన సాధించింది అనన్యం.

హుయాన్‌సాంగ్‌ని భారతయాత్రకు ప్రేరేపించిన లక్ష్యాలు ఫాహియాన్, చీ ఎన్‌ల లక్ష్యాలకు భిన్నమైనవి. ఫాహియాన్ విహారనియమావళి గురించి భారత దేశం వెళ్ళాడు చీ ఎన్ బౌద్ధాధ్యయనం కోసం భారతీయ గురువైన బుద్ధభద్రుణ్ని వెంటబెట్టుకొని వాయువ్య భారతదేశం వెళ్ళాడు హుయాన్‌సాంగ్ చైనాలో బౌద్ధ సిద్ధాంతాల్ని అధ్యయనం చేస్తున్నప్పుడు కొన్ని ప్రశ్నలు మనస్సుకి తట్టాయి. వాటికి సంపూర్ణ వివరణ కావలసివచ్చింది. అంచేత, ఆయన బౌద్ధ తత్వశాస్త్రాధ్యయనం కోసం భారతదేశం వెళ్ళాడు. ఫాహియాన్ కాలంలో అంటే 5వ శతాబ్ది ఆరంభంలో చైనాలో అప్పటికింకా బౌద్ధం అత్యున్నతంగా అభివృద్ధి చెందలేదు. అయితే, 7వ శతాబ్దంనాటికి అనేక బౌద్ధధర్మ గ్రంధాలు చైనా భాషలోకి తర్జుమా అయ్యాయి. అప్పుడు బౌద్ధ వర్గాల్లో ఉదయించిన ప్రశ్నలు సిద్ధాంత పరమైనవి హుయాన్ సాంగ్‌కు ముందు చైనీయులు, భారతీయులు కలిసి సంయుక్తంగా అనువాదాలు పూర్తిచేశారు. రెండు భాషల్లోను పాండిత్యము తత్వశాస్త్రములో పరిపూర్ణ వైదుష్యం ఉన్నవాళ్లు దాదాపులేరు. అంచేత చాలాపుస్తకాలు చైనాభాషలోకి తర్జుమా అయినప్పటికీ, విచార క్రమబద్ధమైన సిద్ధాంతాల మీద ఆధారపడి, కచ్చితమైన విశ్లేషణకు తట్టుకుని నిలబడగలిగిన లేదా స్పష్టమైన వివరణకు చాలిన అనువాదాలుకావవి.

ఆ పరిస్థితుల్లో ఆయన చైనానుంచి కదిలాడు. తనకాలపు నూతన అవసరాల్ని తీర్చ టానికి పూనుకున్న ఉజ్వల పండితుడాయన. 15 సంవత్సరాలపాటు భారతదేశంలో ఉండి ఆయన సంపాదించిన పాండిత్యం నభూతో, నభవిష్యతి. (గతంలోలేదు, భవిష్యత్తులోలేదు.)

ఆయన ఒక్క బౌద్ధానికి చేసిన సేవమాత్రమే కాదు గుర్తుంచుకోవలసింది. ఆయనరాసిన "రికార్డ్స్ అఫ్ వెస్టర్న్ కంట్రీస్ ఇన్ ది గ్రేట్ టాంగ్ డైనాస్టీ" (టాంగ్ వంశకాలంలో తూర్పుదేశాల చరిత్ర) చాలాముఖ్యమైన గ్రంథం.

ఈ నాటి సింకియాంగ్, సోవియట్ మధ్యాసియా రిపబ్లిక్లు, అఫ్ఘనిస్థాన్, భారతదేశం, శ్రీలంక వగైరా 138 రాజ్యాలలో ఆనాడు నెలకొన్న పరిస్థితుల్ని ఈ పుస్తకం వర్ణించింది. ఆయన దాదాపు ఆసేతు హిమాచలం పర్యటించాడు ఆనాడు భారతదేశంలో తామర తంపరగా అల్లుకున్న వివిధానేక రాజ్యాలలో తను కన్నది వివరంగా అక్షరరూపంలో పెట్టాడు. అంతేకాదు: తను స్వయంగా వెళ్ళి చూడని రాజ్యాల సమాచారం కూడా పోగుజేసి తన పుస్తకంలోకి ఎక్కించాడు. ఎక్కడా మచ్చుకైనా మాటపొరపాటు దొర్లని అతి విస్పష్టమైన సమాచారం అది. వివిధ స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నదీ, వివిధ రాజ్యాల ఎల్లలతో సహా అక్కడ ఏ ప్రయాణ సౌకర్యాలున్నదీ ఆయన వివరంగా రాశాడు. ఆనాడు విలసిల్లిన నగరాలు, వాటి విస్తీర్ణం, జనాభా విపులంగా వర్ణించాడు. ఆఖరికి - ఏ స్థూపం ఎంత ఎత్తుందో, ఏ విహారంలో ఎందరు బౌద్ధ భిక్షువులున్నారో వగైరా వివరాలు సైతం ఆయన పొందుపర్చాడు. స్థానిక ఆచార వ్యవహారాలు, పురాతన స్మారకచిహ్నాలు చారిత్రక పురుషులు, కథలు, గాథలు సమస్తం ఆయన వర్ణించాడు భారత చారిత్రక వస్తాలు, నేటి తవ్వకాల్లో బయల్పడిన చారిత్రక విశేషాలు హుయాన్‌సాంగు గ్రంథంలోని వాస్తవాల్ని ధ్రువపరుస్తున్నాయ్. ఆ గ్రంథంలోని విస్పష్ట ప్రమాణాలు, అమూల్య సమాచారం, విస్పష్ట వర్ణనల పుణ్యమా అని అది భారత, మధ్యాసియా ప్రాచీన చరిత్రాధ్యయనానికి తప్పని సరి అయిన ఆధార గ్రంథంగా నిలుస్తుంది. సోవియట్ మధ్యాసియాలో ఒకప్పుడు పురాతత్వ శాస్త్రజ్ఞులు హుయాన్‌సాంగు నిర్దేశించిన గుర్తులమీద ఆధారపడి తవ్వకాలు జరిపించారు.

1300 సంవత్సరాలనాడు రాయబడ్డ ఈ గ్రంథం అనేక భాషల్లోకి అనువదింప బడి ప్రపంచ ప్రసిద్ధమైంది. హుయాన్‌సాంగ్ విశ్వవిఖ్యాతుడయ్యాడు ముఖ్యంగా

భారతదేశంలో విద్యావంతుడైన ప్రతివ్యక్తికీ ఈ ప్రాచీన చైనా పండితుణ్ణి గూర్చి తెలుసు.

హుయాన్ సాంగు గొప్ప చరిత్రకారుడే కాదు, తాత్వికుడు కూడా.

భారతదేశంలో ఆయన అత్యంత సంక్లిష్టము సమగ్రము అయిన భారతీయ తత్వశాస్త్ర సాగరాన్ని పఠించాడు. దానిమీద అధికారం సంపాయించాలంటే వివిధ బౌద్ధశాఖల సకలప్రాచీన తత్వ విచార సంప్రదాయాల అవగాహన ఉండాలి. ఈ రంగంలో హుయాన్‌సాంగ్‌కుగల విస్తృత పరిజ్ఞానంవల్ల, మౌలిక రచనల వల్ల భారత దేశంలో మన్నలు పొందాడు. చైనా తిరిగి వచ్చాక ఆయన ఫాహియాంగు అనే నూతన తత్వ విచార సంప్రదాయాన్ని స్థాపించాడు స్వయంగా తత్వశాస్త్ర రచన లేమీ చెయ్యలేదు. భారతదేశంలో ఉండగా సంస్కృతంలో రాసిన సిద్ధాంత గ్రంథం ఎన్నడో మటుమాయమైంది. అంతా పోగా, "మనోతార్కిక విశ్లేషణ' అనే ఆ పుస్తకం శీర్షిక ఒక్కటి మాత్రం మిగిలింది. ఇక రాగా పోగా, "ఎ ట్రైజ్ ఆన్ ద ఎయిట్ కైండ్స్ ఆఫ్ కాన్‌షస్‌నెస్" (అష్ట విధ చైతన్య సిద్ధాంత సారం) అనే చిన్న వ్యాసం మాత్రం దొరికింది.

అనువాదకుడుగా హుయాన్‌సాంగు గొప్ప నూతన రీతి కర్తకూడా తను తర్జుమా చేసిన మూలగ్రంథాలను ఆయన అతి జాగ్రత్తగా అధ్యయనం చేశాడు. అనువాదం చెయ్యటానికి పాటించవలసిన సాధారణ సూత్రాలను ఆయన నిర్దేశించాడు ఈ సందర్భంలో ఆయన స్వయంగా కఠిన నియమావళిని పాటించి, మూల గ్రంథానికి సంబంధించి క్రమబద్ధంగా పరిశోధనలు చేసుకుపోయాడు. ఆయన చేసిన అనువాదాల్లో ఒకటి, పదిరకాల అనువాదపాఠాన్ని ఒండొంటితో సరిచూశాకనే తయారయింది. పూర్వం అసమగ్రంగా అనువదించబడ్డ గ్రంథాలకు ఆయన నూతన అనువాదాలు రూపొందించాడు. అనేక ప్రత్యేక బౌద్ధ పారిభాషిక పదాలకు ఆయన నూతన చైనా పదజాలాన్ని సృష్టించాడు. "ఇండియా"కు "ఇన్-దూ" అనే చైనా పదం వాడుకలోకి రావటానికి కొంతవరకు శాశ్వతముగా ఆయనకు బాధ్యత ఉంది. ఆయన తన అనువాద కృషిని శాస్త్రీయ పద్ధతిలో చేశాడు. ఆయన కింద పనిచేసిన అనువాదకులు ఒక లక్ష్యసిద్ధి కోసం ఏర్పడ్డ జట్టులాగా కలిసికట్టుగా, ఒక నిర్దిష్ట క్రమపద్ధతిలో కృషి సాగించారు. పదేపదే చర్చించుకున్నాక, సరిచూసుకున్నాక, తర్జుమా మూల పాఠానికి అనుగుణ్యంగా ఉన్నాక, భాష ధారాళంగా, తేటతెల్లంగా ఉందని నిర్ణయమయ్యాక అనువాదం ఆమోదింపబడేది.

హుయూన్‌సాంగ్ ఈ విధంగా 20 సంవత్సరాలు కృషి చేశాడు, ఆయన అనువదించిన గ్రంధాల సంఖ్య వింటే మనం విస్వెర పోతాం. భారతదేశం నుంచి ఆయన దాదాపు 650 రాత ప్రతులు తెచ్చారు. వాటిల్లో ఆయన స్వయంగా 75 గ్రంధాలు లేదా, 335 సంపుటాలు అనువాదం చేశాడు. ఆ మూలగ్రంధాలు ఎంత దురవగాహనమైనవో, దుర్లభమైనవో ఆయన అనువాద పద్ధతి ఎంతశ్రమతో కూడుకున్నదో, ఆయన భాషాంతరీకరణం తను స్వయంగా విధించుకున్న ఉన్నత ప్రమాణాలకు అనుగుణంగా ఎంత మహోదాత్తంగా వచ్చిందో మనం ఒక్కసారి ఆలోచిస్తే ఆయన అద్భుత పరిశ్రమ మనకళ్ళకు కడుతుంది. దాదాపు అన్నీ పూర్తయి, కట్టకడపటి మహాగ్రంధాన్ని తర్జుమాచేస్తున్న దశలో ఆయన స్నేహితులు ఆయన ఆరోగ్యాన్ని గురించి కలవర పడ్డారు. ఆయన ఆ గ్రంధాన్ని పూర్తిచెయ్యలేదేమోనని భయపడ్డారు. కాని ఆయన ఇవేవీ లెక్క చెయ్యకుండా తన కర్తవ్యం పూర్తయ్యేదాకా స్థిరంగా, శాంతంగా శ్రమించాడు. అదే 600 సంపుటాల "మహాప్రజ్ఞా పారమిత సూత్ర" బృహద్గ్రంధం.

హుయూన్‌సాంగు 664లో కన్నుమూశాడు. అప్పటి కాయనకు అరవయ్యేళ్ళు దాటాయి. ఆయన యావజ్జీవితం విరామ మెరుగని పరిశ్రమ.

ఆయన అత్యంత ముఖ్యమైన టావోయిస్టు * ప్రాచీన గ్రంధం" ద వే అండ్ ఇట్స్ పవర్" సంస్కృతంలోకి అనువదించాడు. అనువాదం పూర్తయ్యాక అందులో రేకెత్తిన ప్రశ్నల్ని గురించి టావోయిస్టులతో చర్చించాడు. చైనా తత్వశాస్త్రాన్ని భారతదేశానికి పరిచయం చెయ్యాలనే సంకల్పంతో చైనా చక్రవర్తి ఆ గ్రంధాన్ని సంస్కృతంలోకి అనువదించమని ఆదేశించడాన్ని బట్టి, సంస్కృతానువాదం భారతదేశం వెళ్ళివుండవచ్చు. సంస్కృతంలోకి అనువదింపబడ్డ మొట్ట మొదటి చైనా తత్వ విచార గ్రంధం ఇదే. దురదృష్టవశాత్తు ఈ సంస్కృతానువాదంగాని, దీనికి సంబంధించిన సమాచారంగాని ఇండియాలోను, చైనాలోను కనిపించకుండా పోయింది. ఆయన అనువాదం చేశాడన్న యదార్థం ఒక్కటే తప్ప మరేమీ మనకు మిగల్లేదు.

హుయూన్‌సాంగు భారతదేశంలో ఉన్నప్పుడు లెక్కలేనంత మంది భారతీయ పండితుల్తో చర్చా సంవాదాలు జరిపాడు. చైనా తత్వశాస్త్రంలో, సాహిత్యంలో, చరిత్రలో మంచి పునాది ఉన్నవాడు కనుక ఆయన తప్పకుండా ఈ విషయాల్ని

---

* క్రీ. పూ. 6వ శతాబ్దంలో చైనా తత్వవేత్త లావో-జీ (Lao-tsze) మతసిద్ధాంతం

తన సోదర భారతీయ పండితులకు పరిచయం చేసివుండాలి. భారతీయ విద్వత్ ప్ర సంలో చైనా ప్రభావ ఛ్చాయలు కొద్దిగా కనిపిస్తాయని కొందరు మహాపండితుల నమ్మిక. ఇదేగనుక నిజమైతే, హుయాన్‌సాంగు ఈ భావ ప్రసార కార్యక్రమంలో సస్పందేహంగా తనవంతు కర్తవ్యాన్ని నెరవేర్చి ఉండాలి.

హుయాన్‌సాంగు అంటే చైనా అంతటా తెలుసు. పండితుడుగా ఆయన చేసిన కృషిని బట్టి కాదు; ఆయన అనన్యమైన సాహస కార్యాల్ని బట్టి ఆయన చిరపరిచితుడయ్యాడు బౌద్ధధర్మ గ్రంథాల కోసం టాంగు షెంగు శ్రమపడిన కథ ప్రచైనా బాల, బాలికకూ తెలుసు. టాంగు షెంగు అంటే సాక్షాత్తు హుయాన్‌సాంగ్

మహాప్రయాసతో, ప్రమాదాలతో నిండిన హుయాన్ సాంగ్ ప్రయాణమంతో ఎంతటి కష్ట సహిష్ణత కావాలి! ఎటువంటి వజ్ర సంకల్పం ఉండాలి! విదేశాల్లో ఆయన సల్పిన సాహస కార్యాలు ప్రజల్ని ఎంత ముగ్ధుల్ని చేశాయంటే, ఆయన కిన్ను మూళాడో లేదో ఆయన్ని గురించి శతాధిక కథలు ప్రచారంలోకి వచ్చాయి బౌద్ధ సూత్రాల అన్వేషణలో హుయాన్‌సాంగు సాగించిన ప్రయాణాల మీద అల్లిన కథలు. గౌవలు సుంగు వంశ కాలంలో "షాంటీ పెటుల్" "టాంగు షెంగు బౌద్ధ గ్రంథాన్వేషణ" అనే పుస్తకాలుగా రూపెత్తాయి. వీటి ప్రాతిపదిక మీద మింగు వంశకాలపు సుప్రసిద్ధ నవల "పిల్‌గ్రిమేజ్ టు ద వెస్టు" (Pilgrimage to the west) వెలవడింది. ఆ నవలలోని కథానాయకుడికి హుయాన్‌సాంగుతో ఉన్న పోలికల్లా - పేరు, బౌద్ధ సూత్రాల కోసం అన్వేషణ మాత్రమే ఈ రెంటిని మించి మరెక్కడా సామ్యంలేదు. వందలాది మందికి ఆ పేరు తెలుసు; కాని హుయాన్‌సాంగు సాధించిన విజయం తెలిసినవాళ్ళు తక్కువ. హుయాన్‌సాంగు అసలుకథ యేమిటి? ఆయన ఇంటిపేరు చెన్; హోనాన్ రాష్ట్రంలో పుట్టాడు. 13 వ యేట బౌద్ధభిక్షువయ్యాడు చిన్న వయస్సులోనే బౌద్ధ ధర్మ శాస్త్రాల్లో పాండిత్యం గడించాడు. చదువుకొనసాగించడానికి జెక్‌వాన్ వెళ్ళాడు ప్రాచీనబౌద్ధ గ్రంథాల అనువాదాలు అసంపూర్ణంగా, అసమగ్రంగా ఉండటంచేత కొన్ని నిర్దిష్టమైన సిద్ధాంతపరమైన ప్రశ్నలకు అనాటి బౌద్ధపండితులు సమాధానం చెప్పలేక పోతున్నారని హుయాన్‌సాంగు ఒక నిర్ణయానికి వచ్చాడు ఈ సమస్యల పరిష్కారం కావాలంటే భారతదేశం వెళ్ళి అధ్యయనం చెయ్యాలి ప్రధాన బౌద్ధ ధర్మ గ్రంథాలను చైనాకు తేవాలి; మూలానికి అనుగుణంగా నిష్ఠగా అనువాదం చెయ్యాలి. ఆ ప్రకారం ఆయన రాజధానికి వచ్చాడు. ప్రయాణంలో తోడుగా

వుంటానికి అనుచరుల్ని సంపాయించాడు ప్రభుత్వాన్ని అనుమతి వేడాడు విచిత్ర మేమంటే, ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. ఆయన అనుచరులకు ఆసక్తి పోయింది. ఎలాగైనా భారతదేశం వెళ్ళి తీరాలనే పట్టుదలతో వున్న హుయాన్ సాంగు రహస్యంగా ప్రయాణ మయ్యాడు.

అనేక ఇబ్బందులకు గురై, ఆఖరికి చావు కూడా తెగించి ఆయన చైనా సరిహద్దు దాటాడు. ఎడారిలో దప్పికతో చచ్చిపోయి నంత పనయింది. ఎలాగో కావోచాంగు రాజ్యం (కారఖోజో) చేరుకున్నాడు. (ప్రస్తుతం ఇది టర్ఫాన్ అనే పేరుతో సింకియాంగులో ఉయిగిర్ స్వయంపాలిత ప్రాంతంలో ఉంది) కావోచాంగు రాజు ఆయన నోటివెంట పవిత్ర బౌద్ధమత గ్రంధాల వ్యాఖ్యానం వినగోరాడు. తన రాజ్యంలో శాశ్వతంగా ఉండి పొమ్మని కూడా కోరాడు. హుయాన్‌సాంగు నిరాకరించి పశ్చిమంగా సాగాడు ఇంవై దేశాలకు పైగా దాటి, సింకియాంగు, ఉజుబెకిస్థాన్, తజిక్‌స్థాన్, అఫ్ఘనిస్థాన్‌లను గడిచి, చిట్ట చివరకి వాయువ్య భారత ప్రాంతం చేరుకున్నాడు.

ప్రాచీన కాలంలో బౌద్ధమహాపండితు లెందరో ధర్మ ప్రబోధం చేసిన ప్రాంతం అది. అక్కడ కొద్దికాలం ఆగి, ఓ భారతీయ విద్యా పీఠంలో అధ్యయనం చేశాడు అప్పటికీ ఆయనకి సందేహ నివృత్తి కాలేదు. కనుక ముందుకు సాగాడు. ఇంకా ప్రసిద్ధ గురువుల్ని సందర్శించటానికి, ముఖ్య సూత్ర గ్రంధాల్ని సేకరించటానికి ఆయన తన ప్రయాణం కొనసాగించాడు

సినాభుక్తి అనే రాజ్యం గుండా (చీనా జిల్లా అని అర్థం) ఒకచైనా రాకుమారుడు ప్రయాణించాడనీ, అతని చైనా నుంచి పీచ్, పియర్ పళ్ళు తెప్పించబడ్డాయనీ ఆయన విన్నట్టు తన "రికార్డ్స్ అఫ్ వెస్టర్న్ రీజియన్స్" పుస్తకంగా రాశాడు. పీచ్‌పళ్ళని "చినానీ" (చైనా పళ్ళు) అని, పియర్ పళ్ళని 'చీనా రాజపుత్రి' అని వ్యవహరిస్తారు.

ఎవరి రాజ్యంలో ఉన్నాననేది లక్ష్యపెట్టకుండా, ఆయన అధ్యయనం చేశాడు. బుద్ధుని పవిత్రావశేషాల్ని సందర్శించాడు. స్థానిక పరిస్థితులకు సంబంధించిన సమాచారాన్ని జాగ్రత్తగా సేకరించుకున్నాడు.

ఆ కాలంలో నలందా విహారం ప్రధాన భారతీయ విద్యా కేంద్రం. అక్కడ పదివేలమంది బౌద్ధ భిక్షువులు బౌద్ధాన్ని మాత్రమేకాకుండా, తదితర భారతీయ దర్శనాలను కూడా అధ్యయనం చేసేవాళ్ళు రాజాదరణతో నడిచే ఈ చైతన్యం ఆనాడు

ప్రభుత్వ బౌద్ధ విశ్వవిద్యాలయము లా టిది. మహాగౌరవ పాత్రుడు, గొప్ప పండితుడు అయిన భిక్షువు శీల భద్రుడు. హుయాన్‌సాంగు అక్కడికి వచ్చేనాటికి శీలభద్రుడు శతవర్షాధిక వృద్ధుడనే పేరుంది. వయోవృద్ధుడు కావటాన అయన బోధించడం విరమించుకున్నాడు. కాని హుయాన్‌సాంగు మీద అభిమానంతో ఆయన అతిదురవగాహమైన "యోగకార్య-భూమి శాస్త్రా"న్ని వివరించాడు. హుయాన్‌సాంగు భారతదేశానికి వచ్చిన లక్ష్యాల్లో ఈ గ్రంథాన్ని అధ్యయనం చెయ్యటం ఒకటి. చైనా తిరిగి వచ్చాక, ఆయన ఈ పుస్తకాన్ని చైనా భాషలోకి తర్జుమా చేశాడు.

హుయాన్‌సాంగ్ కొన్ని సంవత్సరాలపాటు నలందా విహారంలో నిలిచి పోయాడు. అప్పటికీ ఆయనకి సంతృప్తి కలగక, ఇంకా జ్ఞానతృష్ణతో భారతదేశం పర్యటించాడు. ఎక్కడ మహాపండితున్నాడని తెలిసినా, అక్కడకల్లా వెళ్ళి ఆయన వద్ద ఉపదేశం పొందాడు.

ప్రాచీన భారతీయ పరిశోధనా పద్ధతులు కొన్ని విషయాల్లో చైనాలో మాదిరిగాను, మరికొన్ని విషయాల్లో పూర్తి భిన్నంగాను ఉన్నాయి. చర్చా సంవాదాలు భారత దేశంలో అత్యంత అభిమాన పాత్రంగా ఉండేవి. విభిన్న తత్వ సంప్రదాయాలకు చెందిన పండితులు తరచు బహిరంగంగాచర్చా సంవాదాలు జరిపేవాళ్ళు.

హుయాన్‌సాంగ్ భారతదేశంలో ఉన్నప్పుడు అటువంటి వాదప్రతివాదాలలో పాల్గొన్నాడు. అయన జీవిత చరిత్ర రాసిన రచయిత చెప్పినదాన్నిబట్టి, హుయాన్‌సాంగ్ నలందా విహారములో బోధించాడు; ముఖ్యమైన తాత్విక సిద్ధాంత గ్రంథాలు రచించాడు; వాద ప్రతివాదాలలో తన ప్రత్యర్థులందర్నీ ఓడించాడు.

సంస్కృతములో ఆయన రచించిన సిద్ధాంత గ్రంథాలు దురదృష్టవశాత్తు కానరాకుండా పోయాయి.

కొంతమంది హిందూరాజులు ఆనాడు విద్యత్సంబంధమైన చర్చా సంవాదాల్ని ప్రోత్సహించారు. బౌద్ధ మతాన్ని ఆదరించారు హుయాన్‌సాంగ్ పేరు దేశంలో మోగిపోవటంతో రాజులు ఈ బౌద్ధ భిక్షువును గౌరవనీయమైన అతిధిగా సంభావించారు. ఈశాన్య భారతదేశంలో ఒక ప్రభువు తనకి బౌద్ధబోధ చెయ్యవలసిందిగా అర్థిస్తూ హుయాన్‌సాంగ్‌ని ఆహ్వానించాడు. సుప్రసిద్ధుడైన హర్ష చక్రవర్తి కూడా హుయాన్‌సాంగ్‌ని తన రాజ భవనానికి ఆహ్వానించాడు. హర్ష చక్రవర్తి తన రాజధాని కనౌజ్ నగరంలో హుయాన్‌సాంగ్ రచనల్ని చదివి చర్చించటానికి ఒక పెద

సభ ఏర్పాటు చేసినట్లు ఆయన జీవిత చరిత్రలో ప్రస్తావించబడింది. ఈ సభకు 18 రాజ్యాల ప్రభువులు, సకల బౌద్ధ శాఖలనుంచి అసంఖ్యాక పండితులు విచ్చేసినట్లు, వాళ్ళు యావన్మంది ఆయన పాండిత్య గరిమకు ముగ్ధులై పోయినట్లు ఆయన జీవిత చరిత్ర పేర్కొంది.

హుయాన్‌సాంగు చైనాను గురించి చెప్పిన విశేషాలయెడ హర్షచక్రవర్తి మహా ఆసక్తి కనబర్చాడు. వారిద్దరూ మంచి స్నేహితులయ్యారు. భారత, చైనాదేశాల ప్రజలమధ్య ఆనాడు విలసిల్లుతున్న స్నేహానికిది అభివ్యక్తి.

643 లో హుయాన్ సాంగ్ స్వదేశానికి బైల్దేరాడు. అప్పటి కాయన సుప్రసిద్ధుడు కావటంచేత, హర్ష చక్రవర్తి ప్రభృతుల సహకారం ఉండటంచేత ఆయన తిరుగు ప్రయాణం అట్టే యిబ్బందు ల్లేకండా జరిగింది.

ఆయన అనేక బౌద్ధ ధర్మగ్రంధాల్ని వెంట మోసుకెళ్ళాడు. కొన్ని అపురూపమైన భారతదేశపు మొక్కల విత్తనాలు వెంట తీసుకుపోతూ దార్లో పారేసుకున్నాడని వినికిడి దీన్నిబట్టి ఆయన తనతోపాటు కొన్ని భారతీయ వస్తువుల్ని తీసుకు వెళ్ళాడని తెలుస్తుంది.

అన్నిటి కంటే ముఖ్యంగా, టాంగ్ సామ్రాజ్యానికి పశ్చిమంగా ఉన్న దేశాలకు సంబంధించిన సమగ్ర, నిర్దుష్ట సమాచారాన్ని ఆయన భారత, సింహళాలకు తీసికొని పోయాడని ఆయన "రికార్డు ఆఫ్ వెస్టర్న్ కంట్రీస్" లో పొందు పర్చబడింది.

ఆయన భారతప్రజల అమూల్య స్నేహాన్ని కూడా వెంట తీసుకు పోయాడు. 652 లో మహాబోధి విహారం ధర్మరుద్ధుడనే భారతీయ బౌద్ధ భిక్షువుకు హుయాన్ సాంగ్ పాత మిత్రుల లేఖలు, పుస్తకాలు, ఇంకా రెండు నిలువుల శ్వేత వస్త్రాన్ని ఇచ్చి చైనా పంపింది. ఒక లేఖలో ఇలా ఉంది;

"మేం మిమ్మల్ని మరచిపోలేదనటానికి నిదర్శనంగా రెండు నిలువుల శ్వేత వస్త్రాన్ని పంపుతున్నాం. ఇది చాలా చిన్న కానుకే అయినా, బహుదూరం నుంచి అందజేసిన కానుకగా భావించి, స్వీకరించమని ప్రార్థిస్తున్నాం. మీకేవైనా పుస్తకాలు అవసరమైతే, ఆ జాబితా పంపండి, వాటికి నకళ్ళు దీసి మీకు పంపగలం —".

మూడేళ్ళ తరువాత; 654 లో ధర్మరుద్ధుడు గృహాభిముఖుడైనప్పుడు హుయాన్‌సాంగ్ ఆయనకి కొన్ని కానుకలు, రెండు లేఖలు, తన తిరుగు ప్రయా

ణంలో పోగొట్టుకున్న పుస్తకాల జాబితా ఇచ్చి వీడ్కోలు చెప్పాడు. అయన తన లేఖలో బౌద్ధాచార్యుడు శీలభద్రుని మరణానికి ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ, శీలభద్రుని శిష్యుడు జ్ఞాన ప్రభ తన గురువుగారి స్థానాన్ని స్వీకరిస్తాడని ఆశాభావం వెల్లడించాడు. స్వదేశం తిరికి వచ్చాక తాను ఎన్ని గ్రంధాల్ని చైనా భాషలోకి తర్జుమా చేసిందీ వివరించాడు.

హుయాన్‌సాంగ్‌కు భారతదేశం నుంచి జాబు పంపిన భిక్షువు ప్రజ్ఞాదేవుడు. అయన వేరే బౌద్ధమత శాఖకి చెందినవాడు. హుయాన్‌సాంగ్ భారతదేశంలో ఉండగా చర్చాసవాదాల్లో ఆయన్ని ధీకొన్నవాడు ప్రజ్ఞాదేవుడు. ఆయన తన జాబుతోపాటు తను రాసిన గ్రంధాన్ని కూడా పంపుతూ, ఫలానా సంవత్సరంలో జరిగిన వాద ప్రతివాదాలు తను మరచి పోలేదని తన "క్షమాపణ" లను స్వీకరించ వలసిందని ఆ జాబులో అర్థించాడు దానికి హుయాన్‌సాంగు ఇలాజవాబు రాశాడు. "ఆ చర్చలో సత్యనిరూపణ నిమిత్తం సభామర్యాదల్ని చిన్నచూపు చూడ్డం సంభవించిన కారణంగా మనం వాడిన భాష పరుషంగా వుండి వుండవచ్చు. చర్చానంతరం దాన్ని బైటికి తోడుతున్నారు ?" ఇంకాసమయం మించిపోకుండానే, ఆ దురభిప్రాయాల్ని విడిచి పెట్టమని హుయాన్‌సాంగ్ తన జాబు ముగింపులో ప్రజ్ఞాదేవుణ్ని కోరాడు.

దీన్నిబట్టి, ఆనాడు భారత, చైనా పండితుల మధ్యగల స్నేహ వైశాల్యం విశదమవుతుంది. సత్యాన్వేషణలో వాళ్ళు ఎంతటి నిండు మనస్సుతో కృషి సల్పారో, విద్వత్స్బంధమైన పరిశోధనలో ఎంత తీవ్రంగా ఉన్నారో ఈ సంఘటన తెల్పుతుంది. తర్క పాండిత్య చర్చల్లో కలిగే అభిప్రాయ భేదాలు వాళ్ళ స్నేహానికి ఆటంకం కాలేదు. సూత్ర నియమాలకు బద్ధులై, సత్యానికి సంబంధించిన ప్రశ్నల విషయంలో రాజీపడ్డానికి నిరాకరించిన ఆనాటిపండితులు వినయ సంపన్నులు సహృదయులు, మానవజాతి ప్రగతిని మాత్రమే కాంక్షించిన వాళ్ళు. వ్యక్తిగత కక్షలు, సంకుచిత పక్షపాతాలు బొత్తిగా ఎరుగని వాళ్ళు. ఈ విషయాల్లో వాళ్ళని మనం గొప్ప ఆదర్శంగా స్వీకరించాలి

హుయాన్‌సాంగ్ తను భారత దేశం నుంచి తెచ్చిన పుస్తకాల్ని బౌద్ధ ప్రతిమల్ని నూతనంగా నిర్మించిన ఒక పెగోడా (గుడి) లో పదిల పర్చాడు. నిజానికి ఆ పెగోడా నిర్మాణానికి అయన స్వయంగా సహాయపడ్డాడు ఆదే సియాన్‌లోని సుప్రసిద్ధ స్వాన్ పగోడా (హంస చైత్యం).

భారతదేశము ఇప్పుడు నలందా విహార స్థలములో ఒకబౌద్ధ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పటానికి సన్నాహాలు చేస్తోంది. అక్కడ హుయాన్‌సాంగ్ స్మారకోత్సవం జరుగుతుంది.

చైనా భారత మైత్రి చెరగనంత కాలము ఆయనపేరు చిరస్థాయిగా నిలిచి వుంటుంది

హుయాన్‌సాంగ్ తరవాత భారతదేశాన్ని సందర్శించిన ప్రముఖ యాత్రికుడు ఈఙింగ్.

హుయాన్ సాంగ్ చనిపోయిన ఏడేళ్ళ తరువాత 671 లో ఈజింగు భారత దేశానికి బైల్దేరి 695 లో అంటే 24 సంవత్సరాల తరువాత చైనా తిరిగి వచ్చాడు ఫాహియాన్, హుయాన్‌సాంగుల కన్నా ఎక్కువకాలం విదేశాల్లో గడిపాడు.

భారతదేశము వెళ్ళేప్పుడు. చైనా తిరిగి వచ్చేప్పుడు ఈజింగు సముద్ర మార్గములో ప్రయాణముచేశాడు. కాంటన్‌లో ఓడ ఎక్కాడు, దిగాడు. మొదట చాలామందితో కలిసి ప్రయాణము చెయ్యటానికి ఏర్పాట్లుచేశాడు. తీరా, బైల్దేర బోయే సమయానికి అ దరూ జారుకున్నారు. ఈజింగు ఒంటరిగా ఓ పర్షియన్ వర్తక నౌక ఎక్కాడు. మొదట సుమత్రాలో దిగాడు. తరువాత సుమత్రానుంచి వంగ దేశములో ఒక రాజ్యము చేరాడు. స్వదేశము తిరిగి వచ్చేప్పుడు మళ్ళీ సుమత్రాలో ఆగాడు అక్కడే కొంతకాలము నిలిచిపోయి బౌద్ధగ్రంధాల్ని కాపీ చేసా మనుకున్నాడు. కాగితము, సిరా అయిపోయి వాటికోసం కాంటన్ తిరిగి వచ్చాడు. సుమత్రాలో వదిలివెళ్ళిన గ్రంధాల కోసం తిరిగి సుమత్రా వచ్చాడు. చాలా యేళ్ళ తరవాతగాని ఆయన స్వదేశము చేరలేదు.

ఈజింగు ముప్పై దేశాలకు పైగా సందర్శించాడు. భారత దేశంలో కొన్ని పురాతన రాజ్యాలలో బహుకాలం నిలిచి పోవటమే కాకుండా, రాను పోను ప్రయాణంలో సుమత్రాలో కూడా ఎక్కువ కాలం గడిపాడు. దక్షిణ చైనా సముద్ర ద్వీపాల్లో బౌద్ధం ఉచ్ఛ దశలో ఉన్న కాలం అది: భారతీయ సంస్కృతి ఆ సముద్ర రాజ్యాలకు వ్యాప్తి చెందుతున్న కాలం కూడా.

ఈజింగు సుమత్రాలో సంస్కృతం అభ్యసించాడు; బౌద్ధ తత్వశాస్త్రాన్ని అధ్యయనం చేశాడు. ఆయన రాసిన "రికార్డ్ ఆఫ్ బుద్దిస్ట్ ప్రాక్టిసస్ సెంట్ హోమ్ ఫ్రమ్ ద సౌత్ సీస్" (దక్షిణ సముద్రాల నుంచి స్వదేశానికి పంపిన బౌద్ధాచరణల

చరిత్ర) ఆయా ప్రాంతాల్లో బౌద్ధమత స్థితిని, ఆ ప్రజల జీవన, సంస్కృతుల్ని అభివర్ణించింది. ఫాహియాన్, హుయాన్ సాంగల గ్రంధాలతోపాటు సంప్రదాయ సిద్ధంగా మనకు సంక్రమించిన ఈ గ్రంథం కూడా చరిత్రకారులకు గొప్ప విలువైంది. ఇది అనేక భాషల్లోకి అనువదించబడింది ప్రపంచ వ్యాప్తంగా పండితులంతా దీన్ని అమూల్యమైందిగా భావిస్తారు.

ఈజింగుకు హుయాన్‌సాంగుతో కన్నా ఫాహియాన్‌తో ఎక్కువ పోలికలున్నాయి. ఎంచేతనంటే, ఫాహియాన్ మాదిరిగా ఈజింగుకూడా విహార క్రమశిక్షణమీద, బౌద్ధ భిక్షువుల జీవన విధానం మీద దృష్టి కేంద్రీకరించాడు. భిక్షువుల జీవన పరిస్థితులు, నాటి వైద్యం, ఆచారాలు వగైరా అతి సన్నిహితంగా పరిశీలించాడు. ఆయన స్వదేశం తిరిగి వచ్చాక అనువదించిన పుస్తకాల్లో ఎక్కువ భాగం విహార నియామావళికి సంబంధించినవి. ఒక బౌద్ధశాఖ సూత్రావళి యావత్తు ఆయన తర్జుమా చేశాడు ఈ పుస్తకాలు బౌద్ధవిహారాల్లోని జీవిత నియమ నిబంధనల్ని చర్చించి నప్పటికీ, నిజంగా ప్రాచీన భారతీయ జీవన విధానానికి అద్దం పట్టాయి. వాటిల్లో ఎన్నోకథలు పురాణ గాథలు, కొంత ప్రశస్తమైన సాహిత్యం ఉన్నాయి.

ఈజింగు బౌద్ధసూత్రాల్ని, తత్వవిచార గ్రంధాల్ని కూడా అనువదించాడు. ఆయన భారతదేశం సందర్శించిన సమయంలో అక్కడ బౌద్ధం మంత్రోచ్చారణకు ప్రాముఖ్యం ఇస్తోంది. అంచేత, దానికి సంబంధించి ఆయన అనేక పుస్తకాలు చైనా భాషలోకి అనువాదం చేశాడు. అవి మంత్రాలు కావటంచేత అనువాదానికి లొంగవు. యధాతధోచ్చారణతో చైనా భాషా వర్ణాలతో రాయాల్సి వచ్చింది, బౌద్ధులు ఎలా మంత్రోచ్చాటన చేస్తారో నేర్చుకోవటమే కాకుండా సంస్కృత ధ్వనుల్ని కూడా అధ్యయనం చేశాడు. స్వదేశం తిరిగి చైనా వచ్చాక భిక్షువులకు సంస్కృత ఉచ్చాటనా పద్ధతిని నేర్పినవాడు ఈజింగు అంటారు. ఆయన ఒక సంస్కృత నిఘంటువును కూడా తయారు చేశాడు. ఆయన విదేశాలలో ఉండగా, సంస్కృత వ్యాకరణాన్ని దీక్షగా అధ్యయనం చేశాడు.

ఈజింగు తనతోపాటు 400 గ్రంధాల్ని చైనాకు తెచ్చాడు. వాటిలో ఆయనొక్కడే 56 గ్రంధాల్ని (13 సంపుటాలు) అనువాదం చేశాడు. పది సంవత్సరాలకు పైగా ఆయన ఈ కృషికి వెచ్చించాడు.

"టాంగు వంశ కాలములో బౌద్ధన్వేషణకోసం ఇతరదేశాలు వెళ్ళిన ప్రఖ్యాత భిక్షువుల జీవితాలు" అనే పుస్తకము రచించాడు ఈజింగు. భారతదేశము సందర్శిం

చిన యావన్మంది చైనా భిక్షువుల పేర్లు, చరిత్రలే కాకుండా తాను విదేశాల్లో ఉండగా కలిసిన భిక్షువుల గురించి, భారతదేశము సందర్శించినట్లుగా తనకు తెలిసిన భిక్షువుల గురించి అందులో వివరాలు పొందుపర్చాడు. భారత - చైనాలమధ్య ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలు ఎంతగా సన్నిహితంగా ఉన్నదీ ఆనాడు భారతదేశములో అపరిమితంగా ఉన్న చైనాభిక్షువుల సంఖ్య తెల్పుతుంది. ఆ భిక్షువులంతా వర్తక ఓడల్లోగాని. వర్తకబిడారుల్తో కలిసి ఎడారులగుండాగాని ప్రయాణముచేశారు. యాత్రికుల ప్రవాహము అంతఅవిచ్ఛిన్నంగా సాగిందంటే, అంతకన్నా ఎక్కువ సంఖ్యలో వర్తకులు రాకపోకలు సాగించి వుండాలి. ఏదైనాకానివ్వాన్ని సముద్రమార్గము ఆనాడు సుకరంగా ఉంది. ఎందుకనంటే, ఫాహియాన్ 5వ శతాబ్దములో సముద్రయానము చేసిన నాటి కంటే పరిస్థితి చాలా మెరుగయింది

ఈజింగు నలందావిహారంలో పది సంవత్సరాలు గడిపాడు. హుయాన్ సాంగు విశ్వవిద్యాలయము కూడా అదే. నిజానికి, ఈ ఇద్దరి రాతల్ని బట్టే ఆ ప్రాచీన బౌద్ధ విజ్ఞాన కేంద్రము గురించి మనకింత సమాచారము తెలిసింది.

విహార జీవనశైలి గురించి ఆయన చేసిన అనేక వర్ణనలు ఆధునిక భారతీయ ఆచారాలు, అలవాట్లను పోలివున్నాయి. శరీరానికి తగిన వ్యాయామం కోసం సాయం వాహ్యాళిపట్ల భారతీయుల ప్రీతి, దంతధావనానికి మొహంపుల్ల పళ్ళమధ్యనమిలి, తోముకోడం, భోజనానికి ముందు స్నానం చెయ్యటం వగైరా అలవాట్లు గురించి ఈజింగ్ తన పుస్తకంలో ప్రస్తావించాడు భారతీయులు ఆనాడు నమస్తే చెప్పే పద్ధతి ఈ నాటికీ అట్లాగే కొనసాగుతూ ఉంది.

ఈజింగు భారతీయ వైద్యాన్ని జాగ్రత్త చేశాడు. ఆయన అనువదించిన కొన్ని గ్రంథాల్లో ఆయుర్వేదానికి సంబంధించిన సమాచారం ఉంది. సాంప్రదాయిక భారతీయ వైద్యంలోగల "వైద్యశాస్త్రంలో ఎనిమిది విచారణాంశాలు" ఆయన ప్రస్తావించాడు. రోగనివారణకు భారతీయుల 'ఉపవాస' పద్ధతిని కూడా పేర్కొన్నాడు అనేక భారతీయ ఓషధుల్ని చైనాకు పరిచయం చేశాడు. "ఉపవాసం" సమర్థవంతమైన చికిత్స పద్ధతిగా చైనాలో రుజువయిందీ లేనిదీ కచ్చితంగా చెప్పలేక పోయాడు.

భారత దేశంలో భజనకీర్తనా గానం గురించి, అభ్యాస వ్యాకరణ పద్ధతులు గురించి ప్రాచీన గ్రంథాల్ని కంఠతః పఠించే పద్ధతిని గురించి ఆయన చక్కని

భోగట్టామనకు అందించి వెళ్ళిపోయాడు. ఈ భోగట్టాకు చారిత్రక విలువ ఉంది. పైగా, మనకు తెలిసిన భారతీయ సంప్రదాయాలకు అనుగుణ్యమై ఉంది.

భారతదేశంలో తాను అధ్యయనం చేసిన దాన్ని గొప్ప ప్రయోజనాత్మకంగా తీర్చిదిద్దిన చిట్టచివరి చైనా బౌద్ధభిక్షువు ఈజింగు

) o (

VII. చైనాలో బౌద్ధమతవ్యాప్తి

వర్తకుల్ని, కొద్దిమంది అధికార దూతల్ని వదిలివేస్తే భారతదేశమునుంచి చైనా వచ్చిన తొలియాత్రికుల్లో చాలమంది భారత సంస్కృతిని వెంటతెచ్చారు. వారిలో మతబోధకులున్నారు, కళాకారులున్నారు, పండితులున్నారు. వారంతా చైనా సాంస్కృతిక వికాసానికి గణనీయమైన సేవచేశారు.

భారతదేశంనుంచి వచ్చిన కళాకారులు చైనా చిత్ర, శిల్ప, వాస్తుశిల్ప, నృత్య, సంగీతకళల్ని, సాముగరిడీల్ని అమోఘంగా ప్రభావితంచేశారు. ఎవరో ఒకరిద్దర్ని మినహాయిస్తే. ఆ వచ్చిన వాళ్ళలో తమ ఊరు - పేరూగాని, లిఖితాధారాల్నిగాని గుర్తుగా వదిలి వెళ్ళిన వాళ్ళు లేరు.

లోగడ ప్రస్తావించిన ఖగోళశాస్త్రజ్ఞుల్ని, వైద్యుల్ని మినహాయిస్తే చైనా సందర్శించిన భారతీయ పండితులంతా మతప్రచారము నిమిత్తము వచ్చిన బౌద్ధులే. వీరంతా బౌద్ధ ధర్మశాస్త్రాల్లో లోతులు మట్టినవాళ్ళు. వాళ్ళు తమ కార్యకలాపాల తాలూకు సమాచారమేదీ వదిలి పెట్టారు కారు. కాబట్టి, చైనాలో భారతీయ గ్రంథాల్ని అనువదించిన బౌద్ధ భిక్షువులగురించి మాత్రమే మాట్లాడుకుందాము.

ప్రాచీన చైనా అన్నివైపుల్నుంచి వీచిన విజ్ఞాన వాయువుల్ని పీల్చుకుంది చాలా విదేశ భావాలు. కళాతంత్ర ప్రయోగ పద్ధతులు వాయువ్య దిశనుంచి, "పడమటి సీమ" అనిచైనా తరచు పేర్కొనే ప్రాంతాల నుంచి ప్రవేశించాయి. ఆ ప్రాంతంలోని కొంతభాగం ఇప్పుడు చైనాలోనే ఉంది. మిగిలిన ప్రాంతాలు సోవియట్ మధ్యాసియా రిపబ్లిక్‌లలోను, అఫ్ఘనిస్తాన్‌లోను, ఇంకా తదితర దేశాల్లోను ఉన్నాయి. రూఢిగా చైనాకు, టిబెట్‌కు విచ్చేసిన భారతీయ పండితుల వరకే

పరిమిత మవుదాం. వీటిని పరిచయం చెయ్యబోయే ముందు చైనాలో బౌద్ధమత వ్యాప్తిని గురించి సంగ్రహంగా చెప్పుకుందాం

చైనాలో అతి మహత్తరమైన ప్రభావం ప్రసరించిన విదేశీయ మతాల్లో బౌద్ధం ఒకటి. మన జీవనవిధానం మీద, ఆలోచనలమీద ప్రగాఢ ముద్రవేసింది.

క్రీ. పూ. ఆరవ శతాబ్దంలో భారతదేశంలో అనేక నూతన తాత్విక ధోరణులు వర్ధిల్లాయి. భిన్నధోరణులకు చెందిన తత్వవేత్తలు పరస్పరం సంఘర్షించుకున్నారు. అయితే వీటిలో కొన్ని ప్రజాదరణ కోల్పోయి అంతరించాయి; మరికొన్ని అంత రించి పోకుండా నిలిచివున్నా వాటికి ప్రజాదరణ లభించలేదు: ఇంకాకొన్ని, హిందూ మతంలోనికొన్ని శాఖలమో స్తసుగా నూతనాంగాలు జీర్ణించుకొని కొత్త రూపెత్తాయి: కొన్ని, దిగంబర శ్వేతాంబర జైనాశాఖల్లా నేటికీ నడుస్తున్నాయి. బౌద్ధము వీటన్నిం టితో ఒక విషయములో విభేదిస్తుంది. ఇది వందల యేళ్ళపాటు వర్ధిల్లి, ఇతర దేశాల్లో ఇంకా నిలిచివున్నా భారతదేశంలో దాదాపు అంతరించిపోయింది.

గౌతమ బుద్ధుణ్ని బౌద్ధమత సంస్థాపకునిగా పరిగణిస్తారు. బుద్ధుడు నిర్వాణము చెందిన 800 సంవత్సరాల దాకా బుద్ధప్రతిమలకు పూజచెయ్యటము అంటూలేదు. ఆ తరవాత బుద్ధ ప్రతిమలు తయారయ్యాయి. బుద్ధుడు ఒక్కడేకాదు, సర్వమానవులు బుద్ధుళ్ళు కావచ్చునని బౌద్ధ మతంలోని కొన్ని శాఖలు విశ్వసించాయి. వాళ్ళకి పూజా ప్రతిమలు చాలా అయ్యాయి చైనా బౌద్ధాలయాలలోని బుద్ధ ప్రతిమలు నిరతము గౌతమ బుద్ధునివేకాదు; కొన్ని సందర్భాల్లో అమితభ బుద్ధునివి లేదా మైత్రేయ బుద్ధుని వీను. కొన్ని ఆలయాల్లో త్రికాల బుద్ధుళ్ళకూడా ఉన్నారు.

బౌద్ధమతం వికసించి. వర్ధిల్లిన సుదీర్ఘ కాలంలో అది అనేక శాఖలుగా చీలి పోయింది. మత సిద్ధాంతం మీద పరస్పరం తీవ్రంగా ఘర్షించాయి. భిన్నజీవిత పద్ధ తుల్ని అవలంభించాయి. చైనాలో వర్ధిల్లిన బౌద్ధశాఖ మహాయానం. అది మళ్ళీ అనేక ఉపశాఖలుగా చీలిపోయింది. హీనయానశాఖలు బర్మా, థాయ్‌లాండ్, సింహాళాలలో వర్ధిల్లాయి.

బౌద్ధం అభివృద్ధి చెందుతున్న దశలో అనేక గ్రంథాలు సంకలితం చేయ బడ్డాయి. స్వతంత్రంగా రచింపబడ్డాయి. మూడు తరగతుల కింద వర్గీకరింపబడ్డ ఈ రచనల్ని "త్రిపీటకాలు' అంటారు. బుద్ధుని ప్రవచినాల్ని సూత్రాలంటారు. బౌద్ధుల ప్రవర్తన నియమావళిని "వినయ నిబంధన లంటారు బౌద్ధపండితుల వ్యాస,

ప్రసంగాలు "శాస్త్రాలు". విభిన్న బౌద్ధమతశాఖలకు వేర్వేరు బౌద్ధశాస్త్రాలున్నాయి.

దీన్నిబట్టి, బౌద్ధం ఒక సుసంపన్నమైన, సంక్లిష్టమైన తత్వం కలిగిన మతమనీ, వందలాదియేళ్ళు అది అభివృద్ధి చెందిందనీ స్పష్టమవుతుంది.

చైనాలో బౌద్ధం వ్యాప్తి చెందిన చరిత్రకూడా సుదీర్ఘమైందే. సుంగు వంశానంతరం, 10 వ శతాబ్దం నుంచి 13 వ శతాబ్దం వరకు బైటనుండి బౌద్ధ ప్రచారకులు రావటం నిలిచిపోయినా చైనాలో బౌద్ధం ఇంకా అభివృద్ధి చెందుతూ పోయింది. ఆమాటకొస్తే, ముందటి కాలంలోనే, హన్ – సుంగు రాజవంశాల కాలాల మధ్య గడిచిన వెయ్యేళ్ళలో బౌద్ధం వికసించింది. నూతన భావనలు, సూత్రాలు భారతదేశనుంచి వచ్చిపడుతోంటే, చైనాలో దేశీయమైన నూతన తాత్విక ధోరణులు తలెత్తటం కూడా జరిగింది. బౌద్ధం భారతదేశంలోపుట్టి, పెరిగిన తరువాతనే చైనాలో ప్రవేశించింది. అయినా, భారత బౌద్ధం కన్నా చైనా బౌద్ధానికి ఇంకా సుదీర్ఘ చరిత్ర వుంది; ఇంకా సుసంపన్నమైంది.

ఈసందర్భంలో గమనించవలసిన మరొక అంశం ఉంది. భారతీయ బౌద్ధ ధర్మగ్రంధాలు చైనాలో మాదిరిగా కాకుండా వేరే పద్ధతిలో ప్రచారం పొందాయి. భారతీయులు లిఖిత గ్రంధాలమీద కంటే వాచ్యంగా చెప్పటం మీద అంటే మౌఖిక పద్ధతిమీద విశేషంగా ఆధారపడ్డారు. ఒక విషయం ఎంత ఎక్కువ పవిత్రమైనదయితే, దాన్ని లిఖిత రూపంలో పెట్టటానికి వాళ్ళకి అంత ఎక్కువ భయం. అయితే, దీనికి మినహాయింపులు లేకపోలేదు. మూలపాఠాల్ని ఎత్తిరాయటం మరొక ప్రతిరాయటం భిక్షువుల సంప్రదాయం. కాని బుద్ధధర్మాన్ని బోధచేసే ప్రధానమైన పద్ధతి ఇది కాదు. అంచేత, చైనా యాత్రికులు భారతదేశం వెళ్ళినప్పుడు వాళ్ళు ప్రతిదీ తమకైతాము ఎత్తిరాసుకోవాల్సి వచ్చింది. రాతప్రతులు అందుబాటులో లేనికారణంగా మత ప్రసంగాలను బౌద్ధ కథా పఠనాలకు హాజరు కావలసిన అవసరం కలిగింది. ఫాహియాన్ అటువంటి సందర్భాల్ని తన గ్రంధంలో పేర్కొన్నాడు. ఈవిధంగా ఒకే ధర్మసూక్తానికి పరస్పరం విభేదించే అనువాదాలు వచ్చాయి. వివిధ బౌద్ధశాఖలు విభిన్న భాష్యాలు చెప్పటం ఒక్కటే కాకుండా, ఒకేశాఖకు చెందిన బౌద్ధులు అనేక రీతులుగా చెప్పటము కూడా జరిగింది. ఇవి చాలా ఇబ్బందులు తెచ్చిపెట్టాయి. ఒక అనువాదానికి మరొక అనువాదానికి మధ్య అననురూపత, భిన్నత్వం కనిపించడానికి కూడా ఇవి కారణమయ్యాయి. అంతే కాకుండా ఈ అనువాదాలు

కాలం, స్థలం, మతపంథా, మూలపాఠము, ఇంకా తదితర కారణాలవల్ల రకరకాలుగా తయారయ్యాయి. మూలగ్రంథాలతో అనువాదాన్ని పోల్చి చూసేప్పుడు ఈ విషయాల్ని మనస్సులో పెట్టుకోవాలి.

బౌద్ధం చైనాలో వ్యాప్తిచెందిన వికాస క్రమణము చాలా సదీర్ఘమైంది; చిక్కులతో కూడింది; చైనా చారిత్రక పరిస్థితుల చేత ప్రభావితమైంది.

చైనాలో మొట్టమొదట బౌద్ధ మతము ప్రవేశించటానికి సంబంధించి విభిన్న అభిప్రాయాలున్నాయి. విశ్వసనీయమైన చారిత్రక ఆధారాల ప్రకారము, క్రీ. పూ. మొదటి శతాబ్దాంతానికి ముందే బౌద్ధమతము చైనాలో ప్రవేశించింది. క్రీ. శ మూడవశతాబ్దము నాటికి అది వర్ధిల్లటము ప్రారంభించింది. అప్పటికే అది హన్ సామ్రాజ్యానికి అవల ఉన్న సీమల్లోను అంటే "పడమటి సీమ"ల్లోను, దక్షిణ సముద్ర దీవుల్లోను వ్యాపించి వుంది.

హన్‌వంశకాలంలో, మానవులు అమరులు కావచ్చుననే టావోయిస్టు విశ్వాసము ప్రబలంగా ఉండటాన్నిబట్టి, ఈ ప్రపంచాన్ని పరిత్యజించమని బోధచేసే బౌద్ధ మతము చైనీయులకు అంగీకార యోగ్యము కావటం సుళువయింది.

పురాతనకాలపు బౌద్ధుల్లో కొందరు సర్వసంగ పరిత్యాగముచేసి సత్యసాధనకు అంకితమైపోయారు. అటువంటి వాళ్ళని రాజులు, ధనవంతులు ఆదరించారు. తరువాత, విహారాలు స్థాపించబడ్డాయి; భిక్షువులు కలిసి జీవించటానికి వసతి యేర్పడింది. క్రమక్రమంగా, వాళ్ళొక ప్రత్యేక వర్గంగా రూపొందారు. బౌద్ధం తనతోపాటు ప్రతిమల్ని, ధర్మగ్రంథాల్ని, చైత్యాల్ని, విహారాల్ని, దాని పరిపాలనా వ్యవస్థని, జీవన విధానాన్ని చైనాకు తెచ్చింది. వెనువెంటనే బౌద్ధానికి చైనాలో రాకుమార్ల, ప్రభువుల, కులీనవర్గ మేధావుల మద్దతు లభించింది. వాళ్ళలో వ్యాప్తిచెందాకనే, అది మామూలు ప్రజల్లోకి పాకింది.

బౌద్ధమత వ్యాప్తి చైనాకు భారతీయ తత్వశాస్త్రాన్ని, విజ్ఞానశాస్త్రాన్ని, సాహిత్యాన్ని, కళలని అలవర్చి మా సంస్కృతిని సుసంపన్నము చేసింది. మా సంస్కృతీ వికాసానికి స్వచ్ఛమైన ప్రేరణగా సేవ చేసింది.

విహార జీవన విధానము (మఠం బ్రతుకు) చైనా సమాజానికి కొత్త. బౌద్ధ భావాలలో విశేష ప్రాచుర్యము పొందినటువంటివి, ఆత్మదేహాంతర గతి, దైవిక

ప్రతిక్రియ (ఈ జన్మలోగాని, మరో జన్మలోగాని). ఈ భావాలు బౌద్ధతోపాటు వచ్చాయి.

చైనా వచ్చిన అతి ముఖ్య భారతీయ మత ప్రచారకుల్లో కొందర్ని గురించి ముచ్చటిద్దాము.

కొన్నిరాతల్నిబట్టి (అవేమంత విశ్వసనీయమైనవేమీ కావు) చిన్ వంశ ప్రప్రథమ చక్రవర్తి కాలంలో బౌద్ధమతాన్ని వ్యాపింపజేయడము కోసము 18 మంది భిక్షువులు చైనా వచ్చారు. క్రీ. పూ. రెండవ సంవత్సరములో చింగ్‌లూ లేదా చిన్ చింగ్ హియాన్ అనే చైనీయుడు ఈ-చున్ అనే ఓ ఇండో-శిథియనుడి దగ్గర ఒక బౌద్ధ గ్రంథాన్ని చెప్పించుకున్నాడనేది మనకు నిస్సందేహంగా తెలుసు. ఆ కాలంలో మధ్యాసియా విశాల ప్రాంతాన్ని ఇండో-శిథియన్లు పరిపాలించారు: భారత దేశంలో కుషాన్ వంశాన్ని స్థాపించారు. ఈ ఇండో-శిథియనుడు చైనావచ్చాడా, లేక చింగ్‌లూ అతనివద్దకు వెళ్ళాడా అనేది స్పష్టంగా ప్రసక్తం కాలేదు.

యాంగ్ పింగ్ కాలంలో (క్రీ. శ. 58-75) తూర్పు హన్ వంశానికి చెందిన మింగ్ చక్రవర్తికి కలలో బుద్ధుని రూపం కనిపించిందనీ, ఆయన తక్షణం తన దూతల్ని బౌద్ధాన్వేషణకై పడమటికి పరుగులెత్తించాడనీ జనశ్రుతి. ఆ దూతలు బౌద్ధధర్మ గ్రంథాల్ని, బుద్ధప్రతిమల్ని, పండితుల్ని వెంటబెట్టుకుని చైనా తిరిగి వచ్చారు. లోయాంగ్‌లో శ్వేతాశ్వ విహారం అని పిలవబడే విహారాన్ని నిర్మించారు. ఆనాడు చైనాభాషలోకి అనువదింపబడ్డ పవిత్ర మతగ్రంథాల్లో "నలభై రెండు ప్రకరణాల సూత్రం" అన్న గ్రంథం ఇప్పటికీ ఉంది. ఆ దూతలతోపాటు వచ్చిన బౌద్ధపండితుల్లో ఒకరి పేరు కాశ్యప మాతంగుడు ఇంకొక పండితుని పేరు గోభరణుడని ప్రతీతి.

ఈ పేర్లుగాని, ఈ కథగాని ధృవీకరణకు నిలబడగలిగేవి కావు. అయితే క్రీ. పూ. రెండవ సంవత్సరంలో బౌద్ధం చైనాలో ప్రవేశించి వుండి వుంటే, మింగ్ చక్రవర్తి బౌద్ధమతం గురించి సాకల్యంగా తెలుసుకునేందుకు ప్రతినిధి వర్గాన్ని పంపటం అసంభవమేమీ కాదు. భారతీయ గురువుల్ని ఆహ్వానించటంగాని, బౌద్ధ చైత్యాల్ని నిర్మించటంగాని సాధ్యమే.

బౌద్ధమతగ్రంథాల్ని అనువాదం చెయ్యటానికి చైనా వచ్చినట్లు కచ్చితంగా మనకు తెలిసిన మొట్టమొదటి విదేశస్థుడు ఒక పార్థియనుడు చైనాభాషలో ఆయన పేరు యాన్‌షీ-కావో. అనువాద కార్యక్రమంలో ఓ చైనీయునితో సంయుక్తంగా

పనిచేసిన మొట్టమొదటి విదేశీయుడుకూడా పార్థియనుడే ఆయన పేరు యాన్‌హువాన్ ఆ చైనీయుని పేరు ఎన్‌ఫ్యూషియావో. ఈ వ్యక్తులు రెండవ శతాబ్దంలో హన్ వంశ అంతిమ దశలో జీవించారు. వీళ్ళకు సమకాలికులయిన మరో ఇద్దరు విదేశీయులు కూడా బౌద్ధగ్రంథాల్ని అనువాదం చేశారు; ఒకరు-లోకరక్ష. మధ్యాసియా నుంచి వచ్చిన ఇండో-శిథియనుడు. రెండవవ్యక్తి -చూఫోషువో. ఈయన భారతదేశంనుంచి వచ్చాడు. చైనా చారిత్రకాధారాల ప్రకారం, క్రీ. శ. 179లో బౌద్ధసూత్రాలను అనువాదం చెయ్యటానికి భారతదేశం నుంచి వచ్చిన మొట్ట మొదటివాడు చూఫో షువో ఆయన తరవాత 197లో మహాబల అనే మరొక బౌద్ధభిక్షువు సూత్రానువాదం చెయ్యటానికి చైనా వచ్చాడు.

3 వ శతాబ్దంలో, త్రైరాజ్య కాలంలో ఊ రాజ్యంలో చీ-చియన్, కాంగ్-సెంగ్-హ్యూ (సంఘపాల?) అనే ఇద్దరు విదేశభిక్షువులు ఉండేవారు. మొదటి భిక్షువు చైనాలో జన్మించాడు. రెండవ భిక్షువు 247లో చైనా వచ్చాడు. భారతీయ భిక్షువులు వీ-చీ-నన్ (విఘ్న?), చూ-తా-ఎన్‌లు ధర్మపాదసూత్రాల్ని అనువదించారు. వాళ్ళకు చైనా భాషలో పాండిత్యం లేకపోవటం చేత వాళ్ళ అనువాదం బాగాలేదు. ఉత్తర చైనాలో "ధర్మకాల" అనే భారతీయ బౌద్ధభిక్షువు వేదాల్ని, జ్యోతిశ్శాస్త్రాన్ని అధ్యయనం చేశాడు. వినయ నియమావళిలో కొన్నింటిని చైనా భాషలోకి తర్జుమా చేశాడు.

3వ శతాబ్దం లగాయతు 4వ శతాబ్దారంభం దాక పాలించిన పశ్చిమ జిన్‌వంశ కాలంలో చైనాలో జీవించిన ఇద్దరు భారతీయ బౌద్ధ భిక్షువులు మనకు తెలుసు. ఒకరు-చూ-షు-లాన్, ఈయన చైనాలో జన్మించాడు. రెండవ భిక్షువు పేరు కళాస్వి.

4 5 శతాబ్దాల్లో తూర్పు జిన్ వంశకాలంలో చైనాలో బౌద్ధమతవ్యాప్తికి విశేషకృషి చేసిన విదేశీయ భిక్షువు, బుద్ధసింగ; ఆయన భారతదేశం నుంచి వచ్చాడా లేక మధ్యాసియానుంచి వచ్చాడా అనేది కచ్చితంగా తెలీదు ఆ కాలంలో బౌద్ధ గ్రంథాలను అనువాదం చెయ్యటంకోసం చైనాలో 18 మంది భారతీయ బౌద్ధ భిక్షువు లుండేవారు. వీరిలో కొందరు మహాపండితులు, గొప్పఅనువాదకర్తలు.

వీరందరిలో మహామనీషి కుమార జీవుడు.

) o (

VIII. కుమారజీవ

బౌద్ధ మహాపండితుడు, కుమారజీవ 344 లో ప్రస్తుతం సికియాంగులో ఉన్న 'కుచె'లో జన్మించాడు. తండ్రి భారతీయుడు; తల్లి 'కుచె' రాజ్యములో ఒక రాకుమారి.

ఆయన చైనాకు ఒక అతి ప్రధానమైన బౌద్ధ తాత్విక సంప్రదాయాన్ని క్రమబద్ధంగా పరిచయముచేశాడు. అనేక బౌద్ధ మత గ్రంధాలను చైనా భాషలోకి అనువదించాడు. ఆయన అనువాదాలు ఎంత నిర్దుష్టంగా, ఎంత మహత్తరంగా ఉన్నాయంటే అవి మహా అమోఘ ప్రభావాన్ని ప్రసరించాయి.

చాలా చిన్న వయస్సులో ఆయన చదువుకోటానికి వాయువ్య భారతదేశం వెళ్ళి, తరువాత చైనా తిరిగి వచ్చాడు. ఆయన అర్ధ చైనీయుడు, అర్ధ భారతీయుడు.

ఏడవయేట కుమారజీవ తనతల్లితోపాటు బౌద్ధ మతాన్ని స్వీకరించాడు. రెండేళ్ళ తరవాత తల్లితో కలిసి భారతదేశం వెళ్ళాడు. వయస్సుని మించిన ప్రజ్ఞావిశేషం కలవాడు. పిల్లవాడుగా ఉన్నప్పుడే అశేష గ్రంధాలు అధ్యయనం చేశాడు. పిల్లవాడుగానే అనేకమంది కొమ్ములుతిరిగిన పండితుల్ని వాగ్వివాదాల్లో చిత్తుచేశాడు. తన 12 వ యేట ఆయన తల్లిని తీసుకుని భారతదేశంనుంచి స్వస్థలమైన 'కుచె'కు ప్రయాణమయ్యాడు. దారిలో కాష్గర్ రాజ్యంలో ఆగిపోయి బౌద్ధ దర్శనాలతోపాటు అనేక విషయాలు అధ్యయనం చేశాడు. ప్రాచీన భారతదేశములోని సకల మత గ్రంధాలతో ఆయనకు మంచి పరిచయం ఉంది. ఖగోళశాస్త్రంలో, గణితంలో, సంస్కృత వ్యాకరణంలో, ఇంకా అనేక శాస్త్రాల్లో ఆరితేరాడు. మొట్టమొదట హీనయాన బౌద్ధాన్ని అధ్యయనంచేసి, ఆ తరవాత మహాయానం కేసి దృష్టి మరల్చాడు. 'కుచె' తిరిగి వచ్చాక తన చదువు కొనసాగిస్తూ, ఉపన్యాసాలివ్వటం ప్రారంభించాడు. వాటి ద్వారా ఆయన పేరు రాజ్యమంతటా మోగిపోయింది.

తరువాత ఆయన తల్లి భారతదేశానికి తిరిగి వెళ్ళిపోయింది. ఆమె వెళ్ళబోయే ముందు కొడుకుని పిలిచి చైనా వెళ్ళమని అర్థించింది. అందువల్ల కష్టాలు పడవలసి రావచ్చునని కూడా ఆమె హెచ్చరిక చేసింది ఆమె మాటలకు కుమార జీవ ఇలా జవాబిచ్చాడు;

"నాతోటి మానవులకు నేను మేలు చెయ్యగలిగితే, నన్ను హింసించి చంపినా సంతృప్తిగా చనిపోతాను."

ఆ రోజుల్లో, ఆద్య చిన్ వంశరాజు ఫూచియన్ ఉత్తరాదిని పాలిస్తున్నాడు. 382 లో 'కుచె'ను జయించి రమ్మని తన సేనాపతి లూ కువాంగుని సైన్య సమేతంగా పంపించాడు. కుమారజీవను బంధించి రాజధానికి తీసుకురావలసిందని కూడా ఉత్తర్వు లిచ్చాడు లూకువాంగు 384 లో 'కుచె' ను జయించాడు 385 లో రాజు చంపబడ్డాడు లూ కువాంగు రాజధానికి తిరిగి రాకుండా, ఒక స్వతంత్ర రాజాన్ని స్థాపించాడు. కుమారజీవను బంధించి నానా హింసలు పెట్టాడు. అంతలో యావోచాంగు మొదటి చిన్ వంశాన్ని కూలదోసి రెండవ చిన్ వంశాన్ని స్థాపించాడు. ఆయన తరవాత ఆయన కుమారుడు యావోహింగు రాజ్యాని కొచ్చాడు యావోహింగు బౌద్ధుడు. ఆయన 401 లో లూ కువాంగును ఓడించి కుమారజీవను విడిపించి తన రాజధానికి ఆహ్వానించాడు.

కుమార జీవ 402లో సియాన్ చేరాడు అక్కడ 12 సంవత్సరాలు జీవించి తన 70వ యేట కాలం చేశాడు. ఆయన మేధోవిన్యాసం శిఖర స్థాయికి చేరిన కాలం అది. ఆయన పాండితీ ప్రభకు ఎదురులేని కాలం అది. ఆయనంటే రాజుకు ఎనలేని గౌరవం. బౌద్ధగ్రంధాలను చైనా భాషలోకి అనువదించమని రాజు ఆయనని కోరాడు. మత ప్రసంగాలు చెయ్యమని కోరాడు కుమారజీవ కీర్తి చైనాఅంతటా వ్యాపించింది. ఆ రోజుల్లో సియాన్‌లో సుప్రసిద్ధ బౌద్ధ భిక్షువు లుండేవారు వాళ్ళల్లో కొందరు భారత దేశంనుంచి వచ్చారు కుమారజీవ పూర్వం శుశ్రూష చేసిన గురువులుకూడా ఉన్నారు. ఆయన ప్రసంగాలకు 800 లకు పైగా భిక్షువులు హాజరయ్యేవాళ్ళు అనేకమంది ఆయన చేపట్టిన అనువాద కార్యక్రమములో తోడ్పడ్డారు. ఆయన దాదాపు 300 గ్రంధాలకు పైగా అనువాదము చేశాడు కాని ఆయన సాధించిన దాన్లో ఇది పదోవంతుకన్నా తక్కువే.

కుమార జీవ అనేక అత్యంత ముఖ్యమైన ప్రాచీన భారతీయ గ్రంధాలను చైనాకు పరిచయముచెయ్యటము మాత్రమే కాకుండా అనువాద ప్రక్రియలో ఒక అత్యుత్తమ సాహిత్య ప్రమాణాన్ని నెలకొల్పాడు; ఒక నూతన తాత్విక సంప్రదాయాన్ని ప్రవేశపెట్టాడు.

ఆయనకు ముందున్న అనువాదకులకు సంస్కృత, చైనా భాషలు రెండింట్లో మంచి పరిజ్ఞానములేదు. కొందరికి బౌద్ధ గ్రంధాలతో, ప్రాచీన భారతీయ సాహిత్యంతో అంతంత మాత్రము పరిచయమే ఉంది. ఉత్తమ అనువాద కర్తకి తాను ఏ భాషలోకి తర్జుమా చేస్తున్నాదో ఆ రెండు భాషల్లోనూ మంచి ప్రవేశము ఉండితీరాలి;

ప్రగాఢమైన, విస్తృతమైన విజ్ఞానము ఉండాలి. ఆ కాలములో కుమారజీవ కొక్క-వికే ఆ యోగ్యత లున్నాయి. అప్పటివరకూ ఒక విదేశబౌద్ధుడు, ఒక చైనా బౌద్ధుడు పరస్పరము సహకరించుకొంటూ అనువాద కృషి సాగించారు. అవసరమైనప్పుడు, మూడవమనిషికూడా దుబాసీగా వ్యవహరించి సాయపడ్డము కద్దు. ఆ పరిస్థితుల్లో, అనువాదములో దొర్లిన దోషాలను సరిచూసుకోవటము సాధ్యపడదు. విదేశాలనుంచి వచ్చిన బౌద్ధభిక్షువుకు చైనా భాషానువాదము ఎంత సంచిగా వుందో తెలుసుకునే అవకాశములేదు.

ముందు, కుమారజీవ తన చైనా సహచరులతో కలిసి పనిచేశాడు. పోనుపోను ఆయన చైనా భాషాజ్ఞానము మెరుగవటముతో తానే స్వయంగా అనువదించాడు; దానిమీద వ్యాఖ్యలు, వివరణలు చెప్పేవాడు; అప్పుడు ఆయన చైనా భాషానువాదాన్ని ఆయన శిష్యులు, సహాయకులు చర్చించేవాళ్ళు. సరిచూసేవాళ్ళు అవసరమైనచోట్ల సరిదిద్దేవాళ్ళు వాళ్ళుకూడా సామాన్యులు కారు; ప్రతిభావంతులైన పండితులు; కొందరైతే ఉజ్వల మేధావులు. ఒక్కోతూరి, అయిదు వందలమంది ఆయన రాసింది చదువుతూ, చర్చిస్తూ, ప్రచురణకు యోగ్యమైన క్రమములో పెడుతూ, పూర్వము వచ్చిన అనువాదాలతో సరిపోల్చిచూస్తూ సహాయపడేవాళ్ళు.

కుమారజీవ అనువదించిన బౌద్ధ గ్రంధాలు ఎటువంటి వంటే దీర్ఘకాల పర్యంతము బహుళవ్యాప్తమైన ప్రభావము కలిగి చేటటువంటివి; పైగా చైనా తత్వ శాస్త్రానికి, సాహిత్యానికి రూపుదిద్దడములో తోడ్పడినటువంటివి. మూలములోని అర్థాన్ని శుద్ధంగా, ధారాళంగా చైనాభాషలో చెప్పగలిగాడాయన. విభిన్న బౌద్ధశాఖలకు సంబంధించిన రచనల్ని ఆయన అనువాదము చేశాడు. అయితే, వాటిల్లో ఎక్కువభాగము శూన్యవాదానికి చెందిన మహాయానశాఖవి. ఆయన అనువదించిన పుస్తకాల్లో ఎక్కువభాగము ఉన్నతమైన తాత్విక, సాహిత్య లేదా మతపరమైన విలువలు గలవి. మూలంలోని శైలిని చక్కని చైనాభాషలో వ్యక్తము చెయ్యగలిగిన సామర్థ్యములో ఆయన తనకు ముందున్న అనువాద కర్తలందర్నీ మించిపోయాడు. ముందటి అనువాదాల కన్నా ఆయన చేసినవి మహావిశిష్టమైనవి. బౌద్ధ అనువాద కర్తల చైనా వచన శైలి గురించి మాట్లాడుతున్నప్పుడు, అది కుమారజీవ జీవించిన కాలపు శైలి అని గుర్తుంచుకోవాలి. ఆ కాలమునాటి వచన శైలికి కారకుడు కుమారజీవ

కుమారజీవ ఒకసూక్తి చెప్పాడు "ఒకసారి నమలిన ఆహారాన్ని అనువాదము మనుషులకు తినిపిస్తున్నది. అసలు రుచేమో పోయింది. తగుమాత్రం మిగిలింది"

అయన భావించిందేమంటే, సంస్కృత మూలం చైనా భాషలోకి తర్జుమా అయ్యాక దాని శ్రావ్య గుణం పోయింది. చైనా భాషానువాదాన్ని రాగ యుక్తగా ఆలపించ టం సాధ్యంకాదు; సాహిత్యపు ఘుమ ఘుమ పోయింది.

నిజానికి, బౌద్ధ అనువాద కర్త శైలి ప్రజాదరణ పొందాక బౌద్ధ సాహిత్యం—సాంప్రదాయిక చైనా వచనం ఒక దాని పైన ఒకటి పనిచేసి చైనా సాహిత్యంలో ఒక విలక్షణమైన వచనాన్ని రూపొందించాయి. ఈ దృష్ట్యా, సాహిత్య చరిత్రలో కుమార జీవుని అనువాదాల స్థానం సంస్కృత మూల గ్రంధాల స్థాయికి తీసిపోక పోవటం మాత్రమే కాకుండా వాటికన్నా ఉన్నత స్థాయిలో కూడా వుంది వుండ వచ్చు. ఉదాహరణకు సద్ధర్మ పుండరీక సూత్రాలకు, "విమలకీర్తినిర్దేశ" కు అయన చేసిన అనువాదాలు ఉజ్వలమైనవి.

హుయాన్ సాంగ్ కాలం దాకా, రాశిలో వాసిలో కుమారజీవునితో పోల్చదగిన అనువాదకర్త లేరు. హుయాన్‌సాంగు భారతదేశంలో అధ్యయనం పూర్తి చేసుకుని చైనా తిరిగి వచ్చాక, అయనకి కుమారజీవుని అనువాదాలు చాలా స్వతంత్రంగా కనిపించాయి. అందుచేత, అయన ఇంకొక నూతన శైలిలో తిరిగి అనువాదం చేశాడు. ఈ సందర్భంలో ఒక్క విషయం గుర్తు పెట్టుకోవాలి. కుమారజీవకు — హుయాన్ సాంగుకు మధ్య మూడు శతాబ్దాల ఎడం ఉంది. ఆ మూడు శతాబ్దాల కాలంలో భార తీయ బౌద్ధ ధర్మంలో మార్పులు సంభవించాయి. పైగా, కుమారజీవ వాయువ్య భారతదేశంలో చదివాడు. శూన్యవాద మహాయానశాఖకు చెందినవాడు; హుయాన్ సాంగ్ చాల వరకు నలందా విహారంలో అధ్యయనం చేశాడు. సత్ మహాయాన శాఖకు చెందినవాడు. బౌద్ధ తత్వశాస్త్రం చైనాలో కూడా వికాసం చెందుతూ వచ్చింది కొబట్టి, టాంగ్ వంశకాలంనాటి బౌద్ధం జిన్ వంశకాలంలోని బౌద్ధానికి చాలామట్టుకి భిన్నమైంది అందుచేత ఈ ఇద్దర్లో ఎవరు గొప్ప అనువాదకర్త అంటే జవాబు చెప్ప టం అసాధ్యం. ఈ ఇరువురి ప్రభావంకూడా రమారమి సమానమే. ఈనాటి కూడా "విమలకీర్తి నిర్దేశ", "వజ్రచ్ఛేదిక — ప్రజ్ఞాపారమితసూత్ర" "సుఖవతి—వ్యూహ సూత్రా" లకు హుయాన్‌సాంగ్ సవరించి రాసిన ప్రతులను కాకుండా కుమార జీవుని అనువాదాల్ని మాత్రమే చదువుతున్నారు.

అయనకి తత్వశాస్త్రంలో, మతంలో ఎంత అసక్తి ఉందో, సాహిత్యంలోనూ అంత అసక్తి ఉంది. సుందరమైన జానపద కధామంజరిగా ప్రసిద్ధమైన "సూత్రా లంకార శాస్త్రా"న్ని అయన అనువదించాడు. మూలం మహాకవి అశ్వఘోషుడు.

"సంయుక్తావధాన-సూత్ర" మరొకమహనీయ కల్పనా కథా గుచ్ఛాన్ని అనువదించాడు. కుమారజీవ స్వయంగా కవి. దురదృష్టవశాత్తు, ఆయన రాసిన కవితల్లో ఒక్కటి మాత్రమే మనకు దక్కింది.

కొంతమంది మహా ప్రఖ్యాతులైన చైనా బౌద్ధులు నూతన భావాలు సూత్రీకరించటానికి ఆయన సహాయపడ్డ పద్ధతే ఆయన చైనా తత్వశాస్త్రానికి చేసిన మహత్తర సేవ. సాన్‌లన్, చెంగ్‌షీ తత్వ సంప్రదాయాల లాంటి నూతన శాఖలు బౌద్ధ తత్వశాస్త్రంలో ఆవిష్కృతం కావటానికి ఆయన అనువదించిన కొన్ని గ్రంధాలు ప్రధానంగా కారణం. ఆయన శిష్యులు—షెంగ్‌చావో, టావోషెంగ్‌లు చైనా తత్వశాస్త్రంలో చాలాముఖ్యులు. టావోషెంగ్ అంతఃకరణ ప్రవృత్తిక వాదాన్ని ప్రతిపాదించాడు. ఆనాడు, భౌతికవాద – భావవాద తాత్విక ధోరణుల మధ్య జరిగిన తీవ్ర చర్చా సంవాదాల్ని పరిశీలించినప్పుడు, చైనాకు నూతన బౌద్ధ భావ సంచయాన్ని ప్రసాదించిన కుమార జీవకు ఎంతో రుణపడి వున్నామనేది మరువలేం. ప్రాథమికంగా బౌద్ధం భావవాద దర్శనమే అయినా, అది యావత్తు చైనా తాత్విక చింతనని సుసంపన్నం చేసింది. భౌతికవాద తత్వశాస్త్ర వికాసానికి ఉత్తేజం ఇచ్చింది.

యాంగ్సిటీకి దక్షిణంగా దేశంలో ఆనాడు అత్యంత సుప్రసిద్ధుడైన హ్యుయువాన్ కొన్ని సిద్ధాంత సమస్యలపై కుమారజీవతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపాడు. హ్యుయువాన్ "ప్యూర్‌లాండ్" బౌద్ధ తాత్విక ధోరణిని ఆవిష్కరించాడు ఈ సంప్రదాయ అనుయాయులు కుమారజీవ అనువాదం చేసిన "సుఖవాతి వ్యూహ-సూత్రా"ల్ని అధ్యయనం చేశారు.

కుమారజీవుని శిష్యుడు సింహళం నుంచి వచ్చిన ఒకగొప్ప పండితుణ్ని వాగ్వివాదాల్లో ఓడించాడు.

చైనామతం, తత్వ శాస్త్రం, సాహిత్యాలపైన మహత్తర ప్రభావం ప్రసరించిన భారతీయ పండితుడు కుమారజీవ. భారత-చైనా ప్రజల మైత్రికి స్మృతి చిహ్నంగా హుయాన్‌సాంగులా కుమారజీవ కీర్తి శాశ్వతంగా విలసిస్తుంది.

)o(

IX. చైనాలో ప్రాచీన భారతీయ అనువాద కర్తలు

3వ శతాబ్దము తరువాత, బౌద్ధము చైనాలో వేరూని, గణనీయమైన శక్తిగా రూపొందడము ప్రారంభ మయ్యాక సామ్రాట్టు మొదలుకొని సామాన్యుడు దాకా ప్రతి వ్యక్తీ దీని ప్రభావానికి లోనయ్యాడు మేధావులు దీనికి అనుకూలము కానీ, ప్రతికూలం కానీ చైనాకు భారత సంస్కృతిని గొని తెచ్చిన ఈ మతాన్ని వాళ్ళు నిర్లక్ష్యము చెయ్యలేకపోయారు. చైనా విజ్ఞానశాస్త్రం, సాహిత్యం, కళలు, తత్వ శాస్త్రము అన్నింటా అనాడు ఈ ప్రభావ చ్ఛాయలు గోచరించాయి. బౌద్ధముద్ర పడిన ప్రాచీన భారత సంస్కృతీ ప్రభావం అది. ఆ ఉత్ప్రేరణతో వర్ధిల్లిన కళలు, విజ్ఞాన శాస్త్రాలు విదేశ భావజాలాన్ని, సాంకేతిక శాస్త్ర విజ్ఞానాల్ని అధ్యయనం చేసిన ఫలితంగా, స్వీకరించిన ఫలితంగా రూపొందిన చైనా సంస్కృతిలో ఒక నూతన పరిణామం. పుష్ప ఫలదీకరణం కోసం దూరాన్నుంచి తెచ్చిన పుప్పొడితో భారతీయ ప్రభావాన్ని పోల్చవచ్చు.

సుదీర్ఘమైన, ప్రయాసభరితమైన ప్రయాణమని సంకోచించకుండా అనేక మంది భారతీయ పండితులు బౌద్ధాన్ని ప్రచారం చెయ్యటానికి, సంస్కృత మూల గ్రంథాల్ని అనువాదం చెయ్యటానికి, ప్రసంగాలు చెయ్యటానికి చైనా వచ్చారు. వాళ్ళలో చాలామంది మళ్ళీ స్వదేశం వెళ్ళలేదు. తమ విజ్ఞానాన్ని దాచుకోకుండా అర్పించారు. మేం వారికి రుణపడివున్న కృతజ్ఞతా భావాన్ని ఎన్నడూ మరచిపోం.

చైనా యాత్రికులు తమ భారత ప్రయాణంలో ఏ మార్గాల ద్వారా వచ్చారో, వాటి వెంటే భారతీయ మత ప్రచారకులు చైనా వచ్చారు. నౌకా వాణిజ్యం విస్తరించాక చాలమంది సముద్ర మార్గాన ప్రయాణంచేశారు. సాధారణంగా, వాళ్ళంతా కాంటన్‌లో ఓడ దిగేవాళ్ళు. కొంతమంది మాత్రం వియత్నాంగుండా ప్రయాణంచేసి షాంటుంగు ద్వీపకల్పంలో దిగారు.

4 వ శతాబ్దం చివర్లో బౌద్ధమత పవిత్ర గ్రంథాలను అనువదించటానికి వాయువ్య భారత ప్రాంతం నుంచి చైనా వచ్చిన కొందరు భిక్షువులు చైనా భిక్షువు లతో సహకరించటం మాత్రమే కాకుండా తమలోకూడా ఒకరికొకరు సహాయం

చేసుకున్నారు. సంఘభూతి, సంఘదేవ, సంఘరక్ష అనే భిక్షువులు ఆవిధంగా చేశారు. సంఘదేవ సియాంగునుంచి లోయాంగ్ వెళ్ళాడు అక్కణ్ణుంచి లూషాన్, నాన్‌కింగులకు వెళ్ళాడు. ఆయనకి చైనా భాష తప్పక తెలిసి ఉండాలి ఎందుకంటే సంఘరక్ష ఒక సంస్కృత మూలగ్రంథాన్ని చైనాభాషలోకి అనువాదం చెయ్యమని ఆయనకి ఇచ్చినప్పుడు సంఘదేవ దాన్ని తర్జుమా చేశాడని ప్రాచీన పత్రాల్లో ప్రసక్తమై ఉంది. సంఘదేవుడు నూరు సంపుటాలకు పైగా అనువాదము చేశాడు; చైనాలో అనేక ప్రాంతాలు పర్యటించాడు స్థానిక పరిస్థితుల్తో ఆయనకి పరిచయము ఉంది.

చీయాన్ అనే చైనా బౌద్ధ భిక్షువు బుద్ధభద్రుణ్ణి చైనాకు ఆహ్వానించాడు. బుద్ధభద్రుడు మొట్టమొదట సియాన్ వచ్చాడు. కుమారజీవతో వైరం వున్న కారణం చేత ఆయన దక్షిణాదికి వెళ్ళిపోయి నాన్‌కింగ్‌లో నూరుగురికి పైగా అనువాదకుల బృందాన్ని తయారు చేశాడు. ఆయన 16 గ్రంథాల్ని అంటే 117 సంపుటాల్ని అనువాదం చేశాడు 429 లో మరణించాడు.

పుణ్యతరుడనే మరో భిక్షువు సియాన్‌లో కుమార జీవునితో సంయుక్తంగా కృషిచేశాడు కుమార జీవుని గురువులైన బుద్ధయశస్, విమలాక్షులు కూడా సియాన్‌లోనే ఉండేవారు. కుమారజీవ 413లో కాలం చేసినప్పుడు విమలాక్షుడు దక్షిణాన షౌచున్ వెళ్ళిపోయి అనువాద కృషిలో మునిగిపోయాడు. బుద్ధయశుడు భారతదేశం తిరిగివెళ్ళి, ఒక బౌద్ధమత పవిత్ర గ్రంథాన్ని ఓ వర్తకుని ద్వారా చైనాకు పంపాడు.

ధర్మయశస్, పైన పేర్కొన్న ముగ్గురిలాగానే వాయువ్య భారత ప్రాంతం వాడు. కాని ఆయన దక్షిణ సముద్రాల మీదుగా కాంటన్ వెళ్ళాడు. స్వదేశం తిరిగి వెళ్ళబోయేముందు, ఆయన వేరే ఓ భారతీయ బౌద్ధభిక్షువుకు అనువాద కార్యక్రమంలో సహాయం చేశాడు.

మధ్యభారతదేశంనుంచి వెళ్ళిన ధర్మరక్ష వాయువ్య చైనా భాష తెలియని కారణం చేత అనువాదం చెయ్యటానికి ఆయన మొట్టమొదట నిరాకరించాడని అంటారు. మూడేళ్ళపాటు శ్రద్ధగా చైనాభాషని అధ్యయనం చేశాక అనువాదకృషిలో పాలుపంచుకున్నాడు. ఒక బౌద్ధ మత పవిత్ర గ్రంథంలో మధ్యభాగం పోయిందని దాన్ని వెతకి పట్టుకోటానికి ఆయన పశ్చిమానికి ప్రయాణం చేశాడు. ఆ గ్రంథంలో చివరిభాగం వెతికించటానికి అయన మరొక దిక్కుకి మనుష్ని ఉసికొలిపించాడు. చిట్టచివరికి, అంతకన్నా మేలైన మూలగ్రంథం కోసం భారతదేశం బైల్దేరి

మార్గమధ్యంలో మరణించాడు. తాము చేస్తున్న పనికి భారతీయ పండితులు ఎంత అంకితమై పోయారో చెప్పే ఒక నిదర్శనం ఇది.

5, 6 శతాబ్దాల్లో లెక్కలేనంత మంది భారతీయ బౌద్ధ భిక్షువులు చైనాలో అనువాద కార్యక్రమానికి అంకితమైపోయారు.

ఫాహియాన్ భారతదేశంనుంచి తెచ్చిన వినయగ్రంథాల్లో ఒకదాన్ని బుద్ధజీవుడనే భిక్షువు చైనా భాషలోకి అనువాదం చేశాడు.

ఇకపోతే గుణవర్మన్ అనే భిక్షువు మహావిఖ్యాతుడు ఆయన సింహళ, జావా ద్వీపాల్ని సందర్శించాడు 4.4లో అనేకమంది చైనా బౌద్ధ భిక్షువులు గుణవర్మన్‌ని ఆహ్వానించటానికి దర్బారు అనుమతిని అభ్యర్థించారు. గుణవర్మన్‌ని చైనాకు పంపించవలసిందని కోరుతూ చైనా నుంచి ఒక అధికారలేఖ జావా భూపతికి చేరింది. అంతకు ముందే ఆయన జావానుండి ఓడలో బైల్దేరి, గాలి అనుకూలంగా వుండడంచేత సకాలంలో కాంటన్ చేరాడు; తరువాత ఆయన నాన్‌కింగు నగరంలో బౌద్ధమత ప్రసంగాలు చేశాడు కొన్ని "వినయ" నిబంధనల్ని చైనా భాషలోకి తర్జుమా చేశాడు. కాని, ఆయన ఏడాది తిరక్కుండానే చైనాలో కాలం చేశాడు.

ఆయన తరవాత వచ్చిన భారతీయ అనువాదకర్తలు ధర్మమిత్ర, సంఘవర్మన్‌లు 412 లో ధర్మమిత్ర చనిపోయాడు; సంఘవర్మన్ భారతదేశం తిరిగి వెళ్ళాడు.

తరువాత చెప్పదగ్గవాడు గుణభద్రుడు. ఆయనకి ఖగోళ, గణిత, వైద్య శాస్త్రాలలోను, మంత్రాలలోను, హైందవ ధర్మంలోను మంచి ప్రవేశం ఉంది. తరవాత బౌద్ధం అధ్యయనం చేశాడు 435లో ఆయన కాంటన్‌లో దిగాడు. యాంగ్సి టీలోయలో ఉండి, మహాయాన బౌద్ధంలో ఒక నూతన ఉపశాఖకి సంబంధించిన ప్రధాన మత గ్రంథాలతో పాటు అనేక పుస్తకాల్ని చైనా భాషలోకి అనువాదం చేశాడు. వాటిల్లో చాలాభాగం గొప్ప ప్రభావాన్ని చూపేవిగా రుజువు చేసుకున్నాయి.

గుణభద్రుడు చైనాకు పరిచయం చేసిన ఈ భారతీయ తాత్విక సంప్రదాయం హుయాన్‌సాంగు అధ్యయనం చేసి ప్రచారం చేసిన ధర్మ లక్షణ పంథాయే. దీన్ని చైనాలో ఫాహియాంగ్ లేదా వెయ్‌షీ పంథా అన్నారు ఔత్తరాహ, దాక్షిణాత్య

రాజవంశాల కాలంలో ఈ పంథాకు సంబంధించిన ముఖ్య గ్రంధాల్ని నలుగురు భారతీయ బౌద్ధ భిక్షువుల అనువాదం చేశారు.

చెన్ టీ అనే భిక్షువును చైనా రాజాస్థానం కంబోడియా నుంచి ప్రత్యేకంగా ఆహ్వానించి రప్పించింది. ఆయన అసలు పేరు పరమార్థ లేదా గుణరథ. ఆయన 548 లో నాన్‌కింగ్ వచ్చాడు. యాంగ్సిటీకి దక్షిణాన అనేక స్థలాల్లో ఆయన బౌద్ధ బోధ చేశాడు అనేక బౌద్ధ గ్రంధాల్ని అనువాదం చేశాడు. కొన్ని సంవత్సరాలపాటు కాంటన్‌లో జీవించి అక్కడే ఆయన చనిపోయాడు ఆయన 64 రాత ప్రతుల్ని అనువాదం చేశాడు. ఆయన చేసిన కొన్ని పుస్తకాల్ని హుయాన్‌సాంగ్ పునరాను వాదం చేశాడు.

బోధిరుషి 508 లో లోయాంగు వెళ్ళాడు. అక్కడా, ఉత్తర చైనాలో మరి ఇతర చోట్ల ఇరవై సంవత్సరాలుండి మొత్తం 39 గ్రంధాలను అంటే 127 సంపుటాల్ని చైనా భాషలోకి అనువాదం చేశాడు ఆయన తనతోపాటు బండెడు పుస్తకాలు మోసుకు పోయాడు ఆయన అనువాదాల్లో ఒక గదంతా నిండి పోయిందట!

అదే కాలంలో రత్నమతి, బుద్ధశాంతుడు, విమోక్షసేనుడు అనేక బౌద్ధ గ్రంధాల్ని చైనా భాషలోకి అనువాదం చేశారు ఉత్తర చైనాలో కేకయ, నాన్‌కింగ్‌లో గుణవృద్ధి అనే భారతీయ భిక్షువులు కూడా ఉండేవారు. చాలా మంది భారతీయ బౌద్ధ భిక్షువులకు విజ్ఞానశాస్త్రంలో ఏదో ఒక శాఖలో వైదుష్యం ఉండడం చేత. వాళ్ళ ప్రభావం బౌద్ధానికి, ధర్మనాలకు మాత్రమే పరిమితం కాలేదు, ధర్మరుషి ఖగోళ శాస్త్ర గ్రంధాల్ని అనువాదం చెయ్యగా, జ్ఞానభద్రుడు, యశోగుప్తుడు భాషా ధ్వని శాస్త్రం, వ్యాకరణం, వైద్యం, సాంకేతిక విజ్ఞాన శాస్త్రం వగైరాలతో సహా పంచవిద్యల్ని చైనా భాషలో పరిచయం చేశారు ఉపశున్యుడు ఛందశ్శాస్త్రంలో దిట్ట. వీరంతా 6 వ శతాబ్దంలో చైనా వచ్చారు. దురదృష్టవశాత్తు. వాళ్ళు అనువదించిన గ్రంధాలన్నీ పోయాయి.

సుయి, టాంగు వంశ కాలాల్లో కనీసం పాతిక మంది భారతీయ భిక్షువులు 6 వ శతాబ్దాంతం నుంచి 9వ శతాబ్దం దాకా అనేక పుస్తకాల్ని చైనా భాషలోకి అనువదించారు. సుయివంశ కాలంలో వచ్చినట్లు తెలుస్తున్న అయిదుగురు భిక్షువుల్లో ముగ్గురు మాత్రం ప్రయాణంలో నానా కష్టాలు, కడగళ్ళు అనుభవించారు.

జ్ఞాన గుప్తుడు ఇద్దరు గురువుల్ని, ఏడుగురు సహాధ్యాయుల్ని వెంట బెట్టుకొని చైనాకు ప్రయాణ మయ్యాడు. దార్లో అరుగురు మరణించారు బ్రతికిన నలుగుర్లో

ముగ్గురు సియాన్‌నుంచి తిరుగు ముఖం పట్టారు. దార్లో టర్కులు అడ్డగించారు. ఒక గురువు భారత దేశం తిరిగివెళ్ళాడు. రెండవ గురువు చనిపోయాడు. తురుష్క సీమలో జ్ఞాన గుప్తునికి కొంతమంది చైనా బౌద్ధ భిక్షువులు తారసిల్లారు. వాళ్ళు సంస్కృత మూల గ్రంధాల్ని అర్థం చేసుకోలేక నానా ప్రయాసలు పడుతున్నారు. జ్ఞాన గుప్తుణ్ని చైనాకు ఆహ్వానించ వలసిందని వాళ్ళు చైనా రాజాస్థానానికి మొర పెట్టుకున్నారు అది సుయ్‌వంశ ఆరంభకాలం. అప్పటికి జ్ఞానగుప్తుడు భారత దేశం వదలి పెట్టి ముప్పై ఏళ్ళకు పైగా అయింది. ఆయన చాలా సంస్కృత గ్రంధాల్ని చైనా భాషలోకి అనువదించాడు. ఆయనకి చక్కని చైనా భాషా జ్ఞానం ఉండటంచేత అర్థాన్ని సవరించవలసిన అవసరం లేక పోయింది. "బుద్ధచరిత్ర" ఆయన అధ్వర్యానే అనువాదమైంది.

నరేంద్రయశస్ అనే మరో భారతీయ బౌద్ధభిక్షువు, నిజమా అని మనం నోరు తెరిచేటంత అతి సుదీర్ఘ ప్రయాణంచేసి చైనా వెళ్ళాడు. నలభై యేళ్ళకు పైగా ప్రయాణం చేశాడు యాభై రాజ్యాలకు పైగా దాటి వెళ్ళాడు! కాలినడకన 60 వేలమైళ్ళు నడిచాడు. చిట్ట చివరికి, ఆయన చైనాలో స్థిరపడి పోయి అనువాద కార్య క్రమంలో మునిగిపోయాడు.

ధర్మగుప్తుడు కూడా చాలాయేళ్ళు ప్రయాణం చేసి చైనా చేరుకున్నాడు. అక్కడ కష్టపడి చైనా భాష నేర్చుకున్నాడు ఆయన్తో కలిసి పనిచేసిన బౌద్ధ భిక్షువుల్లో ఒకరైన ఎన్ దుంగు ధర్మగుప్తుని ప్రయాణానుభవాలు ఒక యాత్రా గ్రంధంగా రాయదగ్గవని భావించి " ఎ రికార్డు అఫ్ వెస్టర్న్ కంట్రీస్ ఇన్ ద గ్రేట్ సుయి డైనాస్టి" అనే పుస్తకం రాశాడు. ఇది హుయాన్ సాంగ్ రాసిన "రికార్డ్స్ అఫ్ వెస్టర్న్ కంట్రీస్ ఇన్ ద గ్రేట్ టాంగ డైనాస్టి"కి అగ్రగామి. దురదృష్టవశాత్తు ఈ యాత్రా గ్రంధం కనపడకుండా పోయింది.

టాంగ్ వంశ కాలంలో భారతీయ ప్రాచీన ప్రామాణిక గ్రంధాన్ని చైనా భాషలోకి తెచ్చిన అనువాదకర్తలు అనేక మంది ఉన్నారు. హుయాన్‌సాంగు, ఈజింగు భారత దేశంలో సంస్కృతం చదివారు. చైనా తిరిగి వచ్చి స్వతంత్రంగా అనువాదాలు చేశారు ఆ రోజుల్లో అనేక మంది భారతీయులు చైనీయుల్తో సహ కరించారు. వాళ్ళలో కొందరు నలందా విహారంలో చదివినవాళ్ళు అంటే హుయాన్ సాంగు, ఈజింగులకు సహాధ్యాయులు. మిగిలినవాళ్ళు వేర్వేరు బౌద్ధ శాఖలకు చెందినవాళ్ళు.

టాంగు వంశ కాలపు భిక్షువులు కొందరు తాంత్రిక బౌద్ధానికి చెందిన ఒక మాన్త్రిక శాఖ తాలూకు మంత్రాల్ని ప్రమాణాల్ని చైనా భాషలోకి తర్జుమా చేశారు. భారతీయ బౌద్ధంలో ఈ తాంత్రిక ధోరణి ఒక నూతన పరిణామము.

చైనాలో బౌద్ధం బహుళ జనాదరణ పొందిన మతంగా విస్తరించిన రోజుల్లో అనేక పుక్కిటి కథలు, గాథలు పుట్టాయి. భారతీయ పవిత్ర మత గ్రంథాల్లో వర్ణింపబడ్డ బౌద్ధ దివ్య పురుషుల్ని చైనాకు బదలాయించిన కథలున్నాయి. ఉదాహరణకు మంజుశ్రీ అనే మహాయోగి షాన్సీ రాష్ట్రంలోని ఉతాయ్ శిఖరం మీద అధిష్టించాడని ఒక కథ ప్రచారమైంది. ఈజింగ్ దీన్ని ప్రస్తావించటం ఒక్కటే కాదు. ఏడవశతాబ్దపు భారతీయ బౌద్ధ భిక్షువు ఒకాయన మంజుశ్రీ మహాయోగికి భక్తాంజలి ఘటించటానికి భారతదేశం నుంచే చైనా దాకా నానా ప్రయాసపడి నడిచి వచ్చాడు. తరవాత వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు. ఉతాయ్ విహారంలో ఉన్న ఒక బౌద్ధ గ్రంథాన్ని అనువాదం చెయ్యటానికి ఆయన మళ్ళీ చైనా వచ్చాడట! ఇదే గనక నిజమైతే టాంగు వంశ కాలంలోని భారతీయ భిక్షువులు ఈ కల్పితగాథని నమ్మారని అర్థం చేసుకోవాలి.

ఈ ప్రాచీన అనువాదకర్తల్లో చైనాలో జన్మించిన భారతీయులుకూడా ఉండేవారు. సుయివంశ కాలంలోని ఫాచీ, టాంగ్ వంశకాలములోని హ్యూచీ చైనాలో జన్మించిన భారతీయులు.

టాంగువంశకాలంలో చైనా - భారత మైత్రికి సంబంధించిన ఒక కథ చెప్పుకోదగింది. 784 లో లిన్‌హూవా (పద్మ ?) అనే మధ్య భారతదేశ భిక్షువు చైనావచ్చి, తిరుగుప్రయాణంలో తనతోపాటు తీసుకుపోవటానికి ఒక కంచు గంట కావాలని చక్రవర్తిని కోరాడట. గంట తయారయ్యాక, ఆయన దాన్ని తీసుకుని దక్షిణ భారతదేశం వెళ్ళి పావో - చున్ (రత్నసేన ?) రాజ్యంలో ఒక స్తూపానికి అర్పించాడు. లిన్‌హూవా ఒక భారత రాజ్యాధీశున్ని లేఖని, కొన్ని బౌద్ధ గ్రంథాల రాత ప్రతుల్ని చైనాకు పంపాడు. ఈ రాజ్యం అనాడు ఎక్కడుండేదో మనకు తెలీదు. కాని ఒకటి మాత్రము నిజం. టాంగు వంశకాలంలో దక్షిణ భారత దేశానికి, చైనాకి నడుమ సముద్ర మార్గాన ముమ్మరంగా రాకపోకలు జరిగేవి. సాంస్కృతిక, రాజకీయ సంబంధా లుండేవి వాంగు హూవాన్ - సే విషయం లోగడ ప్రసక్తమైంది. ఇది మరొక నిదర్శనము.

సుంగు వంశకాలము నాటికి, 10—13 శతాబ్దాల కాలంలో భారతదేశంలో బౌద్ధం క్షీణించిపోయినప్పటికీ భారతీయ బౌద్ధభిక్షువులు చైనాకు వస్తూనే ఉన్నారు.

భారతదేశం నుండి చైనాకు బౌద్ధ మతము వ్యాపించి వృద్ధిచెందిన వెయ్యేళ్ళ చరిత్రలో ఇది తుది అధ్యాయము.

టిబెట్ సాంస్కృతిక వికాసము బౌద్ధంతో సన్నిహితంగా ముడిపడివుంది. ఆ మాట కొస్తే భారత బౌద్ధ మత ప్రచారకులకు ఎంతో ఋణపడి వుంది.

టాంగు వంశకాలములో. టిబెట్‌లో బౌద్ధం ప్రవేశించి ప్రవర్థిల్లిన కాలంలో అది స్వతంత్ర రాజ్యము. వివిధ టిబెట్ రాజులు బౌద్ధాధ్యయనము నిమిత్తము తమ మనుషుల్ని భారతదేశము పంపించారు. బౌద్ధ గ్రంధాలకోసము, బౌద్ధ గురువుల కోసము భారతదేశానికి మనుషుల్ని పంపించారు. చైనాలోకన్నా ఇంకా ముందే, చాలా పురాతన కాలములోనే బౌద్ధ మతము టిబెట్ ప్రవేశించినట్లుగా కొన్నిగాధలున్నాయి. కాని వాటి ప్రామాణికత సందేహాస్పదము.

భారతీయ బౌద్ధభిక్షువుల్లో మహా సుప్రసిద్ధుడైన పద్మసంభవుడు టిబెట్‌కు ఆహ్వానింపబడ్డాడు. ఆయన 8వ శతాబ్దంలో 25 గురు అనుయాయుల్ని వెంటబెట్టుకొని టిబెట్ వెళ్ళాడు; బౌద్ధ మత వ్యాప్తికి విశేష కృషి జరిపాడు. ఒక కధ ప్రకారము, టిబెట్‌లో "రెడ్‌రోబ్" (అరుణాంబర్) బౌద్ధ సంప్రదాయానికి ఆయన బాధ్యుడు. ఆయనని గురించి అనేక కధలు, గాధలు ప్రచారమయ్యాయేగాని ఆయన రచన లేవీ మనకు దక్కలేదు

పద్మ సంభవుడు టిబెట్ ప్రవేశించిన మొట్ట మొదటి భిక్షువుకాదు. ఆయన కన్నా ముందు టిబెట్ వచ్చిన సుప్రసిద్ధ పండితులు : చీ హూ (మునిపాల?) ఆయన శిష్యుడు లిన్-హూవా-చియే (పద్మశీల?). ఈ ప్రసిద్ధపండితు లిద్దరి నేతృత్వంలో భారతీయ గ్రంథాలు టిబెటన్ భాషలోకి తర్జుమా కాసాగాయి.

9వ శతాబ్దంలో టిబెట్‌లో అనువాద కృషి విశేషంగా జరిగింది. అనేకమంది భారతీయ బౌద్ధులు టిబెటన్ పండితుల్తో కలిసి పనిచేయటానికి తరలి వెళ్ళారు. అనువాదాల్ని ప్రమాణీకరించటానికి ఆనాడు రూపొందించబడ్డ సంస్కృత శబ్ద నిఘంటువు ఈ నాటికీ ఉంది. అనువాదాలకు సంబంధించిన ఈ క్రమబద్ధమైన కార్యక్రమంలో ముఖ్యమైన బౌద్ధ గ్రంధాల్లో చాలాభాగం నిర్దుష్టంగా టిబెటన్ భాషలోకి వచ్చాయి. ఈ రచనల్ని కంజూర్, టంజూర్ అనే రెండు గ్రూపులుగా వర్గీకరించారు. వీటిల్లో ఎక్కువ భాగం 9 వ శతాబ్దంలో అనువాదమయ్యాయి.

తాంత్రిక బౌద్ధ సాంప్రదాయక పండితులు భారత దేశంనుంచి అవిచ్ఛిన్నంగా టిబెట్ ప్రవేశించి, టిబెట్ దేశస్థుల జీవన, సంస్కృతుల్ని ప్రభావితం చెయ్యటం జరిగింది. ఈ ప్రభావమే మంగోల్ జాతిని సైతం స్పృశించింది. యువాన్ వంశ కాలంలో, ఇది రాజ మతాల్లో ఒకటి.

13 వ శతాబ్దం నాటికి, బౌద్ధం భారతదేశంలో దాదాపు అంతరించిపోయినా టున్-పా-సంగ్-చియే అనే దక్షిణ భారత బౌద్ధ భిక్షువు బౌద్ధ బోధ కోసం అయిదు సార్లు టిబెట్ సందర్శించాడు.

వివిధ భారతీయ బౌద్ధశాఖల్ని అధ్యయనం చేసి, అభివృద్ధి చేసిన టిబెటన్ బౌద్ధ పండితులు కూడా చాలామంది ఉన్నారు. మహా విద్వాంసుడైన దాంగ్-ఖా-పా 14వ శతాబ్దంలో బౌద్ధాన్ని సంస్కరించి, పునర్జీవింప జేయడానికి విశేష కృషిచేశాడు. బస్టన్, తారానాథుడు 14,17 శతాబ్దాలలో బౌద్ధమత చరిత్రలు రాశారు. బస్టన్ 13 1లో "హిస్టరీ ఆఫ్ బుద్దిస్ట్ రెలిజియన్" (బౌద్ధమత చరిత్ర) రాశాడు. తారానాథుడు 1608లో "హిస్టరీ ఆఫ్ ఇండియన్ బుద్ధిజం" (భారతీయ బౌద్ధమత చరిత్ర) రాశాడు.

టాంగ్ వంశకాలం నుంచి మింగు వంశకాలందాకా, తొమ్మిదివందల యేళ్ళ పాటు బౌద్ధధర్మ గ్రంథాల అనువాదం సాగింది. అనేక రచనలు అనువాదమయ్యాయి; అనేక ముద్రణలు పొందాయి. అంచేత, భారతదేశంలో కానరాకుండా పోయిన అనేక పుస్తకాలు టిబెట్‌లో సురక్షితంగా ఉన్నాయి. నిజానికి, కొన్ని గ్రంథాల సంస్కృతిమూలాలు టిబెట్‌లో ఇప్పటికి అందు బాటవుతున్నాయి.

చైనా వచ్చిన భారతీయ బౌద్ధ మత ప్రచారకులు మా నాగరికతను సుసంపన్నము చేశారు; అనేక గ్రంథాల్ని చైనా భాషలోకి తర్జుమా చెయ్యటములో చైనా పండితులకు సహకారం ఇచ్చారు; కొన్ని బౌద్ధ మూల గ్రంథాలను టిబెట్‌లో వదలి వెళ్ళారు. ఆ విధంగా ప్రాచీన భారత సంస్కృతిని భద్రపరచటానికి సహాయపడ్డారు. చైనా - భారత మైత్రిని, ఉభయదేశాల మధ్య సాగిన భావాల బట్వాడాని ఒక్కతూరి గతంలోకి పోయి చూసినప్పుడు, భారతదేశమునుంచి బహు ప్రయాసలపడి చైనా వచ్చిన ఈ భారతీయ మిత్రుల్ని, శతాబ్దాల తరబడి వాళ్ళు శ్రమించి చేసిన బోధల్ని, అనువాదాల్ని జ్ఞాపకము తెచ్చుకుని తీరాలి. మన ఉభయదేశాల ప్రజల మధ్య అల్లుకున్న ఈ ప్రగాఢ మైత్రి ప్రపంచ చరిత్ర అసాదృశం.

)o(

X. శాశ్వత మైత్రి

మింగు వంశము దరిమిలా, చైనా - భారతదేశాల మధ్య రవాణా మార్గాలు తెరిచేవున్నా భావాల బట్వాడా అనేక వందల యేళ్ళు నిలిచిపోయింది. దీనికి కారణం, పాశ్చాత్య ప్రపంచంలో పెట్టుబడిదారీ వ్యవస్థ అవతరణ, ప్రాచ్య ఖండములో పాశ్చాత్య వలస వాదుల ప్రభావ ప్రాబల్యాలు పాశ్చాత్య వలస పాలకులు ఆసియా దేశాల్ని కొల్లగొట్టటానికి. బానిసల్ని కావించటానికి ఆటవిక, బందిపోటు పద్ధతుల్ని ప్రయోగించారు. ఆర్థిక వెనుకబాటుతనం కారణంగా భారత, చైనాలు రెండూ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో విదేశాధిపత్యం కిందికి పోయాయి. అప్పుడు చైనా, భారత ప్రజలుభయులకి పాశ్చాత్య సామ్రాజ్యవాదం మూలంగా పరస్పరం సంబంధాలు తెగిపోయాయి.

అయినా, వెయ్యేళ్ల పైచిలుకు ప్రగాఢమైత్రి అభేద్యమని రుజువైంది. సమైక్యతా భావాన్ని చాటి చెప్పటానికి ఆ కష్టకాలంలో అవకాశాలు మృగ్యమైనా, ఆ బంధం నిలిచేవుంది. నిజానికి, మనము ఉభయులం ఒకే రకంగా బాధలనుభావించాం గనుక ఒకరి కొకరి మధ్య సానుభూతి పెరిగింది.

బ్రిటిష్ దురాక్రమణకు వ్యతిరేకంగా 1857 లో భారత తిరుగుబాటు, చైనాలో రెండవ నల్లమందు యుద్ధము ఒకే సమయములో జరిగి పరస్పరము ప్రభావితము అయ్యాయని చెప్పవచ్చు. తైపింగు విప్లవ సంగ్రామ కాలంలో, విప్లవకశక్తుల్ని అణచి వెయ్యటానికి బ్రిటీషు వాళ్ళు పంపిన భారత సైనికులు తైపింగుల్తో చేరిపోయి, వాళ్ళతో బుజం బుజం కలిపి పోరాడి చరిత్రలో ఉజ్వలపుట లిఖించారు. బాక్సర్ తిరుగుబాటు జరిగినప్పుడు, ఒక భారత జవాను తన డైరీలో సామ్రాజ్య వాదుల కిరాతక కృత్యాలపట్ల తన కసిని, చైనాపట్ల సానుభూతిని వ్యక్తము చేశాడు. మన ప్రజల హృదయా లొక్కటే అనటానికి ఇవన్నీ సాక్ష్యాలు.

మా పూర్వపు విప్లవ కారుల రాతల్లో ఈజిప్టు, ఇండియాలు ప్రసక్తమయ్యాయి. విప్లవాన్ని సమర్థించేప్పుడు, వాళ్ళు సదా ఈ రెండు ప్రాచీన నాగరికతల్ని తలచుకున్నారు. ఈ రెండూ ఒకే సామ్రాజ్యవాదపు కాడి కింద కుంగి పోతున్నాయి. సన్ యట్ సెన్, చాంగ్ తై - ఎన్ లిద్దరూ భారత దాస్యం గురించి తమ ప్రగాఢ వేసుడన వ్యక్తము చేశారు.

ఆట్లాగే ఆధునిక కాలంలో భారత విప్లవకారులు చైనాని మర్చిపోలేదు. జాతీయోద్యమ నాయకు లనేకమంది చైనా విప్లవ పురోభివృద్ధిపట్ల గొప్ప ఆసక్తి ప్రదర్శించారు; విప్లవానికి తమ సానుభూతి ప్రకటించారు.

1942 లో, క్విట్ ఇండియా ఉద్యమ సందర్భంలో భారత మహా నాయకుడు మహాత్మాగాంధీ ఒక చైనా పత్రికా విలేఖరికి ఇంటర్వ్యూ ఇస్తూ, చైనా ప్రజలకు ఒక చిన్న సందేశము రాశాడు; ఈ పోరాటం ఒక్క భారతదేశానికి మాత్రమేకాదు; చైనా, సోవియట్ యూనియన్ల కోసముకూడా అని ఆ సందేశములో రాశాడు అభివృద్ధి విరోధక కొమింటాంగు ముఠా సెన్సారు నిబంధనల మూలంగా, ఆ సందేశము చైనాలో ప్రకటించబడనేలేదు. ఆనాడు, దాన్ని గురించి అతికొద్ది మంది చైనీయులకి మాత్రమే తెలుసు.

ఆధునిక భారతదేశ అత్యంతప్రముఖ రాజనీతిజ్ఞుడు జవహర్‌లాల్ నెహ్రూ చైనాకు మరొక నిజమైన మిత్రుడు. ఆయన జైల్లో ఉండగా రాసిన గ్రంథాల్లో మా దేశం గురించి తరచు ప్రస్తావించాడు; ఆయన "గ్లిమ్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ" లో ఒక పెద్ద ప్రకరణం చైనా చరిత్రకే అంకితమైంది. ఆయన తన ఆత్మకథలో టాంగువంశకాలపు కవి లీపో పద్యపాదాల్ని రెండుసార్లు ఉటంకించాడు. ఆయన ముఖ్యమైన రచన "ద డిస్కవరీ ఆఫ్ ఇండియా"లో చైనా – భారతదేశాల సాంప్రదాయిక మైత్రి పట్ల తన గాఢ గౌరవ ప్రపత్తుల్ని, చైనా విప్లవంపట్ల తన సానుభూతిని వెల్లడించాడు. జపాన్ వ్యతిరేక ప్రతిఘటనా సమరకాలంలో నెహ్రూ చుంకింగుని సందర్శించాడు కాని భారతదేశంలోని పరిణామాలు ఆయన్ని అక్కడ వుండనీకుండా బైటేరదీశాయి.

జపాన్ దురాక్రమణకు వ్యతిరేకంగా పోరాటం సాగే కష్టకాలంలో, భారత ప్రజలు ఒక వైద్య బృందాన్ని చైనాకు పంపారు ఆ బృందం యానాన్‌కు పయనించి జపాన్ వ్యతిరేక స్థావరంలో పనిచేసింది. డాక్టర్ కొట్నీస్ చైనాలో మరణించాడు. కెనడానుండి వచ్చిన డాక్టర్ నార్మన్ బెతూన్‌కి డా. కోట్నీస్ సమకాలికుడు. ఒక భారతీయ రచయిత డా. కోట్నీసు జీవిత కథని రచించాడు. దాన్ని చలన చిత్రంగా తీశారు. ఆ పుస్తకం పేరు, చిత్రం పేరు –" వన్ హు డిడ్ నాట్ కమ్ బాకు' (One who did not come back. – మరల తిరిగి రానతను.)

భారత – చైనాల మధ్య స్నేహ, సాంస్కృతిక సంబంధాలకు సామ్రాజ్య వాదుల మూలంగా అంతరాయం కలిగినా, ఉభయ దేశాల ప్రజలు ఆ సంబంధాలను పునరుద్ధరించడానికి ప్రయత్నం చేశారు.

ఆ ప్రయత్నంలో ప్రధానంగా కృషి చేసినవాడు విశ్వకవి రవీంద్రనాద్ టాగోర్. ఆయన గొప్ప దేశభక్తుడు, అంతర్జాతీయవాది బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కిరాతకకృత్యాలకు నిరసనగా ఆయన బ్రిటిష్ ప్రభుత్వం తనకిచ్చిన బిరుదును పరిత్యజించాడు. జాతీయ స్వాతంత్ర్యం, సామాజిక సంస్కరణలకోసం ఆయన నిర్విరామంగా పనిచేశాడు, అనేక అభ్యుదయ కరమైన రచనలు చేశాడు. భారతీయ సాంస్కృతిక సంప్రదాయాన్ని నిలపటానికి ప్రపంచనాగరికతలోని శిష్టతను ఇముడ్చుకోవటానికి, విజ్ఞానాన్ని సంస్కరించటానికి ఆయన శాంతినికేతన్ అంతర్జాతీయ విశ్వ విద్యాలయాన్ని స్థాపించాడు.

1924 లో టాగోర్ చైనా సందర్శన అధునిక చైనా - భారత సంబంధాలలో ఒక అతి ముఖ్య సంఘటన. చైనాలో వివిధ ప్రాంతాలలో ఆయన ప్రసంగించాడు. ఈ రెండు దేశాల మధ్య తెగిన సాంస్కృతిక సంబంధాలను పునఃస్థాపించటానికి ప్రయత్నం చేశాడు. చిరకాల మైత్రిని తిరిగి చిగురింప జేయటానికి పరస్పరం విద్యార్థుల్ని, అధ్యాపకుల్ని పంపుకోవాలని ఆశించాడు. కాని, మన రెండు దేశాలకూ రాజకీయ స్వాతంత్ర్యం, స్వేచ్ఛ కొరవడ్డ వల్ల అది నెరవేరలేదు. చైనా అభివృద్ధినిరోధక యుద్ధప్రభువులు ఆయనకి చిన్నమెత్తు సహకారం ఇవ్వకపోగా ఆయన పథకాల్ని దెబ్బ తీశారు. ఆయన్తో సంబంధం ఉన్న చైనామేధావులు ఆయనకి సహాయపడ్డానికి అశక్తులు.

ఈ ఇబ్బందులన్నీ ఉన్నప్పటికి టాగోర్ చైనాసందర్శన చైనా ప్రజల మీద చెరగని ముద్రవేసింది. ఆయన రచన లనేకం చైనా భాషలోకి తర్జుమా అయ్యాయి మా పురాతన మిత్రదేశం, పొరుగుదేశం అయిన భారత దేశాన్ని అవి మాకు జ్ఞాపకం చేశాయి.

టాగోర్ స్వదేశం తిరిగి వెళ్ళాక విశ్వ భారతిలో ఒక చైనా కళాశాలని ప్రారంభించాడు. 1937లో ప్రారంభింపబడిన ఆ కళాశాల ఈనాటికీ నడుస్తోంది.

జపాన్ దురాక్రమణకు వ్యతిరేకంగా చైనీయులు ప్రతిఘటనా సమరం సాగించే రోజుల్లో ఆయన జపాన్ సామ్రాజ్య వాదుల్ని ఖండించాడు. చైనా పట్ల తన గాఢ సానుభూతిని ప్రకటించాడు. జపాన్ రచయిత ఒకరు దురాక్రమణదార్ల దృక్పథంనుంచి టాగోర్‌కి ఒక లేఖరాస్తూ, ఆయన్ని తన వైఖరి మార్చుకోమని అర్థించాడు. టాగోర్ దానికి బహిరంగలేఖ ద్వారా జవాబిచ్చాడు. వాస్తవాల్ని వక్రంగా చిత్రించటం పట్ల, న్యాయంపట్ల ఉపేక్షభావం ప్రదర్శించటంపట్ల టాగోర్ ఆ జపాన్. రచయితని తీవ్రంగా నిరసిస్తూ, జపాను సామ్రాజ్యవాద దురాక్రమణకు వ్యతిరేకంగా తన నిశ్చిత ప్రతిఘటనని గంభీరంగా ప్రకటించాడు.

1941 లో మరణశయ్యమీద ఉండికూడా, టాగోర్ చైనాలో రగిలే యుద్ధం పట్ల ఆందోళన ప్రకటించాడు. చైనా విజయం సాధిస్తుందనే విశ్వాసం ఆయన కుంది ఆయన తన తుది ప్రసంగంలో పాశ్చాత్య పెట్టుబడిదారీ నాగరికత దివాళాకోరు తనాన్ని ఎత్తి చూపాడు. తూర్పున ఉదయించే సూర్యునిలా, విదేశ శక్తుల కింద అణగి పోతున్న ఆసియా దేశాలు విజయంపొంది ఉజ్వలభవిష్యత్తులో అడుగిడతాయని ఆయన జోస్యం చెప్పాడు

మా ప్రియాతి ప్రియమైన ఉత్తమోత్తమ మిత్రుల్లో టాగోర్ ఒకరు. చైనా ప్రజల యెడల ఆయన అచంచల విశ్వాసాన్ని మేం ఎల్లప్పుడు జ్ఞాపకం ఉంచుకుంటాం.

1947 అగస్టు 15 న భారతదేశం స్వతంత్రమైంది. 1950 జనవరి 26 న భారత రిపబ్లిక్ అవతరించింది.

1949 అక్టోబరు 1 న చైనా ప్రజా రిపబ్లిక్ ఆవిర్భవించింది.

రెండువేల సంవత్సరాలకు పైగా శాంతి వాతావరణంలో కలిసి మెలిసి జీవించి, సన్నిహిత సాంస్కృతిక సంబంధాలు కలిగిన భారత, చైనా మహాదేశాలు తమ మైత్రీ చరిత్రలో ఒక నూతన పుటని ప్రారంభించాయి.

విముక్త చైనాకు, స్వతంత్ర భారతదేశానికి మధ్య దౌత్య సంబంధాల స్థాపన జరిగిన వెంటనే చరిత్రలో మున్నెన్నడూ లేని రీతిగా ప్రభుత్వ, ప్రైవేటు ప్రతినిధి వర్గాల సౌహార్ద్ర పర్యటనలు ప్రారంభమయ్యాయి.

1951 లో పండిట్ సుందర్‌లాల్ నాయకత్వాన భారత సౌహార్ద్ర ప్రతినిధి వర్గం చైనా విచ్చేసి, జాతీయ దినోత్సవాలలో పాల్గొని, దేశమంతటా పర్యటించింది.

1952 లో శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నాయకత్వాన భారతీయ సాంస్కృతిక బృందం చైనాను సందర్శించింది. 1953 లో భారత కళా ప్రతినిధి వర్గం చైనా వచ్చింది. ఆ తరువాత అటువంటి తదితర బృందాలనేకం చైనా విచ్చేశాయి.

1955 లో అజంతా కుడ్య చిత్రాల 1600 వ వార్షికోత్సవ సందర్భంగా చైనా ఒక ప్రదర్శని ఏర్పాటు చేసింది. 1952-55 సంవత్సరాలమధ్య ఏడు భారతీయ కళా ప్రదర్శనలు జరిగాయి. 1951-55 ల మధ్య భారతదేశంలో పదకొండు చైనా కళా ప్రదర్శనలు జరిగాయి.

1955 అక్టోబరులో చైనాలో జరిగిన భారతీయ చిత్రవారోత్సవం భారతీయ చలన చిత్రాల్ని మాకు పరిచయం చేసింది. 35 లక్షలమంది ప్రజలు ఆ విశిష్ట భారతీయ చిత్రాల్ని తిలకించారు. ఆ తరవాత చైనా చిత్ర పరిశ్రమ కార్మికులు భారత

దేశానికి ఒక ప్రతినిధి వర్గాన్ని పంపారు. 1951 నుంచి చావో ఐ - మన్, లిఱ రేషెడ్ చైనా వగైరా చిత్రాలు భారత ప్రజల ఆదరణ పొందాయి.

భారత ప్రజలు భారత - చైనా మిత్రమండలిని ఏర్పాటు చేశారు. దేశంలో అనేక ప్రాంతాలలో ఈ మండలికి శాఖలున్నాయ్. అదే విధంగా చైనాలో కూడా చైనా — భారత మిత్రమండలి అవతరించింది.

ఈ రెండు సంస్థలు భారత - చైనా మైత్రిని, పరస్పర సాంస్కృతిక పరివృత్తిని పెంపొందించటానికి చాలాకృషిచేశాయి. విభిన్న ప్రతినిధి వర్గాల మధ్య పరస్పర సందర్శనలకు ఏర్పాట్లు చేశాయి.

పెంగ్‌హీ-లిన్ నాయకత్వాన 1951 లో భారతదేశాన్ని సందర్శించిన చైనా సాంస్కృతిక ప్రతినిధి వర్గానికి గొప్ప స్నేహ పూర్వక సుస్వాగతం లభించింది. అది మొదలు, చైనా ప్రతినిధివర్గాలు ఏటా భారతదేశం సందర్శిచాయి అతి పెద్ద ప్రతినిధివర్గం 1954 లో భారతదేశం వెళ్ళింది.

చైనా భారత దేశాలు నేడు పరస్పరం విద్యార్థుల్ని పంపుకుంటున్నాయి. భారతీయ పండితులు పెకింగు విశ్వ విద్యాలయంలో బోధిస్తున్నారు. ఉభయ దేశాల ఆధునిక సాహిత్య రచనలు అనువాదం అవుతున్నాయి ప్రాచీన కాలం నాటి సాంస్కృతిక సంబంధం మళ్ళీ పునరుజ్జీవించింది.

మనమైత్రికి సంబంధించిన ఈ నూతనాధ్యాయంలో అతి ముఖ్య సంఘటనలు ప్రధాని చౌఎన్‌లై, ప్రధానినెహ్రూల భారత చైనా పర్యటనలు, 1954 లో ఢిల్లీలో ఈ ఇరువురు మహారాజనీతిజ్ఞులు శాంతియుత సహజీవన పంచసూత్రాలు ప్రతిపాదిస్తూ సంతకాలు చేసిన ప్రకటన చారిత్రక ప్రాధాన్యం కలిగిన డాక్యుమెంటు. ప్రపంచశాంతి పరిరక్షణలో దీనికి విలువకట్టలేని పాత్ర ఉంది. 1955 లో ఆసియా ఆఫ్రికాదేశాల బాండుంగు సమావేశంలో ఇంకా బలపడి, ఇతోధిక వికాసం సంతరించుకున్న పంచశీల సూత్రాలను దేశదేశాలు, ప్రజలు నేడు బలపరుస్తున్నారు. బాండుంగు మహాసభ విజయానికి భారత చైనాలు రెండూ మహత్తర సేవ చేశాయి.

1956 లో ప్రధాని చౌఎన్‌లై భారతదేశము సందర్శించినప్పుడు ప్రభుత్వం, ప్రజలు మహోత్సాహ భరితమైన స్వాగతము చెప్పారు ఆయనరాక భారత - చైనాల మధ్య స్నేహసంబంధాలను మరింత పటిష్టము చేశాయి.

"హిందీ చీనీ భాయ్‌భాయ్" గీతం యావద్భారతంలో మారుమోగింది. చైనా-భారత ప్రజల మైత్రి వర్ధిల్లాలి" అన్న నినాదం సమస్త చైనా ప్రజల అభిలాషను అభివ్యక్తం చేసింది.

ప్రాచీన కాలంలో హిమాలయాలు మనల్ని విడదీయ లేకపోయినట్లే, ఆధునిక సామ్రాజ్య వాదానికి మనమైత్రిని విచ్ఛిన్నము చెయ్యగల సత్తాలేదు. మన స్వాతంత్ర్య పరిరక్షణ, ప్రగతికోసము మన పట్టుదల, శాంతి సాధనకై మన ముందంజ — ఈ పరస్పర ప్రయోజనాల ప్రాతిపదికమీద, మనల్ని వెన్నుతట్టే రెండు వేల యేళ్ళ స్నేహంతో భారత - చైనా ప్రజలు ఉభయులు భవిష్యత్తుగో మరిన్ని సత్ఫలితాలు పొందగలరని మాకు దృఢవిశ్వాసము ఉంది.

ఈ నూతన అధ్యాయం ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతున్నదని మనము అంగీకరించాలి పురాతన కాలం నాటి ప్రమాదభరితమైన ప్రయాణ భయం ఈ నాడు లేదు. ఆధునిక రవాణా సాధనాల అందుబాటువల్ల మన రెండు దేశాలమధ్య రాకపోకలు చాలా సులువయ్యాయి. అయితే, మన సాంస్కృతిక సంబంధాలు కొద్దిగా మొదలయ్యాయి. దీనికి సంబంధించి మనం సాధించిన విజయాలు వెనకటి కాలంలో సాధించిన విజయాలకు దీటురావు. చాలా కృషి జరగాల్సి వుంది. మన పొరుగున ఉన్న ఒక మహాదేశమైన భారతదేశము యొక్క ప్రాచీన, ఆధునిక సంస్కృతివిమన ప్రజలకు పరిచయము చెయ్యటానికి అవసరమైనంత కృషి మనమింకా చెయ్యలేదు.

ఈ వీరోచిత యుగానికి దీటైన ఉత్తమ పుత్రులుగా, శాంతి, స్నేహాలకోసం శ్రమించిన మన పూర్వీకులకు సమానంగాను, ఇంకా వారిని మించి పోయేటట్లుగాను మనం మన కృషిని ఇనుమడింపజెయ్యాలి.

చైనా భారతదేశాల మైత్రి శాశ్వతమైనది సాంస్కృతిక సంబంధాలరంగంలో మనముందు అనంతావకాశాలు ఉన్నాయి.

ముగించబోయే ముందు ఒక ఉపనిషత్ వాక్యాన్ని ఉదహరిస్తాను. మూడువేల యేళ్ళకిందట రాయబడ్డ ఉదాత్తవాక్యం అది భారతదేశంలో మన మిత్రులు కొందరు ఇప్పటికీ ఆ వాక్యాల్ని ప్రార్థనగా ఆలాపిస్తారు. మన ఉభయదేశాలమైత్రీ స్ఫూర్తిగా వాటిని ఉటంకిస్తాను.

మన సంస్కృతి చిరకాలం వర్థిల్లుగాక,
మన ఉభయులమధ్య ఎన్నడూ
ద్వేషం చోటు చేసుకోకుండు గాక,
మన మధ్య ఉండాల్సింది శాంతి! శాంతి! శాంతి!

) o (

83

రెండు వేల యేళ్ళకుపైగా ఈ యిరుగు పొరుగు మహా దేశాలైన భారత, చైనాల మధ్య వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలున్నాయి. భారత, చైనా ప్రజలు ఉత్తమ స్నేహితుల్లా శాంతియుతంగా సహజీవనం చేశారు. ఇటువంటి స్నేహం మహాఅపురూపమైంది, అమూల్యమైంది.

ఈ రెండు దేశాలు పరస్పరం పాఠాలు స్వీకరించటం ద్వారా తమతమ సంస్కృతుల్ని ఎలా సుసంపన్నం చేసుకున్నాయో చూపటానికి ప్రొఫెసర్ చిన్ కే-మూ భారత-చైనా ప్రజలమధ్య గత రెండు వేల యేళ్ళుగా వర్ధిల్లిన స్నేహ సంబంధాల సంక్షిప్త చరిత్రని మన ముందుంచారు.

Check List

Book Number	DVKolg127	Date	6-4-2022
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	CI, 83		
Missing Pages	NO		
Prepared By	Padma	Cutting By	padma
Scanned By	Swathi	Pages	99